పసుపు జెండా రెపరెప

ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవం

పలుచోట్ల జెండావిష్కరణలు

ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని శ్రేణులకు నేతల పిలుపు


ఒంగోలులోని టీడీపీ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న జనార్దన్, మాగుంట, గరటయ్య, రియాజ్

ఒంగోలు, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): జిల్లావ్యాప్తంగా శుక్రవారం పసుపు జెండాలు రెపరెపలాడాయి. టీడీపీ 42వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆ పార్టీశ్రేణులు ఘనంగా నిర్వహించాయి. సార్వత్రిక ఎన్నికల కోడ్ అమలులో ఉండటంతో వివిధ పట్టణాలు, మండల కేంద్రాల్లోని పార్టీ కార్యాలయాల్లో జెండా ఆవిష్కరణలు, కేక్ కటింగ్‌లు చేశారు. సభలు, సమావేశాలు నిర్వహించారు. కొన్ని నియోజకవర్గాల్లో ఎన్నికల అధికారుల నుంచి అనుమతులు తీసుకొని గ్రామ, గ్రామాన వేడుకలు నిర్వహించారు. టీడీపీ ముఖ్యనేతలు తమ తమ ప్రాంతాల్లో జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు. అటు ఉమ్మడి రాష్ట్రంలోనూ, ఇటు విభజిత ఏపీ అభివృద్ధికి, పేదల సంక్షేమానికి నాడు ఎన్టీఆర్, తర్వాత చంద్రబాబు చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. ప్రస్తుతం రాష్ట్రంలో జగన్ ప్రభుత్వ అరాచక, అవినీతి పాలన నుంచి ప్రజలకు విముక్తి కలిగించడానికి, రాష్ట్ర అభివృద్ధికి వచ్చే ఎన్నికల్లో తిరిగి టీడీపీ గెలుపు చారిత్రక అవసరమని పేర్కొన్నారు. ఒంగోలులోని గుంటూరు రోడ్డులో ఉన్న టీడీపీ కార్యాలయంలో పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జనార్దన్ నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గరటయ్య పాల్గొన్నారు. భాగ్యనగర్‌లోని పార్లమెంట్ కార్యాలయం వద్ద పార్లమెంట్ అధ్యక్షుడు బాలాజీ జెండా ఆవిష్కరణ చేయగా ఎంపీ మాగుంట ఇతర ముఖ్యనేతలు పాల్గొన్నారు. కొండపి నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో పార్టీ ఆవిర్భావ వేడుకలు జరగ్గా తూర్పునాయుడుపాలెంతో పాటు సింగరాయకొండలో పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి దామచర్ల సత్య పాల్గొన్నారు. ఎస్ఎన్‌పాడు నియోజకవర్గ కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే విజయకుమార్ పాల్గొనగా కనిగిరిలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి, గిద్దలూరులో మాజీ ఎమ్మెల్యే అశోక్ రెడ్డి, మార్కాపురంలో మాజీ ఎమ్మెల్యే నారాయణరెడ్డి, వైపాలెంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ డాక్టర్ రవీంద్ర, దర్శిలో నియోజకవర్గ ఇన్‌చార్జి గోరంట్ల రవికుమార్, మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు వేడుకల్లో పాల్గొన్నారు. నేతలు జెండా ఆవిష్కరణలు చేశారు.

ప్రకాశం టీం సిద్ధం

టీడీపీ, వైసీపీ తరపున అన్ని స్థానాల్లో టికెట్ల ఖరారు

లోక్‌సభకు మాగుంట..

దర్శికి గొట్టిపాటి శ్రీలక్ష్మి...

మొత్తంగా స్థానికత, సమర్థత, ప్రజాసంబంధాలే ప్రామాణికం

వైసీపీలో ఐదుచోట్ల స్థానికేతరులే అభ్యర్థులు

మాగుంటపై పోటీకి తిరుపతి జిల్లా నుంచి దిగుమతి


దామచర్ల


బాలినేని


స్వామి


సురేష్


బీఎన్


నాగార్జున


ముత్తుముల


నాగార్జునరెడ్డి


కందుల


రాంబాబు


గొట్టిపాటి


బూచేపల్లి


ఎరిక్షన్


తాటిపర్తి


ఉగ్ర


దద్దాల

ఎన్నికల బరి కోసం ప్రకాశం టీం సిద్ధమైంది. రెండు పార్టీల అభ్యర్థులు ఖరారయ్యారు. కొన్ని చేర్పులు, మార్పులు మధ్యలో జరిగినప్పటికీ అధికార వైసీపీ.. జిల్లాలో అభ్యర్థుల ఎంపికలో ముందున్నా స్థానికతను పట్టించుకోలేదు. ఆ పార్టీ అభ్యర్థుల్లో స్థానికేతరులే అధికం. అయితే టీడీపీ అభ్యర్థుల ఎంపికలో స్థానికతకు, సమర్థతకు, ప్రజాసంబంధాలు కలిగి ఉండటం అనే కీలక అంశాలకు ప్రాధాన్యత ఇచ్చినట్లు తేటతెల్లమైంది. అధికార వైసీపీ ఇలాంటి అంశాలకు ఏమాత్రం ప్రాధాన్యత ఇవ్వకుండా ఆర్థిక స్థోమత, ఇతర సిఫార్సులే ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేయటం విశేషం.

(ఆంధ్రజ్యోతి, ఒంగోలు)

ఒంగోలు లోక్‌సభ, దర్శి అసెంబ్లీ అభ్యర్థి ఎంపికతో ప్రకాశం జిల్లాలో టీడీపీ కూటమి అభ్యర్థుల ఎంపిక పూర్తయింది. ఒంగోలు లోక్‌సభ టీడీపీ అభ్యర్థిగా సిట్టింగ్ ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, దర్శి అసెంబ్లీ అభ్యర్థిగా మాజీ మంత్రి దివంగత గొట్టిపాటి హనుమంతరావు మనమరాలు డాక్టర్ లక్ష్మిని టీడీపీ అధిష్ఠానం ఖరారు చేసింది. ఆ మేరకు వారిద్దరి పేర్లను శుక్రవారం ప్రకటించారు. దీంతో ఒంగోలు లోక్‌సభ పరిధిలోని ఏడు అసెంబ్లీ స్థానాల అభ్యర్థులతో పాటు జిల్లాలో ఉన్న సంతనూతలపాడు అసెంబ్లీ అభ్యర్థి ఎంపికను టీడీపీ పూర్తి చేసుకుంది.

టీడీపీలో విధేయతకే పట్టం

తెలుగుదేశం పార్టీ మాత్రం ప్రజాభిప్రాయం సేకరించుకొని వారి అభిప్రాయాన్ని గౌరవిస్తూ స్థానికులనే రంగంలోకి దింపింది. దానికితోడు సమర్థత, స్థానిక ప్రజలతో మమేకమై ఉండటం, పార్టీ పట్ల అంకితభావంతో నడవటం తదితర అంశాల ఆధారంగా టీడీపీ అభ్యర్థులను ఎంపిక చేసింది. ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్దన్ 2009 నుంచి ఒంగోలులో ఉంటూ ఇప్పటికీ మూడు పర్యాయాలు ఇక్కడి నుంచి పోటీ చేశారు. కొండపి అభ్యర్థి స్వామి ఆ నియోజకవర్గ వాసి. రెండు పర్యాయాలు గెలుపొంది ఉన్నారు. కనిగిరి టీడీపీ అభ్యర్థి డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి కనిగిరి నియోజకవర్గ వాసి 2009లో అక్కడ ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2019 ఎన్నికల్లో టీడీపీలో చేరినప్పటి నుంచి స్థానిక ప్రజలతో పూర్తిగా మమేకమవ్వటమే కాక పార్టీ కార్యక్రమాల వ్యవహారాల్లో ప్రథమస్థానంలో నిలిచారు. గిద్దలూరు అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి స్థానికుడే. 2014లో ఒకసారి గెలుపొందిన ఆయన 2019లో ఓడిపోయినా నియోజకవర్గ ప్రజలతో మమేకమై ఉన్నారు.




ఎంపీలుగా పోటీచేస్తున్న మాగుంట శ్రీనివాసులరెడ్డి, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి

మార్కాపురం అభ్యర్థి కందుల నారాయణరెడ్డి మార్కాపురం నివాసే. ప్రస్తుతం ఐదవసారి నియోజకవర్గంలో పోటీ చేస్తున్నారు. ఎర్రగొండపాలెం అభ్యర్థి ఎరిక్షన్‌బాబు దళిత నాయకుడిగా టీడీపీ పక్షాన అంకితమై పోరాటాలు చేస్తున్న నేతగా గుర్తింపు ఉంది. నిజానికి ఆయన కనిగిరి వాసి అయినప్పటికీ వైపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జిగా నియమితులైన తర్వాత అక్కడే ఉంటూ ప్రజలతో పూర్తిగా మమేకమై ఉన్నారు. ఎస్ఎన్‌పాడు అభ్యర్థి బీఎన్ విజయ్‌కుమార్ జిల్లాలోని కంభం మండలం వాసి. 2008లో రాజకీయ అరంగ్రేటం చేసినప్పటి నుంచి సంతనూతలపాడునే అంటిపెట్టుకొని రాజకీయం చేస్తున్నారు. గెలిచినా ఓడినా నియోజకవర్గాన్ని వదలలేదు. ప్రస్తుతం దర్శి అభ్యర్థిగా ఎంపికైన గొట్టిపాటి లక్ష్మి ఉమ్మడి జిల్లా ప్రజలకు సుపరిచితుడైన దివంగత నేత గొట్టిపాటి హనుమంతరావు మనమరాలు. మార్టూరులో రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలుపొందిన గొట్టిపాటి నర్సయ్య కుమార్తె. యద్దనపూడి గ్రామానికి చెందిన ప్రస్తుతం నర్సరావుపేటలో ఉన్నా రాజకీయంగా జిల్లా వాసి కావటం దర్శి నియోజకవర్గంతో ఆమె తాతా, తండ్రికి బలమైన సంబంధాలు ఉండటంతోనే టీడీపీ ఆమెను ఎంపిక చేయటానికి ప్రధాన కారణం.

మాగుంటను కాదని..

ఒంగోలు లోక్‌సభ అభ్యర్థిగా సిట్టింగ్ ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డిని వైసీపీ తోసిపుచ్చింది. గత 34 సంవత్సరాలుగా ఒంగోలు లోక్‌సభ ప్రజలను నమ్ముకొని వారి ఆదరణే శ్రీరామరక్షగా మాగుంట కుటుంబం రాజకీయం చేస్తుంది. వారిని కాదని ఎక్కడో తిరుపతి జిల్లా, చంద్రగిరిలో ఎమ్మెల్యేగా ఉన్న చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని వైసీపీ రంగంలోకి తెచ్చింది. గతంలో టీడీపీ నుంచి వెళ్లిపోయినా స్థానికత, ప్రజాసంబంధాలే దీటుగా మాగుంటకు తెలుగుదేశం పార్టీ అవకాశం ఇచ్చి రంగంలోకి తెచ్చింది. ఇక విభజన ప్రకాశం జిల్లాలో ఎనిమిది అసెంబ్లీ స్థానాలు ఉండగా అందులో ఐదు అసెంబ్లీ స్థానాల్లో ఆర్థిక స్థోమతే ప్రామాణికంగా స్థానికేతరులను వైసీపీ రంగంలోకి దింపింది. గిద్దలూరు అభ్యర్థి మార్కాపురం నివాసి కాగా, ఎర్రగొండపాలెం అభ్యర్థి కొండపి నియోజకవర్గ వాసి. దర్శిలో పోటీలో ఉన్న అభ్యర్థి స్వస్థలం సంతనూతలపాడు నియోజకవర్గం. కొండపి అభ్యర్థి సురేష్ స్వస్థలం మార్కాపురం నియోజకవర్గం. అలాగే ఆయన కర్నూల్‌ను స్వస్థలంగా చెప్పుకుంటారు. సంతనూతలపాడులో పోటీలో ఉన్న మేరుగ నాగార్జున స్వస్థలం ఎక్కడో ఎవరికీ తెలియదు. గత ఎన్నికల్లో ఉమ్మడి గుంటూరు జిల్లా వేమూరులో గెలిచిన ఆయన్ను ప్రస్తుతం సంతనూతలపాడులో రంగంలో దించారు. ఇక ఒంగోలు అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డికి అవకాశం ఇచ్చిన ఆ పార్టీ కనిగిరిలో నియోజకవర్గ వాసి దద్దాల నారాయణయాదవ్‌కే అవకాశం ఇచ్చింది.



ఘనంగా 'గుడ్ ఫ్రైడే'

గుడ్‌ఫ్రైడే వేడుకలు శుక్రవారం భక్తి శ్రద్ధలతో జరిగాయి. ప్రేమకు ప్రతి రూపమైన యేసుక్రీస్తు శిలువపై మరణించిన పవిత్రదినం సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అంతటా ఉదయం నుంచి చర్చిలలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ఏసుక్రీస్తు ప్రభువు శిలువపై పలికిన ఏడు మాటలను ఆయా ప్రార్థనా మందిరాలలో దైవ సేవకులు బోధించారు. అలాగే ఒంగోలు నగరంలో సెయింట్ థెరిస్సా చర్చి ఆధ్వర్యంలో నగరంలో శిలువ ప్రదర్శన నిర్వహించారు. అలాగే జిల్లావ్యాప్తంగా ప్రదర్శనలు చేశారు.

- ఒంగోలు

షట్టర్ పగులగొట్టి సెల్‌ఫోన్లు చోరీ

రూ.25లక్షల విలువైన సొత్తు అపహరణ

సంఘటనా స్థలాన్ని పరిశీలించిన ఏఎస్పీ

ఒంగోలు(క్రైం), మార్చి 29 : పోలీసు కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న సెల్‌ఫోన్ దుకాణం షట్టర్ పగులకొట్టి సమారు రూ.25లక్షల విలువైన సొత్తును దొంగలు అపహరించుకెళ్లారు. ఈ ఘటన నగరంలోని కర్నూల్ రోడ్డు పవర్ ఆఫీస్ ఎదురు ఉన్న అక్షిత మొబైల్ షాప్‌లో శుక్రవారం తెల్లవారు జామున జరిగింది. శ్రీనగర్‌కాలనీలో నివాసం ఉంటున్న ఏ శ్రీను గత 12 ఏళ్లుగా సెల్‌ఫోన్ దుకాణం నిర్వహిస్తున్నారు. గురువారం రాత్రి 10.35కు దుకాణం మూసేశారు. శుక్రవారం ఉదయం ఆరు గంటలకు ఆయనకు దుకాణం షట్టర్ తీసి ఉందని ఫోన్ వచ్చింది. దీంతో హడావుడిగా అక్కడకు వెళ్లి పరిశీలించగా దొంగలు చొరబడి సెల్‌ఫోన్‌లు ఎత్తుకెళ్లినట్లు గుర్తించారు. ఆ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేయగా ఏఎస్పీ క్రైమ్ శ్రీధర్‌రావు, తాలూకా సీఐ భక్తవత్సలరెడ్డి తన సిబ్బందితో వచ్చి పరిశీలించి కేసు నమోదు చేశారు. 86 ఖరీదైన సెల్‌ఫోన్లు, రూ.3.72 లక్షలు నగదు అపహరణకు గురైనట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. మొత్తం సొత్తు విలువ రూ.25 లక్షలు ఉంటుందని తెలిపారు.


షాప్ యజమానుల నుంచి వివరాలు తెలుసుకుంటున్న ఏఎస్పీ శ్రీధర్‌రావు

ఐదు నిమిషాలలోనే...

సీసీ ఫుటేజీ ఆధారంగా పరిశీలిస్తే మొత్తం ముగ్గురు వ్యక్తులు సెల్‌ఫోన్ దుకాణం దగ్గరకు వచ్చారు. ముగ్గురు కలిసి బలవతంగా షట్టర్‌ను పైకి లేపారు. ఒకరు రోడ్డుపైన పహారా కాస్తుండగా ఇద్దరు దుకాణంలోకి చొరబడి కేవలం మూడు నిమిషాల్లో సెల్‌ఫోన్లు నగదు గోతంలో వేసుకొని పరారయ్యారు.

తెల్లవారుజామున మూడు గంటలకు చోరీ

ఎస్పీ కార్యాలయం, పక్కనే తాలూకా పోలీసుస్టేషన్, దాని పక్కనే ఒంగోలు రూరల్ సర్కిల్ కార్యాలయం ఉన్నాయి. వీటికి సుమారుగా రెండు వందల మీటర్ల దూరంలో కర్నూల్ రోడ్డుపై సెల్‌ఫోన్ దుకాణం ఉంది. రాత్రి 3గంటల సమయంలో దొంగలు రెచ్చిపోయారు. అంతేకాదు రోడ్డు పక్కనే దుకాణం ఉండటం గమనార్హం. రాత్రుళ్లు గస్తీ ఉందని పోలీసులు చెబుతున్నా దొంగలు రోడ్డుపై ఉన్న దుకాణంలో చోరీకి పాల్పడటం గమనార్హం.


ఉగ్ర వేసిన శిలాఫలకాన్ని ధ్వంసం చేసిన కబ్జాదారులు

రూ.30కోట్ల స్థలం కబ్జాకు పన్నాగం

చేపల మార్కెట్ పేరుతో చదును చేసిన వైసీపీ నేత

కనిగిరిలో ఎకరా భూమిని కాజేసేందుకు పన్నాగం

పట్టించుకోని మున్సిపల్ కమిషనర్

కనిగిరి, మార్చి 29 : కనిగిరిలో గుట్టుచప్పుడు కాకుండా వైసీపీ నేతలు కబ్జాలకు తెగబడుతున్నారు. రూ.30కోట్ల విలువైన భూమిపై కన్నేసిన అధికారపార్టీ ప్రజాప్రతినిధి దానిని కాజేసేందుకు ఎత్తులు వేస్తున్నారు. అందుకు కొత్తగా రంగంలోకి వచ్చిన వైసీపీ కీలక నేత కూడా సహకరిస్తున్నారు. యంత్రాంగం ఎన్నికల పనుల్లో ఉండగా సందట్లో సడేమియా అన్నట్లు ఆక్రమణకు సిద్ధమయ్యారు. గతంలో పట్టణంలో ఆక్రమణల పరంపర ముమ్మరంగా కొనసాగింది. ఆ సమయంలో ఎస్పీ మలికా గర్గ్ భూకబ్జాలపై సిట్ విచారణకు ఆదేశాలు జారీచేశారు. దీంతో పోలీసుల యంత్రాంగం ఆక్రమణదారులపై దృష్టిసారించింది. దీంతో వారు వెనక్కితగ్గటంతో కబ్జాలకు బ్రేక్ పడింది. ఎన్నికల నేపథ్యంలో కోడ్ రావటంతో ప్రభుత్వ శాఖల అధికారులతోపాటు ముఖ్యంగా పోలీసులు ఆయా పనుల్లో నిమగ్నమై ఉన్నారు. ఇదేఅదనుగా భావించిన వైసీపీ నేతలు తిరిగి భూకబ్జాలకు పాల్పడుతున్నారు. కనిగిరి మున్సిపాల్టీ పరిధిలోని పామూరు రోడ్డులోని కొత్తూరు వద్ద ఆంజనేయస్వామి దేవాలయానికి పక్కన ఉన్న విలువైన ఎకరా ప్రభుత్వ భూమిని కబ్జా చేసేందుకు ముఖ్య నేత పన్నాగం పన్నారు. టీడీపీ అభ్యర్థి ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఆ భూమిని మున్సిపల్ కార్యాలయం ఏర్పాటుకు కేటాయించారు. కార్యాలయం నిర్మాణం కోసం రూ.కోటి అంచనాలతో టెండర్ కూడా పిలిచారు. ఇంతలో 2014లో ఎన్నికలు రావటంతో మున్సిపల్ కార్యాలయం నిర్మాణానికి బ్రేక్ పడింది. అలా ఆగిపోయిన మున్సిపల్ కార్యాలయ స్థలంపై ప్రస్తుత అధికారపార్టీ ముఖ్యనేత అండతో ఓ ప్రజాప్రతినిధి చేపల మార్కెట్ పేరుతో కబ్జా చేసేందుకు ఎత్తుగడ వేసినట్లు నగరంలో ప్రచారం నడుస్తోంది. ఇంత జరుగుతున్నా మున్సిపల్ కమిషనర్ పట్టించుకోకపోవటం విమర్శలకు తావిస్తోంది. ఎన్నికలు సమీపిస్తుండటంతో ఆక్రమణకు సిద్ధమైన ప్రజాప్రతినిధి ప్రాపకం కోసం సదరు వైసీపీ ముఖ్య నేత కబ్జాకు అండగా నిలిచినట్లు ప్రజల నుంచి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.


కబ్జా చేసేందుకు చదును చేసిన స్థలం

బెల్టుషాపు నిర్వహిస్తున్న వలంటీర్

అదుపులోకి తీసుకున్న పోలీసులు

తర్లుపాడు, మార్చి 29 : మండలంలోని కేతగుడిపి పంచాయతీలోని బుడ్డపల్లెలో మద్యం బెల్టు షాపు నిర్వహిస్తున్న వలంటీర్ తమ్మిశెట్టి నారాయణను అదుపులోకి తీసుకుని అతని వద్ద ఉన్న 9 మద్యం బాటిళ్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. 50 కుటుంబాలకు సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేసేందుకు నియమించిన వలంటీర్ మద్యాన్ని అక్రమంగా విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నాడు. అధికార పార్టీకి చెందిన వలంటీర్ కావడంతో కొంతకాలంగా బెల్టు షాపు నిర్వహిస్తున్నా పోలీసులు, ఎస్ఈబీ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించారు. శుక్రవారం రాత్రి తర్లుపాడు ఎస్ఐ వేముల సుధాకర్ బెల్టు షాపులపై దాడులు నిర్వహించారు. తర్లుపాడులో కూడా తనిఖీలు చేసి నారాయణను అదుపులోకి తీసుకొని మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. వలంటీర్‌పై కేసు నమోదు చేయకుండా అధికార పార్టీ నాయకులు పోలీసులపై ఒత్తిడి తెస్తున్నట్లు సమాచారం.

ఒప్పంద ఉద్యోగి తొలగింపు

గిద్దలూరు టౌన్, మార్చి 29 : ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించి వైసీపీ ప్రచారంలో పాల్గొన్న ఒప్పంద ఉద్యోగిపై కలెక్టర్ దినేష్‌కుమార్ వేటు వేశారు. అతడిని విధుల నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవల గిద్దలూరు ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డితోపాటు ఎన్నికల ప్రచారంలో జిల్లా సమగ్ర శిక్షా అభియాన్ ఒప్పంద సైట్ ఇంజనీర్ బిజ్జం రాంభూపాల్‌రెడ్డి ప్రచారంలో పాల్గొన్నారు. ప్రచార దృశ్యాలు వార్తా పేపర్లలో కథనాలుగా రావడంతో రాంభూపాల్‌రెడ్డి ప్రచారంలో పాల్గొన్నట్లు నిర్ధారణ అయింది. దీంతో అతడిని విధుల నుంచి తొలగిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు.

ఒంగోలులో వార్డు వలంటీర్‌పై వేటు



ఒంగోలు (కార్పొరేషన్), మార్చి 29: ఎన్నికల నియమావళికి వ్యతిరేకంగా వైసీపీ ప్రచారంలో పాల్గొన్న వార్డు వలంటీర్‌ను తొలగిస్తూ కమిషనరు జశ్వంత్‌రావు ఆదేశాలు జారీచేశారు. వార్డు వలంటీర్లు ఎలాంటి రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొనకూడదని, అలాగే పార్టీలకు దూరంగా ఉండాలని ఎన్నికల కమిషన్ ఆదేశించగా, నిబంధనలకు విరుద్ధంగా నగరంలోని నెహ్రూనగర్, క్లస్టర్ నెం.సి14 వలంటీర్ టి.అజయ్‌బాబు వైసీపీ ప్రచారంలో తిరగాడు. దానిని తెలుగుదేశం పార్టీ నాయకులు పి.అనీల్‌కుమార్ కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై విచారణ చేసిన కమిషనరు అజయ్‌బాబు వైసీపీ కార్యక్రమాల్లో పాల్గొన్నట్లు రుజువు కావడంతో విధుల నుంచి తొలగించారు.

ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవం

- వేడుకగా జెండా ఆవిష్కరణలు
- తెలుగు తమ్ముళ్ల ఆనందోత్సాహం

ఒంగోలు కార్పొరేషన్, మార్చి 29: తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం శుక్రవారం నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు, ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఒంగోలు అభ్యర్థి దామచర్ల జనార్దన్ నేతృత్వంలో జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించగా ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ రియాజ్, మాజీ ఎమ్మెల్యే బాచిన చెంచుగరటయ్య తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వర్గీయ ఎన్టీఆర్, మాజీ మంత్రి దామచర్ల ఆంజనేయులు విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా ఎన్టీరామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, బడుగు బలహీన వర్గాలు, పేద ప్రజలే దేవుళ్ళుగా భావించి అనేక చట్టాలను తీసుకొచ్చి తెలుగు ప్రజలు గర్వపడేవిధంగా ఎన్టీఆర్ పరిపాలన చేశారని కొనియాడారు. ఒంగోలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ హయాంలోనే అభివృద్ధి జరిగిందన్నారు. పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు ప్రజా సంక్షేమం కోసం పోరాడుతున్నారన్నారు. ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం తెలుగు తమ్ముళ్ళు ఎప్పుడు ముందుంటారని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం సమష్టిగా పనిచేసి కూటమిని గెలిపించుకోవాలఅన్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి నేటి వరకు ఉన్న పలువురు కార్యకర్తలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు తదితరలు పాల్గొన్నారు. అలాగే స్థానిక భాగ్యనగర్‌లోని టీడీపీ ఒంగోలు పార్లమెంట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పార్టీ ఆవిర్భావ దినోత్సవంలో జిల్లా అధ్యక్షుడు నూకసాని బాలాజీ, ఎంపీ మాగుంట పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించారు.



ఎన్టీఆర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న దామచర్ల, ఎంపీ మాగుంట, గరటయ్య



వేడుకల్లో పాల్గొన్న తెలుగు మహిళలతో దామచర్ల

రాష్ట్రానికి చంద్రబాబు సేవలు అవసరం : బీఎన్

సంతనూతలపాడు: వైసీపీ పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని, పేద, మధ్యతరగతి ప్రజలు జీవనం గడపలేని పరిస్థితుల్లో ఉన్నారని, ఇపుడున్న పరిస్థితుల్లో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఎంతో అవసరమని నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి బీఎన్.విజయ్‌కుమార్ పేర్కొన్నారు. సంతనూతలపాడులోని టీడీపీ కార్యాలయంలో శుక్రవారం పార్టీ ఆవిర్భావదినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించి జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్, చంద్రబాబులు ముఖ్యమంత్రులుగా ఉన్న సమయంలో చూపిన అభివృద్ధి రాష్ట్రంలో నేడు వైసీపీ పరిపాలన కనిపించడం లేదన్నారు. రాష్ట్రంలో అన్ని రంగాలు వెంటిలేటర్‌పై ఉన్నాయని, చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే అన్ని సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని చెప్పారు. రానున్న ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలతో మమేకమై టీడీపీ విజయానికి కృషి చేయాలని కోరారు. చంద్రబాబుతోనే అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యమన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మద్దినేని హరిబాబు, నాయకులు ఎం.రంగనాయకమ్మ, టి.శ్రీనివాసరావు, ఆర్.అంకారావు, మాధవి, ఆర్.సురేష్, ఎస్.శ్రీరామ్మూర్తి, సీహెచ్.శ్రీను, శంకర్ వెంకటసుబ్బయ్య, ఆంజనేయులు, పద్మ పాల్గొన్నారు.



సంతనూతలపాడులో జెండాను ఆవిష్కరించిన విజయ్‌కుమార్

మద్దిపాడులో..

మద్దిపాడు: తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని ఢిల్లీ వీధుల్లో చాటిచెప్పిన మహనీయుడు ఎన్టీఆర్ అని టీడీపీ మండల అధ్యక్షుడు మండవ జయంత్‌బాబు పేర్కొన్నారు. శుక్రవారం మద్దిపాడులోని టీడీపీ కార్యాలయంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండవ గోపి, పోకూరి శ్రీనివాసరావు, కాకర్ల విజయకుమార్, వేల్పుల నాగరాజు, చింతల శ్రీనివాసరావు, ముల్లూరి మురళి, రావి నరసింహారావు, చుండూరి చలపతిరావు, రెబ్బవరపు ప్రభాకరరావు, సుద్దపల్లి అనిల్ బాబు, రావి వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



మద్దిపాడులో జెండాను ఆవిష్కరిస్తున్న జయంత్‌బాబు, నాయకులు

బి.నిడమానూరులో..

నాగులుప్పలపాడు: తెలుగుదేశంపార్టీ ఆవిర్భావ దినోత్సవం శుక్రవారం పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. బి.నిడమానూరులోని పార్టీ కార్యాలయంలో నాయకులు మారెళ్ల శ్రీనివాసరావు, అంజిరెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసిన జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాదిగలను మోసం చేసిన
జగన్‌కు ఓటుతో బుద్ధి చెప్పాలి

- ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు నాగరాజు



సమావేశంలో మాట్లాడుతున్న నాగరాజు

ఒంగోలు(కార్పొరేషన్), మార్చి 29: మాదిగ జాతి అస్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేందుకు కుట్రలు చేస్తున్న సీఎం జగన్మోహన్‌రెడ్డికి ఈ ఎన్నికల్లో ఓటుతో బుద్ధితో చెప్పాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు మున్నంగి నాగరాజు పేర్కొన్నారు. శుక్రవారం ఒంగోలు విచ్చేసిన ఆయన స్థానిక అంబేద్కర్ భవనంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మాదిగల న్యాయమైన డిమాండ్ ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకిగా జగన్మోహన్‌రెడ్డి వ్యవహరించాని ఆరోపించారు. రాష్ట్రంలో మాదిగల మనుగడను దెబ్బతీసేవిధంగా, దళారీలను ప్రోత్సహిస్తున్న వైసీపీ పాలన ముగియడానికి సమయం దగ్గర పడిందన్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలోనే మాదిగలకు మేలు జరిగిందని పేర్కొన్న ఆయన రాబోయే ఎన్నికల్లో మరింత మేలు, ఎమ్మార్పీఎస్ లక్ష్య సాధనకు అండగా నిలిచే కూటమికి పలుకుతన్నట్లు చెప్పారు. టీడీపీ ప్రవేశపెట్టిన ఎస్సీ పథకాలు రద్దు చేసిన దుర్మార్గపు ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి అని విమర్శించారు. వైసీపీ ఓటమే తమ లక్ష్యంగా, ఎన్డీఏ కూటమి గెలుపు కోసం పనిచేస్తామని తెలిపారు. సమావేశంలో జాతీయ ఉపాధ్యక్షులు జలదంకి నరసింహారావు, ఎంఎస్‌పీ జిల్లా అధ్యక్షుడు తొరటి ఆనంద్, బాపట్ల అధ్యక్షుడు లక్ష్మీ నరసయ్య, నేలపాటి రాజు, పందిటి కాశీరావు, ఆదిమూలపు ప్రకాష్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

గొట్టిపాటికి కలిసొచ్చిన మక్కెనవారిపాలెం

- నేడు ఆ గ్రామం నుంచి ఎన్నికల ప్రచారం ప్రారంభం

అద్దంకి, మార్చి29: రాజకీయ నాయకులకు ఎన్నికల ప్రచారం ప్రారంభించేందుకు సెంటిమెంట్‌లను ఎక్కువగా పాటిస్తుంటారు. ఈక్రమంలో గొట్టిపాటి రవికుమార్‌కు సంతమాగులూరు మండలం మక్కెనవారిపాలెం కలిసివచ్చింది. గత నాలుగు సార్లు మక్కెనవారిపాలెం నుంచి ఎన్నికల ప్రచారం ప్రారంభించి వరుస విజయాలు సాధించారు. మార్టూరు నియోజకవర్గం నుంచి 2004లో తొలిసారి పోటీచేసి గెలుపొందారు. ఆ తర్వాత నియోజకవర్గం రద్దు కావటంతో 2009 నుంచి వరుసగా అద్దంకి నియోజకవర్గం నుంచి పోటీచేసి గెలుస్తున్నారు. 5వ సారి పోటీచేస్తున్న రవికుమార్ శనివారం ఎన్నికల ప్రచారం మక్కెనవారిపాలెం నుంచి ప్రారంభిస్తున్నారు. దేవాలయంలో ప్రత్యేక పూజల అనంతరం ప్రచారం ప్రారంభిస్తారు. ఐదవసారి కూడా గొట్టిపాటికి మక్కెనవారిపాలెం సెంటిమెంట్ బాగా కలిసివచ్చి అత్యధిక మెజార్టీతో గెలుస్తారన్న విశ్వాసాన్ని టీడీపీ శ్రేణులు వ్యక్తం చేస్తున్నారు.

రాతి ముఖమండపం నిర్మాణానికి విరాళం

అద్దంకి, మార్చి 29: శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి దేవాలయంలో రాతి ముఖ మండపం నిర్మాణానికి భక్తులు రూ.3 లక్షలు అందజేశారు. ఒంగోలుకు చెందిన మన్నం వీరాంజనేయులు జ్ఞాపకార్థం కుమార్తెలు అనూరాధ, అనుపమ, అనురూప శుక్రవారం దేవస్థానం సిబ్బందికి విరాళం అందజేశారు.

చెరువుకొమ్ముపాలెం గ్రామాభివృద్ధికి కృషి

- ఒంగోలు టీడీపీ అభ్యర్థి దామచర్ల
- ఇంటింటి ప్రచారానికి విశేష స్పందన

ఒంగోలు(కార్పొరేషన్), మార్చి 29: తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే చెరువుకొమ్ముపాలెం గ్రామానికి అవసరమైన నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తామని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఎమ్మెల్యే అభ్యర్థి దామచర్ల జనార్దన్ పేర్కొన్నారు. వైసీపీ అధికారంలో ఉన్నా, మేయర్ స్వయంగా డివిజన్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నా ప్రగతి శూన్యమని విమర్శించారు. ఒంగోలు నగరంలో విలీనమైన గ్రామాలలో కనీస మౌలిక వసతులు కరువయ్యాయని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఆశీర్వదించి తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరారు. శుక్రవారం నగర పరిధిలోని చెరువుకొమ్ముపాలెంలో ఆయన బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దామచర్ల మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి రాగానే గ్రామంలోని సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. అలాగే అభివృద్ధి పనులకు అవసరమైన నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. గడిచిన ఐదేళ్లలో ఎలాంటి ప్రగతి లేకపోగా ప్రజలపై పన్ను భారం, చార్జీల మోత, నిత్యావసర ధరల పెరుగుదల, చెత్తపన్ను వసూళ్ళు, ఏటా ఇంటి పన్నులు పెంపు ఇలా ఒకటేమిటి అన్నీ అబద్ధాలతో ప్రజలను మోసం చేసిన వైసీపీకి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. చంద్రబాబు నాయుడు మరలా ముఖ్యమంత్రి అయితేనే నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు, మహిళల సంక్షేమానికి పెద్దపీట, అలాగే దళిత, బడుగు, బలహీన వర్గాలకు కార్పొరేషన్‌ల ద్వారా నిధులు కేటాయించి ఆర్థిక భరోసా కల్పిస్తారని చెప్పారు. టీడీపీ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను గురించి దామచర్ల ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో నాయకులు కొఠారి నాగేశ్వరరావు, మంత్రి శ్రీనివాసరావు, కామేపల్లి శ్రీనివాసరావు, పెండ్యాల రోశయ్య, అన్ను వెంకన్న, పెండ్యాల వెంకటేశ్వర్లు, పెండ్యాల సురేంద్ర తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దామచర్లకు పార్టీ శ్రేణులు, మహిళలు ఘనగా స్వాగతం పలికారు. అంతకు ముందు కొప్పోలులోని మసీదు వద్ద టీడీపీ నాయకుడు షేక్ వలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో దామచర్ల పాల్గొన్నారు.



కొప్పోలులోని మసీదులో జరిగిన ప్రార్థనలో పాల్గొన్న దామచర్ల జనార్దన్, నాయకులు

అసమర్థ వైసీపీ ప్రభుత్వాన్ని సాగనంపాలి

- టీడీపీ అభ్యర్థి బీఎన్

నాగులుప్పలపాడు, మార్చి 29: ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న అసమర్థ వైసీపీ ప్రభుత్వాన్ని ప్రజలు ఓటుతో సాగనంపాలని సంతనూతలపాడు నియెజకవర్గ టీడీపీ అభ్యర్థి బీఎన్.విజయ్‌కుమార్ పేర్కొన్నారు. ఒమ్మెవరం గ్రామంలో శుక్రవారం నిర్వహించిన బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన సీఎం జగన్ ప్రజల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టారన్నారు. పన్నుల పేరుతో ఇష్టారాజ్యంగా పేదల నడ్డివిరుస్తున్నారని, నియంత పాలనను కొనసాగిస్తున్న వైసీపీ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు రాజధాని ఎక్కడో చెప్పలేని దుస్థితిలో ఉందని చెప్పారు. అధికార కాంక్షతప్ప రాష్ట్ర ప్రజల అభివృద్ధి, సంక్షేమం ఏ మాత్రం పట్టించుకోకుండా చేతులెత్తేసిన జగన్‌రెడ్డి ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమయిందన్నారు. రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. ప్రజల భవిష్యత్ కోసం తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమిగా ఏర్పడ్డాయని, వచ్చే ఎన్నికల్లో తనను ఎమ్మెల్యేగా భారీగా మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం ఇంటింటికి తిరిగి కరపత్రాలను అందజేశారు. కాగా గ్రామస్థులు బీఎన్‌కు బ్రహ్మరథం పట్టారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ముప్పవరపు వీరయ్యాచౌదరి, మండల అధ్యక్షులు తేళ్ళ మనోజ్‌కుమార్, మండల కార్యదర్శి కాకర్ల లక్ష్మీవరప్రసాద్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు తెలగతోటి జాన్సన్, గ్రామ అధ్యక్షుడు కొమ్మాలపాటి సురేష్, సర్పంచ్ పాలపర్తి బాలకోటి, నాయకులు గుమ్మడి సాయిబాబు, సుబ్బారావు, కోటేశ్వరావు, జనసేన నాయకులు పాల్గొన్నారు.



ప్రచారరథంపై నుంచి మాట్లాడుతున్న విజయ్‌కుమార్

భక్తిశ్రద్ధలతో 'గుడ్‌ఫ్రైడే'

- చర్చిలలో క్రైస్తవుల ప్రత్యేక ప్రార్థనలు

ఒంగోలు (కార్పొరేషన్), మార్చి 29 : గుడ్‌ఫ్రైడే వేడుకలను శుక్రవారం క్రైస్తవులు ఘనంగా నిర్వహించారు. ఒంగోలులోని సెయింట్ థెరిస్సా చర్చి ఆధ్వర్యంలో నగరంలో శిలువ ప్రదర్శన నిర్వహించారు. ఇక జువెట్ మెమోరియల్ బాప్టిస్టు చర్చిలోని రాఘవవ మార్టిన్ మెమోరియల్ హాలు ఆవరణంలో ఏడుమాటల ధ్యానం జరిగింది. పాస్టర్ డి. ఆషేర్‌పాల్ అధ్యక్షతన పాస్టర్ డి.జాన్‌ఆగస్టీన్ వాక్యోపదేశం చేశారు. సంఘ సభ్యులు ఏసు శిలువపై పలికన మాటలను బోధించారు. అలాగే జెఎంబీ చర్చి ఆవరణంలోని దక్షిణం వైపు నిర్వహించిన గుడ్‌ఫ్రైడే ప్రార్థనలో పాస్టర్ డి.జాన్‌కెనడీ వాక్యోపదేశం చేశారు. రామనగర్ నాజరేత్ జువెట్ మెమోరియల్ బాప్టిస్టు చర్చిలో పాస్టర్ కులదీప్, కబాడిపాలెంలోని పెంతెకోస్తు చర్చిలో రెవరెండ్ జి.భగవాన్ దాసు దేవుడి వాక్యాన్ని బోధించారు. క్లోపేటలోని ఐఈఆర్ఎఫ్, ఎష్కోలు ప్రార్థన మందిరం, మామిడిపాలెంలోని ఒలీవల ప్రార్థన కొండ, హోసన్నా, బైబిల్ మిషన్ ప్రార్థన మందిరం, పలు చర్చిలలో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. గుడ్‌ఫ్రైడే, ఈస్టర్ పండుగను పురస్కరించుకుని గత 40 రోజులుగా ఉపవాస దీక్ష చేసి కొందరు క్రైస్తవులు దీక్షను విరమించారు. ఏసు క్రీస్తు మూడవ రోజు ఆదివారం మృత్యుంజయుడుగా తిరిగి లేవడాన్నే ఈస్టర్ పండుగగా ఆదివారం భక్తి శ్రద్ధలతో జరుపుకోనున్నారు. అలాగే తూర్పు క్రిస్టియన్‌పాలెం యూత్ ఆధ్వర్యంలో ఏసుక్రీస్తు పునరుత్థానంపై ఏర్పాటు చేసిన సెట్టింగ్ విశేషంగా ఆకట్టుకుంది.



జేంఎబీ చర్చి ఆవరణలో ప్రసంగిస్తున్న ఫాస్టర్ కెనడీ



చిన్నపున్నీతమ్మ చర్చి నుంచి శిలువపై ఏసుక్రీస్తు ర్యాలీలో పాల్గొన్న క్రైస్తవులు

మండలాల్లో..

మద్దిపాడు : లోకరక్షకుడు ఏసుప్రభు అని మద్దిపాడు తెలుగు బాప్టిస్ట్ చర్చి పాస్టర్ రెబ్బవరపు అబ్రహం పేర్కొన్నారు. శుక్రవారం మద్దిపాడు, వెల్లంపల్లి చర్చిల్లో గుడ్‌ఫ్రైడే సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో క్రైస్తవులు పాల్గొన్నారు.

నాగులుప్పలపాడు: క్రైస్తవులు గుడ్‌ఫ్రైడేను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని చర్చిలలో శుక్రవారం వేకువజాము నుంచే ప్రత్యేక ప్రార్థనలను చేశారు. సంఘకాపరులు గుడ్‌ఫ్రైడే ప్రత్యేకతను వివరించారు. క్రీస్తు చూపిన మార్గంలో నడవాలని బోధించారు.

అవీ..ఇవీ..

11లోపు కేజీబీవీలకు దరఖాస్తు చేసుకోవాలి

ఒంగోలు(విద్య), మార్చి 29: జిల్లాలోని 28 కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాల్లో (కేజీబీవీ) 2024-25 విద్యా సంవత్సరంలో ఆరో తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు వచ్చేనెల 11వ తేదీలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్టు కో ఆర్డినేటర్ డి.సుభద్ర శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. అదే విధంగా 7,8,9 తరగతుల్లో మిగిలిన సీట్లు భర్తీ చేసేందుకు విద్యార్థులు వెబ్‌సైట్‌లో దరఖాస్తులు సమర్పించాలన్నారు. అనాథలు, బడిబయటి పిల్లలు, మధ్యలో ఒడి మానివేసిన డ్రాపౌట్లు, అలాగే పేద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, దారిద్రరేఖకు దిగువన ఉన్న(బీపీఎల్) బాలికలు మాత్రమే దరఖాస్తు చేసుకునేందుకు అర్హులన్నారు. వెబ్‌సైట్‌లో మాత్రమే ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. దరఖాస్తులు పరిశీలన అనంతరం ఎంపికైన విద్యార్థుల ఫోన్ నెంబర్లకు మేసేజ్‌లు వస్తాయని, అడ్మిషన్ల వివరాల కోసం టోల్‌ఫ్రీ నెంబరు 18004258599లో సంప్రదించాలని సుభద్ర కోరారు.

మండవ వెంకటసుబ్బమ్మకు అశ్రునివాళి

మద్దిపాడు, మార్చి 29: మద్దిపాడు ఏపీఎం మాజీ ఛైర్మన్ మండవ రంగారావు మాతృమూర్తి వెంకటసుబ్బమ్మ భౌతికకాయాన్ని శుక్రవారం బసవన్నపాలెంలో టీడీపీ నియోజవకర్గ అభ్యర్థి బీఎన్.విజయ్‌కుమార్ సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అంతిమయాత్ర నిర్వహించారు. నివాళులర్పించిన వారిలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు ఐవీ.సుబ్బారావు, టీడీపీ శ్రేణులు మండవ జయంత్‌బాబు, మండవ గోపి, ఉప్పుగుండూరు నాగేశ్వరరావు, అబ్బూరి శేషగిరిరావు, మండవ గోవిందరాజులు, బసవన్నపాలెం, సీతారాంపురం, నందిపాడు గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

ఉపాధ్యాయుల బకాయిలు వెంటనే చెల్లించాలి

ఒంగోలు(విద్య), మార్చి 29 : ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఆపస్) నాయకులు డిమాండ్ చేశారు. ఆపస్ జిల్లా కార్యవర్గ సమావేశం శుక్రవారం ఒంగోలులో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కె.మల్లికార్జునరావు మాట్లాడుతూ అనారోగ్య కారణాలతో బాధపడుతున్న వారిని పదో తరగతి మూల్యాంకన విధులనుంచి మినహాయించాలని కోరారు. సంఘ రాష్ట్ర సంఘటనా కార్యదర్శి సీహెచ్.శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ టీచర్ల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రభుత్వం పీఆర్సీ, ఐఆర్‌పై నిర్ణయం తీసుకోకుండా ఎన్నికలకు రావడాన్ని ఆయన తప్పుపట్టారు. రాష్ట్ర అధ్యక్షుడు బాలాజీ మాట్లాడుతూ డీఎలు, జీపీఎఫ్, ఏపీజీఎల్ఐ లోన్లు, ఫైనల్ పేమెంట్లు, ఈఎల్ వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా ప్రధానకార్యదర్శి దిలీప్‌చక్రవర్తి, హిమజ, లక్ష్మీనారాయణ, గుణప్రసాద్, చంద్రశేఖర్, శర్మ, కోటేశ్వరరావు, శంకరరావు, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

మాగుంట కార్యాలయం వద్ద సంబరాలు



ఎంపీ శ్రీనివాసులురెడ్డిని సత్కరిస్తున్న నాయకులు

ఒంగోలు(కలెక్టరేట్), మార్చి 29: ఒంగోలు లోక్‌సభ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి పేరును పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు ప్రకటించడంతో సంబరాలు అంబరాన్నంటాయి. స్థానిక రామ్‌నగర్‌లోని మాగుంట కార్యాలయం వద్ద శుక్రవారం మధ్యాహ్నం పెద్ద ఎత్తున బాణసంచా పేల్చి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా మాగుంట శ్రీనివాసులురెడ్డిని పలువురు నాయకులు కలిసి బొకే అందజేసి శుభాకాంక్షలు చెప్పారు. కార్యక్రమంలో అభిమానులు, టీడీపీ నేతలు పాల్గొన్నారు.

నేడు వైపాలెంలో మాగుంట పర్యటన

ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి శనివారం ఉదయం 11 గంటలకు యర్రగొండపాలెం నియోజకవర్గంలో పర్యటించనున్నారు. ఆ నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి ఎరిక్షన్‌బాబుతో కలిసి ఎన్నికల ప్రచారం చేస్తారు. సాయంత్రం ఐదున్నర గంటలకు మార్కాపురం నియోజకవర్గంలో ఇన్‌చార్జి కందుల నారాయణరెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు. ఆదివారం మధ్యాహ్నం రెండు గంటలకు మార్కాపురంలో పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు నిర్వహించే రోడ్డుషోకు హాజరవుతారు.

వచ్చే నెలలో వడ్డెరుల ఆత్మీయ సమావేశం

ఒంగోలు(కలెక్టరేట్), మార్చి 29: వడ్డెరుల ఆత్మీయ సమావేశం వచ్చేనెల మొదటి వారంలో ఒంగోలులో నిర్వహించనున్నట్లు వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షుడు తన్నీరు ధర్మరాజు తెలిపారు. స్థానిక సీవీఎన్ రీడింగ్ రూం ఆవరణలో శుక్రవారం జరిగిన వడ్డెర సంఘం ఒంగోలు నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో వడ్డెరుల అభివృద్ధికి, రాజకీయ ప్రాధాన్యత ఏ పార్టీ ఇస్తుందో వారికి మద్దతు ఇస్తామని తెలిపారు. కార్యక్రమంలో సంఘం నాయకులు తన్నీరు నాగేశ్వరరావు, బెల్లంకొండ అశోక్, వల్లెపు మురళీ, యనమల మాధవి, పల్లపు శేషు, బండారు మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

బెల్టుషాపుపై దాడి..12మద్యం సీసాలు సీజ్

నాగులుప్పలపాడు మార్చి 29: మాచవరంలో బెల్టుషాపుపై దాడి చేసి మద్యం సీసాలను ఎస్సై బ్రహ్మనాయుడు స్వాధీనం చేసుకుని నిందితుడిపై కేసు నమోదు చేశారు. గ్రామానికి చెందిన భూపతి కృష్ణకుమారి బెల్టుషాప నిర్వహిస్తున్నారనే సమాచారం మేరకు శుక్రవారం రాత్రి ఎస్సై తన సిబ్బందితో దాడి చేశారు. ఈ సందర్భంగా 12 మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

వాహనాలపై జగన్ స్టిక్కర్లు !

యథేచ్ఛగా కోడ్ ఉల్లంఘన

ఎన్నికలు అయ్యే వరకు సీజ్ చేస్తామన్న డీటీసీ

ఒంగోలు క్రైం, మార్చి 29: ఎలక్షన్ కోడ్ నేపథ్యంలో వాహనదారులు ఎలాంటి అనుమతులు లేకుండా రాజకీయ నాయకుల ఫొటోలను అంటించకూడదు. అయితే ప్రైవేటు వాహనదారులు యథేచ్ఛగా సైతం సీఎం జగన్ స్టిక్కర్లు వేసి చక్కర్లు కొడుతున్నారు. కోడ్ అమలులో ఉంది. దీంతో రవాణా శాఖ ఇప్పటికే తనిఖీలు చేపట్టి వాహనాలు సీజ్ చేయడం ప్రారంభించినా అనేక వాహనాలపై జగన్ స్టిక్కర్లు దర్శనమిస్తున్నాయి. ముఖ్యంగా నగరంలోని ఆటోలు, కార్లు, బైక్‌లపై రాజకీయ నాయకుల స్టిక్కర్లతో జోరుగా తిరుగుతున్నాయి. వాహనదారులు ఏదైనా రాజకీయ పార్టీల కోసం తిరిగేందుకు జెండా కట్టాలన్నా, వాహనాలపై రాజకీయ నాయకుల స్టిక్కర్ల వేసుకోవాలన్నా అనుమతి తప్పనిసరిగా తీసుకోవాల్సి ఉంది. అయితే ఈ ఆదేశాలు సొంత, ప్రైవేటు వాహనదారులు పెద్దగా పట్టించుకోవడం లేదు. గ్రామీణ ప్రాంతాలలో ఇలాంటి వాహనాలు అధికంగా ఉన్నాయి. ఈ విషయంపై రవాణాశాఖ డిప్యూటీ కమిషనర్ ఆర్.సుశీల మాట్లాడుతూ వాహనదారులు కోడ్ ఉల్లంఘిస్తే వాహనాలను సీజ్ చేస్తామన్నారు. వాటిని ఎన్నికలు పూర్తి అయిన తరువాత యజమానులకు అందజేస్తామని పేర్కొన్నారు. ఈమేరకు తనిఖీలు చేయిస్తున్నామన్నారు.



ఆటోపై ఉన్న సిద్ధం స్టిక్కర్



బైక్‌పై ఉన్న జగన్ స్టిక్కర్

బాధితులకు సాయం

చినగంజాం, మార్చి 29: సోపిరాలకు చెందిన అగ్నిప్రమాద బాధితులకు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆర్థికసాయం అందజేశారు. గ్రామానికి చెందిన దేశంశెట్టి కృష్ణమూర్తి, మొట్టు రామారావులకు చెదిన గడ్డివాములు ఈనెల 9న ప్రమాదవశాత్తు జరిగిన అగ్నిప్రమాదంలో దగ్ధమయ్యాయి. ఈ విషయాన్ని టీడీపీ మండల అధ్యక్షుడు పొద వీరయ్య ఎమ్మెల్యే ఏలూరి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన ఏలూరి బాధితులకు ఒక్కొక్కరికి రూ.పదివేలు సాయం చేయగా శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో అందజేశారు.

గ్రామగ్రామాన టీడీపీ జెండాల ఆవిష్కరణ

టంగుటూరు, మార్చి 29 : తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా టంగుటూరు గ్రామ సర్పంచ్ మద్దిరాల మమత ఆ పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు కామని విజయకుమార్, మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్, సీనియర్ నాయకుడు బెజవాడ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. తూర్పునాయుడుపాలెంలో జరిగిన కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య పార్టీ జెండాను ఆవిష్కరించారు. జమ్ములపాలెంలో జరిగిన కార్యక్రమంలో నాయకుడు మక్కెన వెంకట్రావు, మాజీ ఉపసర్పంచ్ కొత్తపల్లి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. వల్లూరులో జరిగిన వేడుకల్లో నాయకుడు బొజ్జా శ్రీనివాసరావు, చిరుమామిళ్ల కొండయ్య, చిరుమామిళ్ల గోపి, మురళీకృష్ణ, పవన్‌కుమార్, రాజారావు, రాఘవులు, ప్రసాద్ పాల్గొని మాట్లాడారు. అలాగే వల్లూరు ఎస్సీ కాలనీలో జరిగిన వేడుకకు వరికూటి సుమన్, లక్ష్మణ్ హాజరయ్యారు. కాకుటూరివారిపాలెంలో జరిగిన వేడుకల్లో సర్పంచ్ కొమ్మినేని రమణమ్మ టీడీపీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కొమ్మినేని వెంకట్రావు, పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఎం నిడమలూరులో గ్రామ పార్టీ అధ్యక్షుడు కాకుమాని శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన వేడుకలలో పార్టీ సీనియర్ నాయకుడు కుక్కపల్లి రమణయ్య పార్టీ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో కాకుమాని రమణయ్య, బెజవాడ శింగయ్య, బెజవాడ శివయ్య, మండల ఎస్సీ సెల్ నాయకుడు పిడుగురాళ్ల సురేష్‌బాబు పాల్గొన్నారు. కొణిజేడులో తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి రామా గోపి అధ్యక్షతన జరిగిన వేడుకలో పార్టీ ప్రధాన నాయకులు, యువత పాల్గొన్నారు. పొందూరులో గ్రామ పార్టీ అధ్యక్షుడు ఏరువ ఆనందరావు పార్టీ జెండాను ఆవిష్కరించారు. సర్పంచ్ పిల్లి కోట్లింగం, ఎంపీటీసీ సభ్యుడు పమిడి నాగేశ్వరరావు పాల్గొన్నారు.


తూర్పునాయుడుపాలెంలో జెండా ఆవిష్కరణలో పాల్గొన్న సత్య


కొండపిలో బస్టాండ్ సెంటర్‌లో జెండాను ఎగురవేస్తున్న నాయకులు


జరుగుమల్లిలో జెండాను ఎగురవేస్తున్న సుబ్బారెడ్డి


పెట్లూరులో జెండాను ఆవిష్కరిస్తున్న టీడీపీ నాయకులు

ఘనంగా టీడీపీ ఆవిర్భావ కార్యక్రమం

కొండపి : కొండపి బస్టాండ్ సెంటర్‌లో పార్టీ అధ్యక్షుడు బూదవాటి సోమయ్య, నాయకుడు నన్నూరి సుబ్బరామయ్య ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఎగురవేశారు. ఇలవరలో మండల పార్టీ అధ్యక్షుడు బొడ్డపాటి యల్లమంద నాయుడు ఆధ్వర్యంలో, పెట్లూరులో పార్టీ మండల కార్యదర్శి ఆరితోటి బాబూరావు ఆధ్వర్యంలో, పెదకండ్లగుంట, పెరిదేపి, నెన్నూరుపాడు, మిట్టపాలెం, ముప్పవరం, వెన్నూరు, కె. ఉప్పలపాడు గ్రామాల్లో పార్టీ జెండాలను నాయకులు ఎగురవేశారు. స్వీట్లు పంచారు. కార్యక్రమంలో తెలుగు యువత మండల అధ్యక్షుడు షేక్ ఖాతీషా, ఆర్యవైశ్య సంఘం నాయకులు పాదర్తి సుధాకర్, అద్దేపల్లి శ్రీనివాసరావు, బీసీ సెల్ నాయకులు బత్తుల నారాయణస్వామి, ఆముదాలపల్లి గంగాధర్, మార్టూరి వెంకటేశ్వరరావు, చిన్నం వీరాస్వామి, చెన్నారెడ్డి వెంకటేశ్వర్లు, మద్దినేని సుధాకర్, ఎస్సీసెల్ నాయకుడు ధర్నాశి వసంతరావు పాల్గొన్నారు.

జరుగుమల్లి మండలంలో

జరుగుమల్లిలో పార్టీ గ్రామ అధ్యక్షుడు దగ్గుమాటి సుబ్బారెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు. చతుకుపాడులో పార్టీ మండల అధ్యక్షుడు పోకూరి రవీంద్రబాబు ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. కా మేపల్లి, పచ్చవ, నందనవనం, చిర్రికూరపాడు, చింతలపాలెం, దావగూడూరు, పాలేటిపాడు, సాధువారిపా లెం, అగ్రహారం, అక్కచెరువుపాలెం గ్రామాల్లో నేతలు పార్టీ జెండాలను ఎగురవేశారు.

పొన్నలూరు మండలంలో

పొన్నలూరులో పార్టీ మండల అధ్యక్షుడు అనుమోలు సాంబశివరావు జెండాను ఎగురవేశారు. మండలంలోని ఉప్పలదిన్నె, చెరుకూరు, విప్పగుంట, కె. అగ్రహారం, మాలెపాడు, పెదవెంకన్నపాలెం, శింగరబొట్లపాలెం, వేంపాడు, నాగిరెడ్డిపాలెం, రావులకొల్లు, బోగనంపాడు, చెన్నిపా డు జంగాలపల్లె, మేకపాడు చెంచుపాలెం గ్రామాల్లో పార్టీ జెండాలను గ్రామాల నాయకులు ఎగురవేశారు.


టంగుటూరులో జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు


దైవ సందేశమిస్తున్న రెవరెండ్ సుదర్శన్‌బాబు

వాడవాడలా గుడ్‌ఫ్రైడే వేడుకలు

టంగుటూరు, మార్చి 29 : మండలంలో వాడవాడలా గుడ్‌ఫ్రైడే వేడుకలను క్రైస్తవులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చర్చిలలో దైవసేవకులు క్రీస్తు సందేశం అందించారు. టంగుటూరులోని పాకల రోడ్డులోగల న్యూలైఫ్ పరిశుద్ధ ఆరాధనా మందిరంలో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. రెవరెండ్ డాక్టర్ సుదర్శన్‌బాబు భక్తులకు దైవసందేశం ఇచ్చారు. హైద్రాబాద్ నుంచి హాజరైన సిస్టర్ శుభవాణి ప్రత్యేక గీతాలాపన భక్తులను అలరించింది. అలాగే టంగుటూరులోని బెరాకా ప్రార్థనా మందిరం దైవసేవకుడు కసుకుర్తి చినకోటేశ్వరరావు దైవసందేశం ఇచ్చారు. పలు చర్చిల్లో వేడుకలను ఘనంగా నిర్వహించారు.

కొండపిలో...

కొండపి, మార్చి 29 : ఏసు బోధనలైన క్షమ, దయ, త్యాగం గుడ్‌ఫ్రైడే సందేశమని కొండపి గ్రామ పంచాయతీ బీసీ కాలనీలోని హోలీస్పిరిట్ చర్చి పాస్టర్ సాల్మన్‌రాజ్ చెప్పారు. గుడ్‌ఫ్రైడే సందర్భంగా శుక్రవారం చర్చి ఆవరణలో సంఘస్తుల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

వేతనాలను చెల్లించాలి

గిద్దలూరు, మార్చి 29 : మసీద్‌లలో పని చేసే ఇమామ్, మౌజన్‌లకు వెంటనే బకాయి పడిన వేతనాలను చెల్లించాలని ముస్లిం మైనారిటీ అభివృద్ధి సంక్షేమ సంఘం అధ్యక్షుడు గుడిసె మహబూబ్ బాషా ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. బి లాల్ మసీద్ ఆవరణలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇమామ్, మౌజన్‌లకు 6 నెలల నుంచి వేతనాలు అందకపోవడంతో వారి కుటుంబాలు ఇబ్బందులకు గురవుతున్నాయని, రంజాన్ పండుగలోనైనా బకాయిలను మంజూరు చేయాలని కోరారు. ఐదేళ్ల పాలనలో వైసీపీ కొత్తగా ఇమామ్, మౌజన్ పోస్టులను మంజూరు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు.


ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న పుష్పలీల

అభివృద్ధి కోసం అశోక్‌రెడ్డికి ఓటు వేయండి

ఇంటింటి ప్రచారంలో అశోక్‌రెడ్డి భార్య పుష్పలీల

గిద్దలూరు టౌన్, మార్చి 29 : గిద్దలూరు పట్టణాభివృద్ధి కోసం టీడీపీ అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డికి ఓటు వేయాలని ఆయన భార్య ముత్తుముల పుష్పలీల అన్నారు. శుక్రవారం టీడీపీ అభ్యర్థి అశోక్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఆయన భార్య పుష్పలీల నల్లబండ బజారులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తొలుత కనకదుర్గమ్మ దేవాలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం నల్లబండ బజారు లో ఇంటింటికీ వెళ్లి టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఉమ్మడి అభ్యర్థి అశోక్‌రెడ్డిని సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశా రు. అశోక్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో గిద్దలూరు పట్టణానికి గుండ్లమోటు నుంచి మం చి నీటి వసతిని పట్టణ ప్రజలకు కల్పించారని, ఆ ఫలితంగానే నీటి సమస్య లేకుండా ఉం దన్నారు. మారుమూల వీధులకు సైతం సి మెంట్ రోడ్లు, కాలువలు కల్పించారని ఓటర్లకు తెలియచేశారు. తెలుగుదేశం అధికారంలోకి రాగానే సూపర్‌సిక్స్ పథకాలను ప్రజలకు అందిస్తారన్నారు. తమ కుటుంబం స్థానికంగానే ప్రజలకు అందుబాటులో ఉంటుందని, ఏ సమస్య వచ్చినా పరిష్కరించేందుకు కృషి చే స్తామన్నారు. అశోక్‌రెడ్డి గెలుపుతో గిద్దలూరు మరింత అభివృద్ధి చెందుతుందని ఆమె ఓటర్లకు తెలిపారు. ప్రచారంలో టీడీపీ నాయకులు చింతలపూరి బాలరాజు, షేక్ మహబూబ్ బాషా, షేక్ పెద్దమస్తాన్, బొంతా లక్ష్మీదేవి, గోపారపు గోపాల్‌రెడ్డి, పిడతల రవితేజ, ప ట్టణ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ షహన్షావలి, కౌన్సిలర్ పాలుగుళ్ల శ్రీదేవి, టీడీపీ నాయకులు బిల్లా రమేష్‌యాదవ్, షేక్ అహమ్మద్‌బాషా, దుత్తా బాలీశ్వరయ్య, నిమ్మకాయల శేఖర్, చిన్నశ్రీనివాసరెడ్డి ఉన్నారు.

అభివృద్ధి, సంక్షేమం టీడీపీతోనే సాధ్యం

- టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య
- పలు గ్రామాల్లో ఆత్మీయ సమావేశాలు
- ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు మాగుంట, స్వామిని గెలిపించాలని శ్రేణులకు పిలుపు

సింగరాయకొండ, మార్చి 29 : రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం టీడీపీతోనే సాధ్యమని ఆ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య చెప్పారు. మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన ఆత్మీయ సమావేశాలలో ఆయన మాట్లాడారు. ఒక్క చాన్స్‌తో రాష్ట్రాన్ని జగన్‌రెడ్డి అధోగతి పాల్జేశారని విమర్శించారు. ఎర్రచందనం స్మగ్లరైన వైసీపీ ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని, యర్రగొండపాలెం నుంచి వలసొచ్చిన ఆదిమూలపు సురేష్‌ను ఓటు అనే ఆయుధంతో తరిమికొట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. టీడీపీ ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. దామచర్ల కుటుంబానికి ఎన్నికలు కొత్తకాదని, ఈ ఎన్నికల్లో కూడా ఎక్కడా తగ్గేదే లేదని, అన్నిటికీ సంసిద్ధంగా ఉన్నామని చెప్పారు. స్థానిక కందుకూరురోడ్డు కూడలిలో పార్టీ జెండాను సత్య ఎగురవేశారు.

కలికివాయిలో..

కలికివాయి గ్రామంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో సత్య మాట్లాడుతూ గ్రామంలో ఓటు అడిగే నైతిక హక్కు టీడీపీకే ఉందన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేశామన్నారు. అనంతరం ఎస్సీ కాలనీలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం గుడ్‌ఫ్రైడే వేడుకల్లో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో నేతలు మండలపు గాంధీచౌదరి, వల్లెపు రవి, గనిపిసేని రవి, గుళ్లా వెంకటేష్, పార్టీ పరిశీలకులు అడకా స్వాములు, గర్నిపూడి సుబ్రమణ్యం పాల్గొన్నారు.

టీడీపీ, జనసేన శ్రేణులు

సమన్వయంతో ముందుకు సాగాలి

కందుకూరు రోడ్డు కూడలిలోని జనసేన కార్యాలయంలో జనసేన నేతలతో సత్య సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ, జనసేన నేతలు సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జి కసుకుర్తి మనోజ్‌కుమార్, మండలపార్టీ అధ్యక్షుడు ఐనాబత్తిన రాజేష్ పాల్గొన్నారు.

సోమరాజుపల్లిలో..

సోమరాజుపల్లి పంచాయతీ పరిధిలోని టీపీనగర్, ఎస్సీకాలనీలో నిర్వహించిన ఆత్మీయ సమావేశాల్లో సత్య మాట్లాడారు. టీపీనగర్‌లో ఎస్టీల అభ్యున్నతికి, సంక్షేమానికి కృషిచేసిన పార్టీ టీడీపీనేని అన్నారు. కాలనీవాసులకు శ్మశానవాటిక లేక ఇబ్బందులు పడుతుంటే తన తాత దామచర్ల ఆంజనేయులు సొంతనిధులతో ఒటిన్నర ఎకరా శ్మశానవాటికకు భూమిని కొనిచ్చారని గుర్తుచేశారు. సోమరాజుపల్లికి రామతీర్థం నీటిని తీసుకొచ్చి తాగునీటి ఇక్కట్లు తొలగించామని తెలిపారు. అనంతరం ఎస్సీకాలనీ వైసీపీకి చెందిన 35 కుటుంబాలు దామచర్ల సత్య ఆధ్వర్యంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు వేల్పుల సింగయ్య, టీడీపీ నేతలు వేల్పుల వెంకట్రావు, శీలం చంటి, నర్రా రాంబాబు, కొనికి అమర్నాథ్, పొనుగోటి శ్రీను, శ్రీహరి, పొన్నం బ్రహ్మయ్య పాల్గొన్నారు.

సింగరాయకొండలో..

స్థానిక టీడీపీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో సత్య సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా సత్య మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వంలో రూ.100 కోట్లు రూర్బన్ నిధులు తీసుకొచ్చి సింగరాయకొండ రూపురేఖలు మార్చామన్నారు. ఈ ఐదేళ్లలో అభివృద్ధి అటుంచి రోడ్లపై కనీసం గుంతలు పూడ్చలేదని అసమర్థ ప్రభుత్వం వైసీపీదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు షేక్ సంధానీబాషా, చీమకుర్తి కృష్ణ, సన్నెబోయిన శ్రీనివాసులు, కూనపరెడ్డి సుబ్బారావు, సుదర్శి చంటి, ఇమ్మిడిశెట్టి రామారావు, చిగురుపాటి గిరి, గుదే వెంకటేశ్వర్లు, అబ్దుల్ సుభాన్, సనావుల్లా, పసుపులేటి శేషు, నరసింహ, నరేష్, రవిశంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

కనుమళ్లలో..

కనుమళ్లలో సత్య మాట్లాడుతూ.. టీడీపీ అధికారంలోకి రాగానే మహాశక్తి పథకం ద్వారా మహిళలకు ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు బైరపనేని మోహన్‌రావు, మలినేని సింగయ్య, మోటుపల్లి వెంకటేశ్వర్లు, చెనికల మాలకొండయ్య పాల్గొన్నారు.


మాట్లాడుతున్న దామచర్ల సత్య

శానంపూడిలో..

శానంపూడిలో సత్య మాట్లాడుతూ.. ఈ ఐదేళ్లలో వైసీపీ నాయకులు మన్నేరు నుంచి ఇసుకను, దేవుడిమాన్యానికి చెందిన భూమిలో గ్రావెల్‌ను కొల్లగొట్టారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు పులివర్తి లక్ష్మీనారాయణ, బసవయ్య కాకు రాంబాబు, కోడిపల్లి బాబురావు, మద్దసాని రమేష్, మేడూరి సురేష్, బుర్లా రవి పాల్గొన్నారు.

పాతసింగరాయకొండలో..

పాతసింగరాయకొండలో తొలుత వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో సత్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. టీడీపీ హయాంలో సోమరాజుపల్లి రోడ్డు నుంచి ఎస్సీ కాలనీ వరకూ రూ. 95లక్షలతో రోడ్డు నిర్మించామన్నారు. పంచాయతీలో రూ. 60లక్షలతో ఆరు శ్మశానవాటికలను అభివృద్ధి చేశామని చెప్పారు. రూ.5 కోట్లు మట్టిరోడ్లన్నింటిని సీసీ రోడ్లగా మార్చామని తెలిపారు. హరిబాబు, మించల బ్రహ్మయ్య, నక్కా బ్రహ్మేశ్వరరావు, మురళి, కోటేశ్వరరావు, మసనం లక్ష్మయ్య, జాలయ్య, నరసింహారావు పాల్గొన్నారు.

వైభవంగా ఉగ్ర నరసింహస్వామి తిరునాళ్ల

త్రిపురాంతకం, మార్చి 29: మండలంలోని గుట్లఉమ్మడివరంలో వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత ఉగ్రనరసింహస్వామి తిరునాళ్ల శుక్రవారం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. ఈసందర్భంగా వేదపండితులు వడ్లమాను ఆత్మానందకుమార్, అవంచ శివకుమార్ అవధానిల ఆధ్వర్యంలో గణపతిపూజ, పుణ్యాహవచనం, అఖండ దీపారాధన, కలశస్థాపన, స్వామివారికి అభిషేకం, సుదర్శన హోమం, లక్ష్మీగణపతి హోమం, వాస్తుహోమం, రుద్రహోమం, పూర్ణాహుతి, నైవేద్యం, హారతి నిర్వహించారు. తిరునాళ్ల సందర్భంగా శనివారం స్వామి అమ్మవార్లకు లక్ష కుంకుమార్చన, విష్ణుసహస్రనామ పారాయణం, సామూహిక కల్యాణం, మహామంగళ హారతి నిర్వహిస్తామని ఆలయ కమిటీ తెలిపింది.

ఆటోను ఢీకొట్టిన ట్రాక్టర్
మహిళ మృతి.. ఇద్దరికి గాయాలు

సింగరాయకొండ, మార్చి 29 : ధాన్యం లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ ఆటోను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న మహిళ మృతిచెందగా మరో ఇద్దరికి గాయాలయ్యాయి. ఈ సంఘటన ఊళ్లపాలెం ప్రధాన రహదారిపై ఉన్న జగనన్న లేఅవుట్ సమీపంలో శుక్రవారం రాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బింగినపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని పెదనబోయినవారిపాలెంకు చెందిన కావలి పద్మ, పెదనబోయిన రమాదేవి, ప్రహర్ష సింగరాయకొండ నుంచి ఆటోలో గ్రామానికి బయల్దేరారు. ఊళ్లపాలెం ప్రధాన రహదారి పక్కనే ఉన్న జగనన్న కాలనీ సమీపంలోకి వెళ్లేసరికి ఎదురుగా ధాన్యం లోడుతో వస్తున్న ట్రాక్టర్ ఆటోని ఢీకొట్టింది. దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న పద్మ, మరో ఇద్దరు గాయపడ్డారు. వెంటనే 108లో క్షతగాత్రులను ఒంగోలు రిమ్స్‌కు తరలిస్తుండగా పద్మ మధ్యలో మృతిచెందారు. సమాచారం అందుకున్న ఎస్సై టి. శ్రీరామ్ హుటాహుటినా ఒంగోలు రిమ్స్‌కి వెళ్లారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి


మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్సై శ్రీరామ్

సింగరాయకొండ, మార్చి 29 : మండలంలోని పాతసింగరాయకొండ పంచాయతీ పరిధి జాతీయ రహదారి పక్కన రాయల్ హోటల్ సమీపంలో శుక్రవారం గుర్తు తెలియని సుమారు 45 ఏళ్ల వ్యక్తి మరణించారు. సమాచారం అందుకున్న ఎస్సై శ్రీరామ్ సంఘటనా స్థలానికి వెళ్లి మృతదేహాన్ని పరిశీలించారు. వడదెబ్బకు గురై మృతి చెంది ఉండవచ్చునని పోలీసులు భావిస్తున్నారు. అనంతరం శవపరీక్ష నిమిత్తం మృతదేహాన్ని కందుకూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు.

జిల్లా వైద్యశాలలో కిడ్నీ బాధితురాలు మృతి

మార్కాపురం రూరల్, మార్చి 29: జిల్లా వైద్యశాలలో కిడ్నీ రోగి గుర్రం పద్మావతి (50) మృతి చెందారు. ఆకస్మాత్తుగా కరెంట్ సరఫరా నిలిచి పోవడంతో వైద్య సేవలందక పద్మావతి శుక్రవారం మృతి చెందినట్లు బంధు వులు ఆరోపించారు. పట్టణంలోని కోనేటి వీధికి చెందిన పద్మావతి రోజులాగే శుక్రవారం ఆసుపత్రికి వెళ్లగా ఈ ఘటన జరిగింది. వ్యాధి తీవ్రత పెరగ డంవల్లే ఆమె మృతి చెందిందని వైద్యశాల సిబ్బంది చెప్తున్నారు.



అర్థవీడు, కంభం, బేస్తవారపేట, కొమరోలులో ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహిస్తున్న టీడీపీ నాయకులు

ఘనంగా టీడీపీ ఆవిర్భావ వేడుకలు

- బడుగు, బలహీన వర్గాల కోసం పుట్టిన పార్టీ
- జెండా ఆవిష్కరణ, ఎన్టీఆర్‌కు నివాళులర్పించిన అశోక్‌రెడ్డి

గిద్దలూరు టౌన్, మార్చి 29 : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని బడుగు బలహీన వర్గాల కో సం నందమూరి తారక రామారావు స్థాపించిన పార్టీ తెలుగుదేశం అని టీడీపీ అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో పార్టీ జెండాలను అశోక్‌రెడ్డి ఆవిష్కరించి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా అశోక్‌రెడ్డి మాట్లాడుతూ తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచ వ్యాప్తంగా తెలియచేసిన వ్యక్తి ఎన్టీ ఆర్ అన్నారు. 2 రూపాయల కిలో బియ్యం ప థకాన్ని ప్రవేశపెట్టి పేదల హృదయాల్లో నిలిచారని, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, బీసీలకు రాజ కీయంగా అవకాశాలు కల్పించిన పార్టీ తెలుగుదేశం అని కొనియాడారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నారని, ఆ దిశగానే బీసీ డిక్లరేషన్‌ను ప్రకటించి వారికి అండగా నిలిచిందన్నారు. అన్ని వర్గాల సంక్షేమమే ధ్యే యంగా సూపర్ సిక్స్ పథకాలు లబ్ధి చేకూరుస్తాయని తెలిపారు. రానున్న ఎన్నికల్లో ఎన్టీఆర్ ఆశీర్వాదంతో తెలుగుదేశం అధికారంలోకి రావడం తథ్యమ న్నారు. కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షుడు సయ్యద్ షాన్షావలి, ప్రధాన కార్యదర్శి పందీటి రజనీబాబు, మండలపార్టీ అధ్యక్షుడు మార్తాల సుబ్బారెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు బుడత మధుసూదన్‌యాదవ్, టీడీపీ నాయకులు పూనూరు జగన్‌మోహన్‌రెడ్డి, మేడం భాస్కర్‌రెడ్డి, గంగయ్యయాద వ్, జయ రామిరెడ్డి, భూపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

బేస్తవారపేట : టీడీపీ అభ్యర్థి అశోక్‌రెడ్డి ఆదేశాల మేరకు బేస్తవారపే టలో శుక్రవారం టీడీపీ 42వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు సోరెడ్డి మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్ర మంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంత రం స్వీట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో పూనూరు భూపాల్‌రెడ్డి, గుంటక నరసింహయాదవ్, దూదేకుల సైదులు, ముప్పూరి రాము, బోయిళ్ల రోషన్ బాబు, పోలిశెట్టి సుబ్రహ్మణ్యం, బీసు అరుణ్ కుమార్, కొండారెడ్డి, బైరగాని శంకర్, సున్నపు అనిత, రషీద్, సుబ్రహ్మణ్యం, కృష్ణ యాదవ్, తిగిరెడ్డి భూపా ల్‌రెడ్డి, ప్రేమానంద్, మట్టా రమేష్, రామకోటయ్య ఆదాం, అశోక్‌రెడ్డి పాల్గొ న్నారు.

కంభం : అర్థవీడు మండలం మాగుటూరు పంచాయతీలో తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. టీడీపీ మండల అధ్యక్షుడు బండ్లమూడి ఆంజనేయులు యాదవ్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం అర్థవీడు మండలం జయహో బీసీ కార్యక్రమం నిర్వహించారు. టీడీపీ నాయకులు, పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచ వ్యాప్తం చేసిన ఆద్యుడు అన్న తారక రామారావు అని, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, బీసీలకు రాజకీయంగా అవకాశాలు కల్పించిన ఎన్టీఆర్



ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న అశోక్‌రెడ్డి

స్ఫూర్తితో టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని తెలిపారు. ఆ దిశగానే బీసీ డిక్లరేషన్ ప్రక టించి బడుగు, బలహీన వర్గాల ప్రజలకు పార్టీ అండగా నిలిచిందన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీ కంభం మండల కార్యాలయంలో అధ్యక్షుడు తోట వెంకటశ్రీనివాస రావు ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా ని ర్వహించారు. టీడీపీ జెండా ఆవిష్కరణ అనంతరం ఎన్టీఆర్ చిత్రపటానికి ఘనంగా నివాళు ర్పించారు. ఎన్నికల్లో అందరూ కలిసి కట్టుగా పని చేసి నియోజకవర్గంలో అశోక్‌రెడ్డిని, రా ష్ట్రంలో చంద్రబాబును గెలిపించుకోవాలన్నారు. కార్యక్ర మంలో కంభం మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కొమరోలు : టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని పార్టీ మండల అధ్య క్షుడు బోనేని వెంకటేశ్వర్లు అన్నారు. ఎంపీటీసీ మాజీ సభ్యుడు ముత్తుముల సంజీవరెడ్డి నివాసంలో టీడీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసమే ఎన్టీఆర్ పార్టీని స్థాపించారన్నారు. ఆయన ఆశయాలు కొనసాగాలంటే డీడీపీ అధికారంలోకి రావాలన్నారు. అన్ని వర్గా లను అష్టకష్టాలు పెట్టిన ఏకైక వ్యక్తి జగన్‌రెడ్డి అన్నారు. ఎన్నికల్లో వైసీపీని శాశ్వతంగా ఇంటికి పంపించాలని సంజీవరెడ్డి కోరారు. కార్యక్రమంలో నాయ కులు బిజ్జాల తిరుమలరెడ్డి, చలిచీమల శ్రీనివాస చౌదరి, వీరశేఖర్, వెంకట్రా మిరెడ్డి, గోడి ఓబుల్‌రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి, బిజ్జం రవీంద్రారెడ్డి, ఎల్లారెడ్డి పాల్గొన్నారు.

ప్రజాగళం సభను విజయవంతం చేయండి

- మాజీ ఎమ్మెల్యే కందుల

మార్కాపురం, మార్చి 29 : టీడీపీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్య మంత్రి చంద్రబాబు ఎన్నికల శంఖారావంలో భాగంగా మార్కాపురంలో ఆది వారం నిర్వహించతలబెట్టిన ప్రజాగళం బహిరంగసభను విజయవంతం చేయాలని టీడీపీ అభ్యర్థి కందుల నారాయణరెడ్డి అన్నారు. పార్టీ కార్యాల యంలో తెలుగుదేశం ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎన్టీ ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా



ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న కందుల

కందుల మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి కార్యకర్తల బలం అధికంగా ఉందన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసమే ఎన్టీఆర్ టీడీ పీని స్థాపించారన్నారు. ఆయన ఆశయాలను చంద్రబాబు, లోకేష్ ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. చంద్రబాబు నాయకత్వానికి మద్దతు పలకడమే ఎన్టీఆ ర్‌కు ప్రజలిచ్చిన నివాళిగా పేర్కొన్నారు. కార్యక్రమంలో పోల్‌మేనేజిమెం ట్ ఇన్‌చార్జి కందుల రామిరెడ్డి, మున్సిపల్ మాజీచైర్మన్ వక్కలగడ్డ మల్లికార్జున్, ప ట్టణ అధ్యక్ష, కార్యదర్శులు షేక్ మౌలాలీ, శ్రీనివాసులు, మైనార్టీ సెల్ నాయకులు సయ్యద్ గఫార్, పఠాన్ పాల్గొన్నారు.

ఎర్రగొండపాలెం(పుల్లలచెరువు) : టీడీపీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో డాక్టరు మన్నె రవీంద్ర జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు డాక్టరు మన్నె రవీంద్ర మాట్లా డుతూ టీడీపీ పేదల పార్టీ అని, బడుగు బ లహీన వర్గాల వారికి రాజకీయ అవకాశా లను కల్పించింది టీడీ పీనే అని అన్నారు. టీడీపీ అభ్యర్థి ఎరిక్షన్ బాబును భారీ మెజా రిటీతో గెలిపిం చాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు రెం టపల్లి సుబ్బారెడ్డి, పో ట్ల గోవిందు, సత్యనా రాయణ గౌడ్, నా యకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



టీడీపీ జెండాను ఆవిష్కరిస్తున్న డాక్టర్ మన్నె



టీడీపీలో చేరిన తూర్పువీధి వైసీపీ నాయకులు

మార్కాపురంలో వైసీపీకి బీటలు

తూర్పువీధి, దొడ్డా బజారులలో భారీగా టీడీపీలో చేరికలు

మార్కాపురం, మార్చి 29: మార్కాపురంలో వైసీపీకి బీటలు పడ్డాయి. ఐదే ళ్లపాటు వైసీపీకి అన్నీ తాముగా ఉన్న రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ఆపార్టీ నాయకులు టీడీపీలో చేరారు. టీడీపీ అభ్యర్థి కందుల నారాయణరెడ్డి శుక్రవారం రాత్రి బంగారమ్మ గుడి వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారికి కండువాలను కప్పి ఆహ్వానించారు. తూర్పువీధికి చెందిన గుంటక వెంకటేశ్వ రరెడ్డి, దగ్గుల శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో గాయం వెంకట నారాయణరెడ్డి, గుం టక చెన్నారెడ్డి, ఏరువ రామిరెడ్డి, బత్తుల శివారెడ్డి, సానికొమ్ము సత్యనారాయ ణరెడ్డి, గుంటక పెద్ద అచ్చిరెడ్డి, బద్దిగం కాశిరెడ్డి తదితరులు 30 మంది తూ ర్పువీధికి చెందిన నాయకులు టీడీపీలో చేరారు. దగ్గుల శ్రీనివాసరెడ్డి, శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని బోడపాడుకు చెందిన సుమారు 100 కుటుం బాలు టీడీపీలో చేరాయి. పట్టణంలోని దొడ్డా బజారుకు చెందిన సుమారు 400 మంది వైసీపీ నాయకులు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. కార్యక్రమాలలో టీడీపీ పోల్‌మేనేజిమెంట్ ఇన్‌చార్జి కందుల రామిరెడ్డి, టీడీపీ వాణిజ్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జున్, జిల్లా ప్రధాన కార్య దర్శి తాళ్లపల్లి సత్యనారాయణ, పార్టీనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీ నుంచి 30 కుటుంబాలు టీడీపీలో చేరిక

తర్లుపాడు : మండలంలోని కలుజువ్వలపాడు పంచాయతీ ఓబాయప ల్లెలో వైసీపీకి చెందిన 30 కుటుంబాలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నాయి. వీరికి కందుల నారాయణరెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో యక్కంటి వెంకటేశ్వరరెడ్డి, యక్కంటి శ్రీనివాసులరెడ్డి, వెన్నా వెంకటరెడ్డి, నల్లబోతుల రామకృష్ణారెడ్డి, టి.వెంకట సుబ్బారెడ్డి, య క్కంటి లక్ష్మీరెడ్డి, గంటా వెంకటేశ్వరరెడ్డి, ముక్కు నారాయణరెడ్డి, వెన్నా శ్రీని వాసులరెడ్డి, జె.సుబ్బారెడ్డి, టి.వెంకటరెడ్డి, సురవరపు ఆదిరెడ్డి, రామిరెడ్డి, ఎస్. తిరుపతయ్య, ఎం.గురవయ్య, యక్కంటి ఆంజనేయరెడ్డి, రాచకొండ ఏడుకొం డలు, చిన్నబోయిన తిరుపతయ్యలు వైసీపీ నుంచి టీడీపీలో చేరారు. ఈ సం దర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లో టీడీపీ గెలుపునకు ప్రతి ఒక్కరూ శాయశక్తులా కృషి చేయాలన్నారు. టీడీపీ ప్రభుత్వం ఏర్పాటు కాగానే వెలిగొండను పూర్తి చేయించి సాగు, తాగు నీరు అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మార్కాపురాన్ని జిల్లా కూడా చేస్తామన్నారు. కార్య క్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఉడుముల చిన్నపురెడ్డి, మాగుంట శ్రీని వాసులరెడ్డి కుటుంబ సభ్యులు సురేష్ రెడ్డి, మాజీ సర్పంచ్ యక్కంటి సుబ్బా రెడ్డి, నంబుల లక్ష్మయ్య నాలి బాలయ్య మాజీ ఎంపీపీ పి.ఏసుదాసు, మందా వెంకటరెడ్డి, కాశీరెడ్డి, టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో గుడ్‌ఫ్రైడే

మార్కాపురం వన్‌టౌన్, మార్చి 29: గుడ్ ఫ్రైడే పర్వదినాన్ని క్రైస్తవులు శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఎస్ఎస్ నగర్‌లోని తెలుగు బాప్టిస్టు టౌన్ చర్చిలో పాస్టర్లు శిలవపై ఏసు పలికిన ఏడు మాటలు తెలిపి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. క్రైస్తవ భక్తి గీతాలను ఆలపించారు. పట్టణంలోని లూథరన్ చర్చి, తెలుగు బాప్టిస్టు నగర చర్చి, ఆర్సీఎం చర్చి తదితర చర్చిల లో గుడ్ ఫ్రైడేని నిర్వహించారు.

పొదిలి : గుడ్‌ఫ్రైడేని క్రిస్టియన్లు ఘనంగా నిర్వహించారు. శిలువ మోస్తూ ప్రదర్శన నిర్వహించారు. బాప్టిస్ట్ చర్చి నుంచి ఆర్టీసీ డిపో, విశ్వనాథపురం మీదుగా మార్కాపురం అడ్డరోడ్డు వరకు ప్రదర్శనచేశారు.

ఉచిత మజ్జిగ పంపిణీ

తర్లుపాడు : స్థానిక ఎస్‌వీకేపీ కళాశాల రోడ్డులో గుడ్ ఫ్రైడే పురస్కరించు కుని ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వ హించాచు. యూత్ అధ్యక్షుడు వినుకొండ రాజేష్, భరత్ కుమార్, సాల్మన్, ప్రశాంత్ కుమార్, సూర్య పాల్గొన్నారు.

త్రిపురాంతకం : మండలంలోని పలు గ్రామాలలో గుడ్‌ఫ్రైడేని భక్తితో నిర్వ హించారు. ఈసందర్భంగా శిలువను మోశారు. ప్రజల పాపాలను రక్షించేం దుకు క్రీస్తు లోకానికి వచ్చారని తెలిపారు. చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వ హించారు. ఆర్సీఎం, లూథరన్, బేతేల్, హెబ్రోను, షారోను, బాప్టిస్టు, బిలీవర్స్ చర్చిలలో వేడుకలు నిర్వహించారు.

అవోపా అధ్యక్షుడిగా లక్ష్మణరావు

మార్కాపురం వన్‌టౌన్, మార్చి 29: దాచపూడి పుల్లయ్య భవన్‌లో అవోపా నూతన కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. అవోపా అధ్యక్షుడిగా చీదెళ్ల లక్ష్మ ణరావు, కార్యదర్శిగా జీవీ సుబ్రహ్మణ్యం, కోశాధికారిగా కోటి మోహన్, ఆర్గనై జింగ్ కార్యదర్శిగా సుబ్బారావులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ అవోపా ఆధ్వర్యంలో చేస్తున్న సేవా కార్యక్రమాలు మరింత విస్తరిస్తామన్నారు.

ఆర్టీసీ ఉద్యోగుల రెండో రోజు నిరసన

పొదిలి, మార్చి 29 : ఆర్టీసీ డిపోలో సూపర్‌వైజర్లు, ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని రెండో రోజు శుక్రవారం బస్టాండ్ ఆవరణలో ఎంప్లా యీస్ యూనియన్ నాయకులు ఏ దివాకర్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం కొనసాగింది. రాష్ట్ర కార్యవర్గ కమిటీ సభ్యుడు కొండలరావు మాట్లాడుతూ డి పోలో నెలకొన్న సమస్యలను త్వరితగతిన ఉద్యోగుల పరిష్కరించి వారికి ఇ బ్బందులు లేకుండా చూడాలన్నారు. డిపో అసిస్టెంట్ కార్యదర్శి బాషా, ది వాకర్ మాట్లాడుతూ డ్యూటీ చార్టులు త్వరగా వేయాలని, కార్మికుల వార్షిక ఇంక్రిమెంట్లను యూనియన్‌లకు అతీతంగా సకాలంలో ఇవ్వాలన్నారు. ఓడీల ను సీనియారిటీ ప్రాతిపదికన నియమించాలని, కక్షసాధింపు చర్యలను మా నుకోవాలని డిమాండ్ చేశారు. డిపో ప్రెసిడెంట్ బాజీ మాట్లాడుతూ గ్యారేజీ లో మంచినీటి సౌకర్యం కల్పించి, యూనియన్‌లకు అతీతంగా లీవ్‌పొజిషన్ ను కల్పించాలని కోరారు. కార్యదర్శి ఓబులేసు మాట్లాడుతూ రాత్రి సమయం లో డ్యూటీలకు వచ్చే వారికి విశ్రాంతి వసతి కల్పించాలన్నారు.

47 మద్యం బాటిళ్లు పట్టివేత

పొదిలి, మార్చి 29 : మద్యంను అక్రమంగా తరలిస్తున్న వ్యక్తి నుంచి 47 బాటిళ్లను పోలీసులు శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మర్రిపూడి క్రాస్‌రోడ్ సమీపంలో దాడులు నిర్వహించామ న్నారు. గుండ్లసముద్రం గ్రామానికి చెందిన ఏలూరి నాగేశ్వరరావు అనే వ్యక్తి 47 క్వార్టర్ బాటిళ్లను అక్రమంగా తరలిస్తుండగా స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ కోటయ్య తెలిపారు. నాగేశ్వరరావుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నట్లు ఎస్ఐ తెలిపారు.

10 గంటలకు హోటళ్లు మూసివేయాలి

పొదిలి, మార్చి 29 : రాత్రి 10 గంటలకు హోటళ్లు, రెస్టారెంట్లు మూసివే యాలని ఎస్ఐ కోటయ్య తెలిపారు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో హో టళ్లు, రెస్టారెంట్ల యజమానులకు, ప్రభుత్వ వైన్‌షాపులో పనిచేసే సూపర్‌వై జర్లకు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్పీ ఆదేశాల ప్ర కారం హోటళ్లు, రెస్టారెంట్ల యజమానులు రాత్రి 10గంటలకు మూసివేయ డంతోపాటు తప్పనిసరిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ని బంధనలు పాటించకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ మ ద్యం దుకాణాల నుంచి పరిమితికి మించి తీసుకెళ్తే అరెస్టు చేస్తామని ఎస్ఐ తెలిపారు. హోటళ్లు, రెస్టారెంట్లు, వైన్‌షాపుల సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు

పుల్లలచెరువు,మార్చి 29: ఎర్రగొండపాలెం పట్టణంలో ముస్లిం యూత్ సొసైటి ఆధ్వర్యంలో ఉచిత మంచినీటి చలివేంద్రం ప్రారంభం ప్రారంభిం చారు. శుక్రవారం షేక్ ఇస్మాయిల్ ఆధ్వర్యంలో ఉచిత మంచినీటి చలివేం ద్రంను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మౌలానా హిదయతూల్లా , మౌలానా మహమ్మద్ హుస్సేన్, మౌలానా పాల్గొన్నారు.

జిల్లా వైద్యశాలలో కిడ్నీ బాధితురాలు మృతి

మార్కాపురం రూరల్, మార్చి 29: జిల్లా వైద్యశాలలో కిడ్నీ రోగి గుర్రం పద్మావతి (50) మృతి చెందారు. అకస్మాత్తుగా కరెంట్ సరఫరా నిలిచి పోవడంతో వైద్య సేవలందక పద్మావతి శుక్రవారం మృతి చెందినట్లు బంధు వులు ఆరోపించారు. పట్టణంలోని కోనేటి వీధికి చెందిన పద్మావతి రోజులాగే శుక్రవారం ఆసుపత్రికి వెళ్లగా ఈ ఘటన జరిగింది. వ్యాధి తీవ్రత పెరగ డంవల్లే ఆమె మృతి చెందిందని వైద్యశాల సిబ్బంది చెప్తున్నారు.

వైభవంగా ఉగ్ర నరసింహస్వామి తిరునాళ్ల

త్రిపురాంతకం, మార్చి 29: మండలంలోని గుట్లఉమ్మడివరంలో వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత ఉగ్ర నరసింహ స్వామి తిరునాళ్ల శుక్రవారం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. ఈసందర్భంగా వేదపండితులు వడ్లమాను ఆత్మానందకుమార్, అవంచ శివకుమార్ అవధాని ఆధ్వర్యంలో గణపతిపూజ, పుణ్యాహవచనం, అఖండ దీపారాధన, కలశ స్థాపన, స్వామివారికి అభిషేకం, సుదర్శన హోమం, లక్ష్మీగణపతి హోమం, వాస్తుహోమం, రుద్రహోమం, పూర్ణాహుతి, నైవేద్యం, హారతి నిర్వహిం చారు. తిరునాళ్ల సందర్భంగా శనివారం స్వామి అమ్మవార్లకు లక్ష కుంకుమార్చన, విష్ణుసహస్రనామ పారాయణం, సామూహిక కల్యాణం, మహామంగళ హారతి, ఆశీ ర్వచనం, తీర్థప్రసాదములు నిర్వహిస్తామని ఆలయ కమిటీ తెలిపింది. ఈసంద ర్భంగా భక్తులకు మధ్యాహ్నం అన్న సంతర్పణ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

నేడు వీరబ్రహ్మేంద్ర స్వామి విగ్రహ ప్రతిష్ఠ

పెద్ద దోర్నాల, మార్చి 29 : మండలంలోని కడపరాజుపల్లె గ్రామంలో శ్రీ పోతు లూరి వీర బ్రహ్మేంద్రస్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ వేడుకలు శనివారం నిర్వ హించనున్నట్లు శుక్రవారం ఆలయ కమిటీ తెలిపింది. నూతనంగా నిర్మించిన ఆల యంలో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి, నాగదేవత, సిద్ధయ్య విగ్రహాలను ప్రతిష్ఠించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

శ్రీ పట్టాభి సీతారామ చంద్రస్వామి విగ్రహ ప్రతిష్ఠ

పెద్ద దోర్నాల, మార్చి 29: మండలంలోని ఐనముక్కల గ్రామం కొండారెడ్డి కాల నీలో నిర్మించిన నూతన దేవాలయంలో శ్రీమత్ గణపతి సహిత సీతా లక్ష్మణ హ నుమ సమేత శ్రీ పట్టాభి రామచంద్రస్వామి, జీవధ్వజ, శిఖర కలశ విగ్ర ప్రతిష్ఠ మ హోత్సవం రెండు రోజులుగా నిర్వహిస్తున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్ఠా పకులు ఓరుగంటి సీతారామశర్మ పర్యవేక్షణలో వేద పండితులు శుక్రవారం ఆది త్యాధి నవగ్రహారాధన, వాస్తు దేవతారాధన, సహస్ర నామపూజలను నిర్వహిం చారు. మరో రెండు రోజులు ప్రత్యేక పూజలు అనంతరం ఏప్రిల్ 1వ తేదీ సోమ వారం జరిగే స్వామివార్ల విగ్రహ ప్రతిష్ఠ వేడుకల్లో అధికసంఖ్యల్లో భక్తులు పాల్గొని తిలకించాలని కమిటీ సభ్యులు కోరారు.


వేతనాలను చెల్లించాలి

గిద్దలూరు, మార్చి 29 : మసీద్‌లలో పని చేసే ఇమామ్, మౌజన్‌లకు వెంటనే బకాయి పడిన వేతనాలను చెల్లించాలని ముస్లిం మైనారిటీ అభివృద్ధి సంక్షేమ సంఘం అధ్యక్షుడు గుడిసె మహబూబ్ బాషా ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. బి లాల్ మసీద్ ఆవరణలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇమామ్, మౌజన్‌లకు 6 నెలల నుంచి వేతనాలు అందకపోవడంతో వారి కుటుంబాలు ఇబ్బం దులకు గురవుతున్నాయని, రంజాన్ పండుగలోనైనా బకాయిలను మంజూరు చేయాలని కోరారు. ఐదేళ్ల పాలనలో వైసీపీ కొత్తగా ఇమామ్, మౌజన్ పోస్టులను మంజూరు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ అభివృద్ధి సంక్షేమ సంఘం ప్రతినిధులు షేక్ మహబూబ్ హుస్సేన్, షేక్ మహ మ్మద్ ఆరిఫ్, షేక్ చాంద్ బాషా, షేక్ ఖాశిం పాల్గొన్నారు.

టీడీపీతోనే గ్రామాల అభివృద్ధి

పీసీపల్లి, మార్చి29 : అన్ని రంగాల్లో గ్రామాలు అభివృద్ధి చెందాలంటే టీడీపీ అధి కారంలో ఉంటేనే సాధ్యమని ఆపార్టీ నాయకులు అన్నారు. టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని వరిమడుగు గ్రామంలో శుక్రవారం రాత్రి టీడీపీ నాయకులు బాబు ష్యూరిటీ-భవిష్యతుకు గ్యారెంటీ కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి సూపర్‌సిక్స్ కరపత్రాలను ప్రజలకు అంద జేశారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని అన్నారు. సూపర్‌సిక్స్ పథకాలతో అన్నివర్గాల ప్రజలు ఆర్థికంగా వృద్ధి చెందుతారని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో మోతుకూరి శ్రీను, ముసలయ్య, నరసింహ, నరసింహారావు, అంకి రెడ్డి, జోసెఫ్, నాగేంద్రబాబు, సత్తిరెడ్డి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

ఎంపీ మాగుంటకు తాళ్లూరు తమ్ముళ్ల శుభాకాంక్షలు



మాగుంటకు శుభాకాంక్షలు చెప్తున్న తమ్ముళ్లు

తాళ్లూరు, మార్చి 23 : ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీని వాసులరెడ్డిని టీడీపీ అధిష్ఠానం టీడీపీ తరుపున ఎంపీ అభ్య ర్థిగా నియమించటంతో తాళ్లూ రుమండల టీడీపీ తమ్ముళ్లు శుక్రవారం మాగుంటను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మాగుంటను కలిసిన వారిలో మండల టీడీపీ అధ్యక్షులు బి.ఓబుల్‌రెడ్డి, ఒంగోలు పార్లమెంట్ టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి మానం రమేష్ బాబు, రాష్ట్ర తెలుగుయువత కార్యదర్శి గొల్లపూడి వేణుబాబు, టీడీపీ క్లస్టర్ ఇన్‌చా ర్జులు రాచకొండ వెంకట్రావు, కైపు నాగార్జునరెడ్డి, చాట్ల డానియేల్, ఉపసర్పంచ్ యత్తపు కాశిరెడ్డి, తదితరులు ఉన్నారు.

అభివృద్ధి కావాలంటే అశోక్‌రెడ్డికి ఓటు వేయండి



ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న పుష్పలీల..



వైసీపీని వీడి టీడీపీలో చేరినవారితో అశోక్‌రెడ్డి

ఇంటింటి ప్రచారంలో అశోక్‌రెడ్డి భార్య పుష్పలీల

గిద్దలూరు టౌన్, మార్చి 29 : గిద్దలూరు పట్టణాభివృద్ధి కోసం టీడీపీ అభ్యర్థి ముత్తు ముల అశోక్‌రెడ్డికి ఓటు వేయాలని ఆయన భార్య ముత్తుముల పుష్పలీల అన్నారు. శుక్ర వారం టీడీపీ అభ్యర్థి అశోక్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఆయన భార్య పుష్పలీల నల్లబండ బజారులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తొలుత కనకదుర్గమ్మ దేవాలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం నల్లబండ బజారు లో ఇంటింటికీ వెళ్లి టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఉమ్మడి అభ్యర్థి అశోక్‌రెడ్డిని సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశా రు. అశోక్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో గిద్ద లూరు పట్టణానికి గుండ్లమోటు నుంచి మం చి నీటి వసతిని పట్టణ ప్రజలకు కల్పించారని, ఆ ఫలితంగానే నీటి సమస్య లేకుండా ఉం దన్నారు. మారుమూల వీధులకు సైతం సి మెంట్ రోడ్లు, కాలువలు కల్పించారని ఓటర్లకు తెలియచేశారు. తెలుగుదేశం అధికారంలోకి రాగానే సూపర్‌సిక్స్ పథకాలను ప్రజలకు అం దిస్తారన్నారు. తమ కుటుంబం స్థానికంగానే ప్రజలకు అందుబాటులో ఉంటుందని, ఏ సమస్య వచ్చినా పరిష్కరించేందుకు కృషి చే స్తామన్నారు. అశోక్‌రెడ్డి గెలుపుతో గిద్దలూరు మరింత అభివృద్ధి చెందుతుందని ఆమె ఓట ర్లకు తెలిపారు. ప్రచారంలో టీడీపీ నాయ కులు చింతలపూరి బాలరాజు, షేక్ మహబూ బ్ బాషా, షేక్ పెద్దమస్తాన్, బొంతా లక్ష్మీదేవి, గోపారపు గోపాల్‌రెడ్డి, పిడతల రవితేజ, ప ట్టణ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ షహన్షావలి, కౌన్సిలర్ పాలుగుళ్ల శ్రీదేవి, టీడీపీ నాయకులు బిల్లా రమేష్‌యాదవ్, షేక్ అహమ్మద్‌బాషా, దుత్తా బాలీశ్వరయ్య, నిమ్మకాయల శేఖర్, చిన్నశ్రీనివాసరెడ్డి ఉన్నారు.

మహిళా సంక్షేమం టీడీపీతోనే సాధ్యం : అశోక్‌రెడ్డి

రాచర్ల వైస్ ఎంపీపీ సుజాతతో సహా 150 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరిక

రాచర్ల మండల వైస్ ఎంపీపీ ఈదుల సు జాత వైసీపీని వీడి 150 కుటుంబాలతో కలిసి శుక్రవారం టీడీపీ కార్యాలయంలో తెలుగుదే శం పార్టీలో చేరారు. వీరందరికీ టీడీపీ అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అశోక్‌రెడ్డి మాట్లాడుతూ మ హిళలకు చంద్రబాబు హయాంలో డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసి ఆర్థికంగా బలో పేతం చేయడానికి కృషి చేశారన్నారు. మహిళ లకు విద్యావకాశాలు తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమైందన్నారు. మహిళలకు ఎన్టీఆర్ ఆస్తిలో సమాన హక్కు కల్పించారని గుర్తు చేశారు. పార్టీలో చేరిన వైస్ ఎంపీపీ సుజాత మాట్లాడుతూ టీడీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీలో చేరడం అదృష్టంగా భావి స్తున్నట్లు తెలిపారు. టీడీపీ అభ్యర్థి ముత్తు ముల అశోక్‌రెడ్డి గెలుపు కోసం తామంతా కృషి చేస్తామన్నారు. వైసీపీని వీడి టీడీపీలో చేరిన వారిలో గోలం పోలురాజుయాదవ్, జి ల్లెల్ల బాలవెంకటరెడ్డి, నర్సిరెడ్డి, దొనపాటి వెంకటనారాయణరెడ్డి, మాజీ సొసైటీ మెంబర్ ఈదుల రంగస్వామిరెడ్డి, ఈదుల హరిరంగా రెడ్డి, కొత్తకోట రాజశేఖర్, కటారు రాజశేఖర్, కొత్తకోట పెద్దిరాజు, ముత్యాల శేషారెడ్డి, కొం డా సుబ్బారెడ్డి, దొనపాటి శ్రీరామిరెడ్డి, తదిత రులు చేరగా కార్యక్రమంలో రాచర్ల టీడీపీ రెడ్డి కాశిరెడ్డి, భూపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

టీడీపీ అభ్యర్థి ఎరిక్షన్‌బాబు

ఎర్రగొండపాలెం(పుల్లలచెరువు), మార్చి 29 : టీడీపీని అధికారంలోకి తీసుకొచ్చేందు కు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని టీడీపీ అభ్యర్థి గుడూరి ఎరిక్షన్‌బాబు అన్నారు. శుక్రవారం పట్టణంలోని టీడీపీ కార్యాలయం లో బాబు షూరిటీ.. భవిష్యత్‌కు గ్యారెంటీ, ఎ న్నికల ప్రణాళికలపై బూత్ కన్వీనర్లతో క్లస్టర్ సమావేశం నిర్వహించారు. అనంతరం గంజి వారిపల్లె పంచాయతీ పరిధిలోని గిరిజన గూడెంలలో ఎరిక్షన్‌బాబు పర్యటించారు. గిరి జనులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తె లుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ గిరిజనులను వైసీపీ ప్రభుత్వం గాలికి వదిలేసిందని అన్నారు. టీడీపీ ప్రభుత్వ హయంలో గిరిజనుల అభివృద్ధికి ప్రత్యేక పంచాయతీలను ఏర్పాటు చేసి తోడ్పాటు అం దించిందని గుర్తు చేశారు. బూత్ కన్వీనర్లు ఓ టర్ల జాబితాపై అప్రమత్తంగా ఉండాలని గూడూరి సూచించారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో గిరిజన గూడెంలు అభివృద్ధికి నోచుకోలేదని ఆందోళన వ్యక్తం చేశారు. నియో జకవర్గంలో ఏ గ్రామం చూసిన సీసీ రోడ్లు,



చెన్నుపల్లిలో గిరిజనులతో మాట్లాడుతూన్న ఎరిక్షన్‌బాబు

డ్రేనేజీలు లేక గ్రామాల్లో మురుగు రోడ్లపైకి వ స్తుందన్నారు. వైసీపీ నాయకులు అవినీతికి అడ్డుఅదుపులేకుండా పోయిందన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచితంగా మూడు గ్యాస్ సిలిండ ర్లు, నెలకు 18 నుంచి 60 ఏళ్ల లోపు మహిళ కు రూ.1500 సాయం, రైతులకు ఏడాదికి 20 వేల పెట్టుబడి సాయం, నిరుద్యోగులకు నెలకు రూ.3వేల భృతి అందజేస్తారని అన్నారు. వై సీపీ చేసి అక్రమలపై టీడీపీ అధికారంలోకి వ చ్చాక వడ్డీతో సహా వైసీపీకి చెల్లిస్తామని అన్నారు. ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో మంత్రి వున్న నియోజకవర్గంలో రోడ్లు అధ్వా నంగా ఉన్నాయని టీడీపీ అధికారంలో వున్న ప్పుడు వేసిన రోడ్లు తప్ప ఎక్కడా మట్టి కూడా పోయలేదన్నారు. ఎన్నికల్లో సైకిల్‌కు ఓటేసి గెలిపించాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు చేకూరి సుబ్బయ్య, మాజీ ఎంపీపీ మంత్రునాయక్, చేవుల అంజ య్య, సత్యనారాయణ గౌడ్, కామేపల్లి వెంకటే శ్వర్లు, మహేష్ నాయుడు చిట్యాల వెంగళరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



గొట్టిపాటి లక్ష్మిని కలసి అభినందిస్తున్న పోలవరం టీడీపీ నాయకులు

టీడీపీ అభ్యర్థి లక్ష్మిని కలిసిన నేతలు

ముండ్లమూరు, మార్చి 29 : దర్శి నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మిని టీడీపీ అధిష్ఠానం శుక్రవారం ప్రకటించటంతో మండలంలోని పోలవరం గ్రామానికి చెందిన టీడీపీ యువత నరసరావుపేట వెళ్ళి శుభాకాంక్షలు తెలిపారు. ఆమె పేరు పేరున పలుకరించి తన గెలుపునకు మీరంతా సహకరించాలని కోరారు. అనంతరం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పరుచూరి కృష్ణ, కొర్రపాటి బుచ్చిబాబు, రావెళ్ళ శ్రీనివాసరావు, అంజయ్య, సుమన్, మంగయ్య, కొర్రపాటి శ్రీనివాసరావు, పీ హనుమంతరావు, పీ రమేష్, వినయ్, ప్రవీణ్, పూర్ణ, అవినాష్ లక్ష్మిని కలిసి అభినందించిన వారిలో ఉన్నారు.

పసుపుగల్లు, మారెళ్ళలో సంబరాలు

దర్శి టీడీపీ అభ్యర్థిగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మిని ప్రకటించటంతో మండలంలోని పసుపుగల్లు, మారెళ్ళ గ్రామాలకు చెందిన టీడీపీ నాయకులు, యువత, బాణ సంచా, టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఇందూరి పిచ్చిరెడ్డి, చింతల రాజారెడ్డి, కందుగుల నరసింహారెడ్డి, గూడాల సాంబశివారెడ్డి, శివ శంకర్‌రెడ్డి, నాగార్జునతో పాటు పలువురు ఉన్నారు.



సూపర్‌సిక్స్ పథకాలపై అవగాహన కల్పిస్తున్న టీడీపీ శ్రేణులు

వైసీపీ పాలనలో విధ్వంసం తప్ప అభివృద్ధి శూన్యం

పామూరు, మార్చి 29 : రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి దోపిడీ, విధ్వంసంతో రాజ్యమేలుతూ రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేశారని టీడీపీ మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు అన్నారు. ఉగ్ర ఆదేశాలతో పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద నుంచి కనిగిరి రోడ్ మలుపు వరకు బాబుష్యూరిటీ - భవిషత్తుకు గ్యారెంటీ, సూపర్‌సిక్స్ పథకాలపై జనసేనతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో వైసీపీ ప్రజాకంటక పాలనను అంతమొందించి టీడీపీ కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ ఎన్నికల కమిటీ చైర్మన్ డీవీ మనోహర్, పట్టణ గౌరవ అధ్యక్షులు షేక్ ఖాజారహంతుల్లా, జిల్లా కమిటీ సభ్యులతో పాటు జనసేన నాయకులు దరిశి ఏడుకొండలు, గుత్తి మహి, గోస్బు సునీల్, తెలుగు మహిళలు ఎం రమాదేవి, బేగం పాల్గొన్నారు.



డాక్టర్ ఉగ్ర సమక్షంలో టీడీపీలో చేరిన కాపుసంఘం అధ్యక్షుడు డాక్టర్ ఆర్. రామయ్యనాయుడు

టీడీపీలో చేరిన కాపుసంఘం నేత

కనిగిరి, మార్చి 29: కనిగిరి నియోజకవర్గ కాపుసంఘం అధ్యక్షుడు డాక్టర్ ఆర్. రామయ్యనాయుడు శుక్రవారం టీడీపీలో చేరారు. కనిగిరి అభ్యర్థి డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి సమక్షంలో వైసీపీని వీడి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉగ్ర మాట్లాడుతూ కాపులకు అండగా ఉంటామని, వారికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ సందర్భంగా కాపుసంఘం అధ్యక్షుడు రామయ్యనాయుడు మాట్లాడుతూ వచ్చే నెల 5న నియోజకవర్గంలోని ఆరు మండలాల్లోని కాపుకుటుంబాలు అందరూ టీడీపీలో చేరేందుకు సన్నాహక కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో జనసేన, బీజేపీ ,టీడీపీ కూటమి అభ్యర్థి గెలుపునకు కృషి చేస్తామన్నారు.పార్టీలో చేరిన వారిలో బేదంశెట్టి వీరయ్యనాయుడు, ముండ్లమూరి మాలకొండయ్య, రావిళ్ళ కోటేశ్వరరావు, నామా పుల్లయ్య, పసుపులేటి సుబ్బారావు, శ్రీకరం మాలకొండయ్య, ముండ్లమూరి అజయ్‌లతో పాటు మరికొంతమంది టీడీపీలో చేరారు.



దొనకొండ ఆర్సీఎం చర్చిలో శిలువ మోస్తున్న ఫాదర్ థామస్

భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే వేడుకలు

దొనకొండ, మార్చి 29 : మండలంలోని అన్ని చర్చిల్లో గుడ్ ఫ్రైడే వేడుకలను క్రైస్తవులు శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దొనకొండలోని ఆర్సీఎం చర్చిలో రెవరండ్ ఫాదర్ గుడిపల్లి థామస్, ఏబీఎం చర్చిలో రెవరండ్ పాస్టర్ డి ప్రభుదాస్, సీఎస్ఐ చర్చిలో రెవరండ్ పాస్టర్ కిశోర్, లూథరన్ చర్చిలో రెవరండ్ పాస్టర్ జాకోబ్, క్రీస్తు సంఘం చర్చిలో రెవరండ్ పాస్టర్ జె. జయరావులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి గుడ్‌ఫ్రైడే ప్రాముఖ్యతను, యేసుక్రీస్తు శిలువపై పలికిన ప్రాముఖ్యమైన ఏడు మాటలను ప్రజలకు క్లుప్తంగా వివరించారు. ఆర్సీఎం చర్చి ఆవరణలో యేసుక్రీస్తు పడిన కష్టాలను శిలువ మోస్తూ స్లీవ మార్గం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికసంఖ్యలో క్రైస్తవులు పాల్గొని ప్రార్థనలు చేశారు.

దర్శిలో

దర్శి : మండలంలో క్రైస్తవులు గుడ్‌ఫ్రైడే వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు శిలువను మోస్తూ ఊరేగింపు చేశారు. అంతకుముందు చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

ప్రతి ఒక్కరూ శాంతి,సేవా మార్గంలోనే నడవాలి..!

కనిగిరి : ప్రతి ఒక్కరూ శాంతి,సేవా మార్గంలోనే నడవాలని కనిగిరి దుర్గం బాప్టిస్ట్ చర్చి ఫాదర్ డాక్టర్ ప్రభుమనోహర్‌దాస్ అన్నారు. గుడ్‌ఫ్రైడేను పురస్కరించుకుని శుక్రవారం యేసు మోసిన శిలువను ధరించి పట్టణంలో క్రిస్టియన్లు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు, పాస్టర్లు పాల్గొన్నారు.

దర్శి టీడీపీ అభ్యర్థిగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మార్చి 29 : దర్శి అసెంబ్లీ టీడీపీ అభ్యర్థిగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మిని తెలుగుదేశం పార్టీ అధిష్ఠానం ఖరారు చేసింది. ఆమె ప్రస్తుతం వైద్య వృత్తిలో కొనసాగుతున్నారు. ఆమె కుటుంబానికి సుదీర్ఘ రాజకీయ చరిత్ర ఉంది. దివంగత మాజీ ఎమ్మెల్యే గొట్టిపాటి నర్సయ్య కుమార్తె, దివంగత మాజీ మంత్రి గొట్టిపాటి హనుమంతరావు మనవరాలు. ఆమెను నర్సరావుపేట నియోజకవర్గంలోని యలమందల గ్రామానికి చెందిన డాక్టర్ కడియాల లలితకుమార్‌తో వివాహం జరిగింది. ఆమె మామ కడియాల వెంకటేశ్వరరావు కూడా ప్రముఖ వైద్య నిపుణులు. నర్సరావుపేటలో వారు ఆసుపత్రి నిర్వహిస్తున్నారు. టీడీపీ ఆవిర్భావం నుంచి వారు ఆ పార్టీలోనే ఉన్నారు. గొట్టిపాటి లక్ష్మి చిన్నమామ గొట్టిపాటి రమేష్ దివంగత మాజీ మంత్రి డాక్టర్ కోడెల శివప్రసాద్ ప్రధాన అనుచరుడు. ఆయన పలుదఫాలు నర్సరావుపేట ఏఎంసీ చైర్మెన్ పదవులు నిర్వహించారు. గొట్టిపాటి లక్ష్మి కుటుంబం ఇరువైపుల సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న నేపథ్యంలో టీడీపీ అధినేత చంద్రబాబు ఆమె అభ్యర్థిత్వాన్ని ఖరారు చేశారు.

దర్శి అసెంబ్లీకి ప్రప్రథమంగా పోటీ చేస్తున్న మహిళా అభ్యర్థి

దర్శి అసెంబ్లీకి ప్రథమ మహిళా అభ్యర్థిగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పోటీ చేస్తున్నారు. తెలుగుదేశం పార్టీ ఆమెను దర్శి అసెంబ్లీ అభ్యర్థిగా ఖరారు చేసింది. 1952 నుంచి ఇప్పటి వరకు దర్శి అసెంబ్లీ బరిలో దిగిన అభ్యర్థులందరూ పురుషులే. ఈ సారి ప్రప్రథమంగా తెలుగుదేశం పార్టీ నుంచి మహిళా అభ్యర్థిగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మికి అవకాశం లభించింది. టీడీపీ ఆమె అభ్యర్థిత్వాన్ని ప్రకటించటంతో దర్శిలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేశారు. ఆమె తాత గొట్టిపాటి హనుమంతరావు రాష్ట్రమంత్రిగా పనిచేయటంతో పాటు దర్శి నియోజకవర్గంతో ఎంతో అనుబంధం ఉంది. 1997లో జరిగిన ఉప ఎన్నికల్లో అప్పటి టీడీపీ అభ్యర్థి నారపుశెట్టి పాపారావు విజయం కోసం రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రిగా ఉన్న గొట్టిపాటి హనుమంతరావు ఎంతో కృషి చేశారు. ఎన్నికలు పూర్తయ్యే వరకు దర్శిలోనే మకాం వేసి పాపారావు విజయంలో కీలకపాత్ర పోషించారు. అదేవిధంగా ఆమె తండ్రి , మాజీ ఎమ్మెల్యే నర్సయ్యకు కూడా దర్శి నియోజకవర్గంతో ఎంతో అనుబంధం ఉంది. గతంలో ఉన్న మార్టూరు నియోజకవర్గంలో ముండ్లమూరు మండలంలోని పలు గ్రామాలు ఉన్నాయి. అదే విధంగా పాత అద్దంకి నియోజకవర్గంలో తాళ్ళూరు మండలంలోని పలు గ్రామాలు ఉన్నాయి. ప్రస్తుత అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవి కుమార్ డాక్టర్ లక్ష్మికి బాబాయి అవుతారు. ఈ విషయాలను పరిగణనలోకి తీసుకొని టీడీపీ ఆమెను అభ్యర్థిగా ఖరారు చేసింది.

గొట్టిపాటి లక్ష్మీ బయోడేటా

పేరు : డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి,
భర్త పేరు : డాక్టర్ లలితసాగర్,
పుట్టినతేది : 11-05-1987,
విద్యార్హతలు : ఎంఎస్, ఓబీజీవై(ఎస్ డీయూ మెడికల్ కాలేజీ, కర్నాటక)
కుటుంబ నేపథ్యం : దివంగత మాజీ ఎమ్మెల్యే గొట్టిపాటి నర్సయ్య కుమార్తె, దివంగత మాజీ మంత్రి గొట్టిపాటి హనుమంతరావు మనమరాలు, నర్సరావుపేట నియోజకవర్గంలోని యలమందల గ్రామానికి చెందిన డాక్టర్ కడియాల లలితసాగర్‌తో వివాహం జరిగింది. ఆమె మామ కడియాల వెంకటేశ్వరరావు ప్రముఖ వైద్య నిపుణులు, నర్సరావుపేటలో ముగురూ ప్రస్తుతం ఆసుపత్రిని నిర్వహిస్తున్నారు.

దర్శిలో ఇరువురు డాక్టర్ల మధ్య పోటీ

దర్శి, మార్చి 29 : దర్శి అసెంబ్లీకి ఇరువురు డాక్టర్ల మధ్య పోటీ రసవత్తరంగా సాగనుంది. దర్శి అసెంబ్లీ చరిత్రలో ప్రప్రథమంగా రెండు ప్రధాన పార్టీల నుంచి డాక్టర్లు పోటీ చేస్తున్నారు. వైసీపీ అభ్యర్థిగా డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి అభ్యర్థిత్వం ఖరారు కావటంతో ప్రచారం చేస్తున్న విషయం తెలిసిందే. టీడీపీ అభ్యర్థిగా దివంగత మాజీ మంత్రి గొట్టిపాటి హనుమంతరావు మనమరాలు డాక్టర్ లక్ష్మిని పార్టీ ఖరారు చేసింది. దీంతో ఈ సారి ఎన్నికల్లో ఇరువురు డాక్టర్లు పోటీ పడుతున్నారు. ఇరు కుటుంబాలకు సుదీర్ఘ రాజకీయ చరిత్ర ఉంది.

డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి తండ్రి 2004లో దర్శి అసెంబ్లీకి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు. డాక్టర్ శివప్రసాద్‌రెడ్డి 2006లో చీమకుర్తి ఎంపీపీగా ఎన్నికయ్యారు. ఆ తర్వాత 2009లో దర్శి అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు. 2014లో వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి చెందారు. ఆయన తల్లి బూచేపల్లి వెంకాయమ్మ కొంతకాలం చీమకుర్తి ఎంపీపీగా పనిచేశారు. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో వెంకాయమ్మ దర్శి జడ్పీటీసీగా ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. అనంతరం ఆమె జడ్పీ చైర్‌పర్సన్‌గా ఎంపికై ఆ పదవిలో కొనసాగుతున్నారు. తాజాగా శివప్రసాద్‌రెడ్డికి వైసీపీ టికెట్ ఇవ్వటంతో ప్రచారం చేస్తున్నారు.

గొట్టిపాటి లక్ష్మి తాత గొట్టిపాటి హనుమంతరావు గతంలో అనేకసార్లు మార్టూరు ఎమ్మెల్యేగా, జడ్పీచెర్మన్‌గా, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రిగా పనిచేశారు. అదేవిధంగా ఆమె తండ్రి గొట్టిపాటి నర్సయ్య మార్టూరు ఎమ్మెల్యేగా రెండుసార్లు గెలుపొందారు. ఆమె బాబాయి గొట్టిపాటి రవికుమార్ తొలుత మార్టూరు ఎమ్మెల్యేగా అనంతరం మూడుసార్లు అద్దంకి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ప్రస్తుతం అద్దకి టీడీపీ ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న విషయం తెలిసిందే. ఎంతో రాజకీయ చరిత్ర ఉన్న కుటుంబం నుంచి గొట్టిపాటి లక్ష్మీ యలమందల గ్రామానికి చెందిన డాక్టర్ కడియాల లలితసాగర్‌తో వివాహం జరిగింది. అక్కడ వారిది కూడా రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం. అక్కడ లక్ష్మీ మామ కడియాల వెంకటేశ్వరరావు రాజకీయంగా ఎంతో క్రియాశీలకంగా వ్యవహరిస్తారు.

ఆమె చిన్నమామ రమేష్ పలు దఫాలుగా ఏఎంసీ చైర్మన్‌గా పదవులు నిర్వహించారు. మాజీ మంత్రి డాక్టర్ కోడెల శివప్రసాద్ అనుచరులుగా గుర్తింపు ఉంది. డాక్టర్ లక్ష్మీ, ఆమె భర్త లలితసాగర్, మామ వెంకటేశ్వరరావులు నర్సరావుపేటలో ప్రముఖ వైద్యులు. వైద్యశాల నిర్వహిస్తూ రోగులకు సేవలందిస్తున్నారు. ఇరువురు అభ్యర్థులకు సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉండటంతో పాటు సామాజిక బలం కూడా పుష్కలంగా ఉంది. ఈనేపథ్యంలో ఈ ఎన్నికలు హోరాహోరీగా జరిగే సూచనలు కనిపిస్తున్నాయి.

సుశిక్షితులైన కేడర్ టీడీపీకే సొంతం..!

టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి



అవిర్భావ దినోత్సవంలో మాట్లాడుతున్న టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఉగ్ర

కనిగిరి, మార్చి 29: నిబద్ధతతో కూడిన సుశిక్షితులైన కేడర్ కేవలం టీడీపీకే సొంతం అని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. టీడీపీ 42వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక అమరావతి గ్రౌండ్స్‌లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠకు, గౌరవానికి పెట్టింది పేరు అన్నారు. 40ఏళ్ళ సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో ప్రాంతీయపార్టీ మనుగడ సాగించటానికి అదే కారణమన్నారు. పార్టీకి సంస్థాగతంగా బలాన్ని చేకూరుస్తూ 40ఏళ్ళ నుంచి సేవలందిస్తున్న ఎన్టీఆర్ అభిమానులతో పాటు పార్టీలో ఉన్న వారు సైనికుల్లా కాపాడుకోవటం గొప్ప విషయమన్నారు. ఇలాంటి విలువలతో కూడిన పార్టీలోకి తనకు స్థానం కల్పించిన చంద్రబాబుకు రుణపడి ఉంటానన్నారు. వచ్చే ఎన్నికల్లో తనను ఆదరించి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు వీవీఆర్ మనోహరరావు(చిరంజీవి), కనిగిరి నియోజకవర్గ క్లస్టర్ ఇన్‌చార్జి దొడ్డా వెంకటసుబ్బారెడ్డి, తమ్మినేని శ్రీనివాసులు రెడ్డి, మండల పార్టీ కన్వీనర్ పిచ్చాల శ్రీనివాసులురెడ్డి, సానికొమ్ము తిరుపతిరెడ్డి(ఎస్‌టీఆర్), గాయం తిరుపతిరెడ్డి, నంబుల వెంకటేశ్వర్లు, బుల్లా బాలబాబు, తిరుపాలు, యలమంద, షేక్ ఫిరోజ్, జంషీర్ అహ్మద్ పాల్గొన్నారు. తొలుత అమరావతి గ్రౌండ్స్‌లో పార్టీ జెండాను ఎగురవేయగా, డాక్టర్ ఉగ్ర, ఆయన తనయుడు జయసింహారెడ్డి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

పామూరులో



పామూరులో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న పువ్వాడి

పామూరు : టీడీపీ 42 వ ఆవిర్భావ వేడుకలు మండల పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలోని ఎన్టీఆర్ విగ్రహానికి టీడీపీ మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ యువపారిశ్రామిక వేత్త యారవ శ్రీనివాసులు, టీడీపీ ఒంగోలు పార్లమెంట్ కార్యదర్శి సయ్యద్ అమీర్‌బాబు, నల్లబోతుల వెంకటేశ్వర్లు, దేవరపు మాల్యాద్రి, చిన హజరత్, సయ్యద్ ఖాదర్‌బాష, పత్తు మస్తాన్ మీనిగా నగేష్, పాల్గొన్నారు.

కాకాతీయ కమ్మసత్రంలో

నారాయణ స్వామి దేవస్థానంలోని కాకాతీయ కమ్మసత్రంలో శుక్రవారం టీడీపీ 42వ ఆవిర్భావ వేడుకలను నిర్వహించారు. మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన మాజీ చైర్మన్ పాములపాటి మాధవప్రసాద్, గ్రామ పార్టీ అధ్యక్షులు నాయబ్‌ర సూల్, చావా సుబ్బయ్యనాయుడు, ఎలికా శేషమ్మ, పోలవరపు వీరమ్మ, పి. నారాయణరావు, మాలకొండమ్మ, అమడసాని బాలకేశవరెడ్డి, చావా శ్రీను, యు. సత్యం, బి. నారాయణ, రాచపూడి అచ్చమ్మ, బాలమ్మ, రామయ్య ప్రభాకర్ పాల్గొన్నారు.

దొనకొండలో

దొనకొండ : స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల టీడీపీ అధ్యక్షుడు నాగులపాటి శివకోటేశ్వరరావు నేతృత్వంలో టీడీపీ ఆవిర్భావ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. టీడీపీ దర్శి నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు మోడి వెంకటేశ్వర్లు, మండల టీడీపీ నాయకులు వల్లపునేని వెంకట స్వామి, కొత్తం రఘునాథరెడ్డి, వడ్లమూడి చెన్నయ్య, యగ్గోని యల్లారెడ్డి, పత్తి వెంకటేశ్వర్లు, మన్నెం గాలెయ్య, దుగ్గెంపూడి చెంచయ్య, కొమ్మతోటి సుబ్బారావు, యరగొర్ల బసవయ్య, కమ్మ వెంకటనారాయణ, వల్లపునేని కేశవ, అంకాల మల్లికార్జున(మల్లి)తదితరులు దివంగత ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు.



దొనకొండ టీడీపీ కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

ఎన్టీఆర్ టీడీపీని స్థాపించిన ముహూర్తం బలమైనది

తాళ్లూరు : యుగపురుషుడు నందమూరి తారకరామారావు స్థాపించిన పార్టీ ఆవిర్భావ ముహూర్తం బలమైనదని దర్శి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి గోరంట్ల రవికుమార్ అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ వేడుకలు ఆ పార్టీ అధ్యక్షులు బి. ఓబుల్‌రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ఎన్టీఆర్ భవన్ వద్ద శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జండాను ఇన్‌చార్జి రవికుమార్ ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శులు మానం రమేష్ బాబు, శాగం కొండారెడ్డి, వల్లభనేని సుబ్బయ్య, మైనారిటీసెల్ జిల్లాఉపాధ్యక్షులు షేక్‌కాశింసైద్,తెలుగుయువత రాష్ట్ర కార్యదర్శి గొల్లపూడి వేణుబాబు, టీడీపీ నేతలు, అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



దర్శిలో టీడీపీ జెండాను ఎగురవేస్తున్న నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి రవికుమార్

దర్శిలో ఘనంగా నిర్వహణ

దర్శి : టీడీపీ ఆవిర్భావ వేడుకలను దర్శిలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక టీడీపీ కార్యాలయం వద్ద దర్శి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి గోరంట్ల రవికుమార్ పార్టీ జెండాను ఎగురవేశారు. కేక్ కట్ చేసి అభిమానులకు పంచారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య వైస్ చైర్మన్లు జి. స్టీవెన్, తలారి కోటయ్య, మండల టీడీపీ అధ్యక్షుడు చిట్టే వెంకటేశ్వర్లు, దర్శి పట్టణ టీడీపీ అధ్యక్షుడు యాదగిరి వాసు, కౌన్సిలర్లు వలిబాబు, దినకర్, రామగిరి, వీసీ రెడ్డి, నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షుడు పుల్లలచెరువు చిన్నా, ఉపాధ్యక్షుడు కల్లూరి సుబ్బు, ఐటీడీపీ ఇన్‌చార్జి సందు రామయ్య తెలుగు మహిళా నాయకురాలు శోభారాణి, నాయకులు గొర్రె సుబ్బారెడ్డి, సంగా తిరుపతిరావు, పారా గాలయ్య, పణిదపు వెంకటరామయ్య, బేళ్ల శ్రీనివాసరావు, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఐక్యంగా ఉండి గెలుపునకు కృషి చేయాలి

పామూరు, (సీఎస్‌పురం), మార్చి 29 : : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో అందరు కలిసికట్టుగా ఉండి టీడీపీ విజయానికి భాగస్వాములు కావాలని టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఉగ్ర నరసింహారెడ్డి కోరారు. మండలంలోని డీజీపేట గ్రామంలో పార్టీ కార్యకర్తలతో సమావేశం శుక్రవారం నిర్వహించారు. గ్రామంలో అందరూ విభేదాలు వీడి ఐక్యంగా పార్టీ అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. టీడీపీ మండల అధ్యక్షులు బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ మాదాసు జయరాములు, పావలి తిరుపతయ్య, తులాబందుల చిన్న గురవయ్య, వెంకటకొండయ్య, ఎస్‌సీ మాలకొండయ్య పాల్గొన్నారు.

వైసీపీ పట్టణ ఉపాధ్యక్షుడు టీడీపీలో చేరిక

పామూరు పట్టణానికి చెందిన వైసీపీ పట్టణ కమిటీ ఉపాధ్యక్షుడు నాగిరసూల్, వెలుగు కృష్ణలు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఉగ్ర సమక్షంలో కనిగిరిలో శుక్రవారం టీడీపీలో చేరారు. టీడీపీలో చేరటాన్ని పువ్వాడి తోపాటు మరికొందరు అభినందించారు.

రెండు ద్విచక్ర వాహనాలు ఢీ

- ఒకరు మృతి... మరొకరికి తీవ్ర గాయాలు
- మృతుడు వేంపాడు వాసి



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన గోపనబోయిన రామారావు

ముండ్లమూరు, మార్చి 29 : మండలంలోని వేంపాడు నుంచి పెదరావిపాడు వెళ్ళే వినుకొండ ప్రధాన రహదారిపై శుక్రవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో వేంపాడు ఎస్సీ కాలనీకి చెందిన గోపనబోయిన రామారావు(40) అక్కడికక్కడే మృతి చెందాడు. తీవ్ర గాయాలైన మండలంలోని పెదరావిపాడుకు చెందిన ఉలవ నాగేంద్రబాబుకు తీవ్ర గాయాలై ఒంగోలులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. వివరాల్లోకి వెళితే.. వేంపాడు ఎస్సీ కాలనీకి చెందిన రామారావు ద్విచక్ర వాహనంపై పొలం వెళ్తున్నాడు. పెదరావిపాడుకు చెందిన నాగేంద్రబాబు అద్దంకిలోని షాపునకు వెళ్తుండగా పెదరావిపాడు - వేంపాడు మూల మలుపు వద్ద రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. దీంతో సంఘటనా స్థలంలోనే రామారావు మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, బంధువులు మృతదేహాన్ని చూసి కన్నీరు మున్నీరుగా విలపించారు. రామారావుకు భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు. మృతుడు సోదరుడు ఆదిశేషు ఫిర్యాదు మేరకు ఎస్ఐ వీ ఆంజనేయులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దర్శి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. తీవ్రంగా గాయపడిన నాగేంద్రబాబును ఒంగోలులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు.

వాహనాల తనిఖీ



తనిఖీ చేస్తున్న ఎస్ఐ

తాళ్లూరు, మార్చి 29 : ఎన్నికల సందర్భంగా ఎస్సై వైవీ రమణయ్య ఆధ్వర్యంలో సిబ్బంది శుక్రవారం తూర్పు గంగవరం వద్ద వాహనాలు తనిఖీ చేశారు. వాహనాల్లోని బ్యాగ్‌లు, సూట్‌కేసులను క్షుణ్ణంగా పరిశీలించారు.

ప్రజలకు కౌన్సెలింగ్

మండలంలోని వెలుగువారిపాలెం గ్రామస్థులకు ఎస్సై రమణయ్య శుక్రవారం కౌన్సెలింగ్ ఇచ్చారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ఇరుపార్టీల నేతలు సహకరించాలన్నారు.

అక్రమంగా మద్యం కలిగిన వ్యక్తులపై కేసులు నమోదు



సమావేశంలో మాట్లాడుతున్న సీఐ రామానాయక్

పామూరు, మార్చి 29 : అక్రమంగా మద్యం కలిగిఉన్న పలువురు వ్యక్తులపై కేసులు నమోదు చేస్తున్నట్లు పామూరు సీఐ ఎం. రామానాయక్ తెలిపారు. స్థానిక సర్కిల్ కార్యాలయంలో పామూరు ఎస్ఐ సైదుబాబుతో కలిసి విలేకరుల సమావేశం శుక్రవారం నిర్వహించారు. పామూరు సర్కిల్ పరిధిలో 30 మద్యం కేసులు నమోదు చేసి 102 బాటిళ్ల మద్యాన్ని స్వాధీనం చేసుకొన్నామని తెలిపారు. ఎన్నికల సందర్భంగా సర్కిల్ పరిధిలో 164 మందిని బైండోవర్ చేశామని, పాత నేర చరిత్ర కలిగి ఎన్నికల నిమావళికి ఇబ్బంది కలిగించే మరో 83 మందిని కూడా బైండోవర్ చేశామన్నారు. ఎన్నికల సమయంలో ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, తీవ్ర సమస్యాత్మక గ్రామాల్లో సాయుధబలగాలతో కవాతు నిర్వహిస్తామన్నారు. సర్కిల్ పరిధిలోని పామూరులో 2, సీఎస్‌పురంలో 1బార్డర్ చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. సోషల్ మీడియాలో అవాస్తవ వదంతులను ఫార్వర్డ్ చేసే వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇంటింటి ప్రచారం, మైక్ ప్రచారం లాంటి కార్యక్రమాలకు తప్పని సరిగా అనుమతులు తీసుకోవాలని, 144 సెక్షన్ అమలులో ఉందని సూచించారు.

ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

ముండ్లమూరు : గ్రామాల్లో ఎన్నికల కోడ్ నియమావళిలో ఉల్లంఘనకు పాల్పడినట్లయితే చట్ట రీత్యా వారిపై కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ ఆంజనేయులు హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలన్నారు. గ్రామాల్లో పార్టీల జెండాలు ఉన్నా,ప్రభుత్వ కార్యాలయాలకు రంగులు ఉన్నా తొలగించాలన్నారు. రౌడీషీటర్ల కదలికలపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. అన్ని గ్రామాల్లో ఇరు పార్టీలకు చెందిన నాయకులపై బైండోవర్ కేసులు నమోదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐలు ఎన్. వెంకటేశ్వరరెడ్డి, ఏ వెంకటేశ్వరరావు ఉన్నారు.

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



బాపట్ల జిల్లా వార్తలు

శనివారం 30 మార్చి 2024

నియోజకవర్గ ముఖచిత్రం



రాజకీయ కళావేదిక తెనాలి

స్వాతంత్రోద్యమ కాలంలో ఉవ్వెత్తున ఎగసిపడిన ఉద్యమ జ్వాలలు నేటికీ ఈ పోరాటాల గడ్డపై రాజకీయ చైతన్యం రూపంలో ఇంకా ఎగసిపడుతూనే ఉన్నాయి... ఎందరో అమర వీరుల త్యాగాలకు ప్రతిరూపంగా నిలిచిన తెనాలి కేవలం ఉద్యమాలకే కాకుండా, కళలకు నిలయంగా, ఎందరో కళాకారులను అందించింది. నిత్యం పచ్చని పైరులతో పచ్చచీర కట్టుకున్నట్టు కనిపించే తెనాలికి పట్టణం మధ్య నుంచి వెళ్లే మూడు కాల్వలు ప్యారిస్ పేరునూ తెచ్చిపెట్టి, ఆంధ్రా ప్యారిస్‌గా ఖ్యాతి పొందింది. ఈ మూడు కాల్వలు ప్రవహించటం వల్లే అప్పట్లో హిందీలో 'తీన్ నాల్' అని పిలిచేవారని, తీన్ అంటే మూడు, నాల్ అంటే కాల్వలు అనే అర్థం కావటంతో ఈ పదం కాలక్రమంలో తెనాలిగా మారిందనేది కూడా ఒక నానుడి.

- స్వాతంత్రోద్యమాల నేల.. ఎందరో ఉద్దండులు ఏలిన నేల
- పోరాటాల పురిటిగడ్డపై ఎందరో ఉద్దండులు పోటీ
- వారసులకే ఇక్కడి ప్రజలు పట్టం
- తెనాలి రూటే సపరేటు.. ఇక్కడ ఎవరు గెలిస్తే ఆ పార్టీదే అధికారం
- 1985 నుంచి ఇదే ఆనవాయితీ
- రెండే మండలాలు... భారీగానే ఓటర్లు
- పార్లమెంట్ పోయి అసెంబ్లీ మిగిలె...



ఆలపాటి వెంకటరామయ్య



దొడ్డపనేని ఇందిర



అన్నాబత్తుని సత్యన్నారాయణ



నాదెండ్ల భాస్కరరావు



నాదెండ్ల మనోహర్



ఆలపాటి రాజా




రావి రవీంద్రనాథ్



అన్నాబత్తుని శివకుమార్



గోగినేని ఉమ



కొణిజేటి రోశయ్య

రాజకీయ దిగ్గజాలకు నిలయం

తెనాలి నియోజకవర్గం నుంచి గెలుపోటములు పొందిన దిగ్గజాలుకూడా ఉన్నారు. ఇద్దరు మాజీ ముఖ్యమంత్రులు ఇక్కడ పోటీ చేశారు. నాదెండ్ల భాస్కరరావు 1989లో ఇక్కడి నుంచి గెలిచారు. 1994లో రెండోసారి పోటీచేసి ఓటమి పాలయ్యారు. 1999లో మరో మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు గవర్నర్‌గా చేసిన కొణిజేటి రోశయ్య తెనాలి నుంచి పోటీచేసి గోగినేని ఉమ చేతిలో ఓటమి చెందారు. తెనాలికి రాజకీయంగానే కాకుండా కళాపరంగానూ ఎందరో ప్రముఖులున్నారు. రాజకీయ రంగం తర్వాత తెనాలి కళలకు ప్రసిద్ధి. సినీ రంగంలో ఎందరో ప్రముఖులు నియోజకవర్గ కేంద్రం నుంచి ఉన్నారు. సీనియర్ నటుడు సూపర్‌స్టార్ ఘట్టమనేని కృష్ణ, నటి ఊర్వశి శారద కూడా రాజకీయంగా గెలిచారు. శారద గతంలో తెనాలి పార్లమెంటు ఉన్న సమయంలో ఎంపీగా గెలిచారు. కృష్ణ,కొంగర జగ్గయ్యలు కూడా గతంలో గెలుపొందారు.

ఉద్దండుల జయాపజయాలు...

తెనాలి ఎందరో ఉద్దండులకు రాజకీయ వేదికగా నిలిచింది. కొణిజేటి రోశయ్య న్యాయవాద వృత్తి చేపట్టి తర్వాత రాజకీయాల్లోకి ప్రవేశించారు. ఆర్థికవేత్తగా మంచిపేరున్న ఆయన కాంగ్రెస్ మంత్రివర్గాలలో అనేకమంది ముఖ్యమంత్రుల కొలువులో ఆర్థిక మంత్రిగా పదవులను అలంకరించారు. తర్వాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా చేశారు. ఆ తర్వాత తమిళనాడు గవర్నర్‌గా పనిచేశారు. అయితే ఈయన ఎక్కువగా వేమూరు నుంచి పోటీలో నిలిస్తే, తెనాలిలో పోటీచేసిన ఒక్కసారి ఓటమి పాలయ్యారు. 1999లో పోటీచేసి గోగినేని ఉమ చేతిలో ఓటమి చెందారు. నాదెండ్ల భాస్కరరావు ఎన్టీఆర్ అనుచరునిగా, ఆ తర్వాత ఆయన ప్రభుత్వం కూల్చివేత అనంతరం ముఖ్యమంత్రిగా పనిచేశారు. అయితే ఆయన అతి తక్కువ కాలమే ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఆయన కుమారుడు నాదెండ్ల మనోహర్ రాష్ట్ర విభజన సమయంలో స్పీకర్‌గా, నేడు జనసేన పార్టీలో క్రియాశీలకంగా ఉన్నారు. ప్రస్తుతం తెనాలి స్థానం నుంచి ఉమ్మడి అభ్యర్థిగా పోటీలో ఉన్నారు.

తెనాలి పార్లమెంట్‌లోనూ ఎందరో ప్రముఖులు

1952లో ఏర్పడిన తెనాలి పార్లమెంటు స్థానంలో ఎందరో ప్రముఖులు పోటీచేసి విజయాలు సాధించారు. అయితే 2004 ఎన్నికల తర్వాత ఈ పార్లమెంట్ స్థానం లేకుండాపోయింది. అప్పటి వరకు జరిగిన 14 ఎన్నికల్లో తొలి ఎంపీగా కొత్త రఘురామయ్య ఎన్నికయితే, తర్వాత ఎన్జీ రంగా, కమ్యూనిస్టు ప్రముఖులు కొల్లా వెంకయ్య, లావు బాలగంగాధర రావు ఇక్కడి నుంచి పోటీచేసి గెలిచారు. తర్వాత సినీనటి ఊర్వశి శారద, కేంద్రమంత్రులుగా చేసిన పి.శివశంకర్, ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు కూడా ఇక్కడ గెలిచి ఢిల్లీ పీఠంపై పదవులను దక్కించుకున్నారు. అయితే 2004లో జరిగిన ఎన్నికలే చివరివి అయితే, 2009 నాటికి తెనాలి పార్లమెంటు రద్దయి, గుంటూరు పార్లమెంటులో తెనాలి అసెంబ్లీ నియోజక వర్గాన్ని కలిపేశారు. దీంతో అప్పటి నుంచి తెనాలి కేవలం అసెంబ్లీ ఎన్నికలకే పరిమితమైంది.

నియోజక వర్గంలో ప్రధాన సామాజిక వర్గాల ఓట్లు

- కమ్మ :31,000
- కాపు :40,000
- వైశ్య :21,000
- మాల :30,000
- మాదిగ :26,000
- బ్రాహ్మణ :6,000
- రెడ్డి :12,000
- ముస్లిం :25,000
- యాదవ :20,000
- పద్మశాలి :10,000
- రాజులు :2,000
- రజక :8,000
- విశ్వబ్రాహ్మణ: 5,000
- గౌడ :9,000
- నాయీబ్రాహ్మణ: 4,000
- మేదర :1,500
- కుమ్మర :1,500
- కుంకుపు :500
- ముదిరాజులు: 1000
- లంబాడీ :5,000
- ఎరుకల :2,500
- యానాది :2,500
- మార్వాడీ :1,900

ప్రస్తుత ఎన్నికల్లో..

ప్రస్తుత ఎన్నికలకు అంతా సమాయత్తమయితే, అధికార వైసీపీ తరపున సిట్టింగ్ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ మరోసారి పోటీలో ఉండగా, గత ఎన్నికల్లో వేరువేరుగా పోటీచేసిన తెలుగుదేశం, జనసేన ఇప్పుడు బీజేపీతో కలసి పోటీలో నిలవటం, వీరి ఉమ్మడి అభ్యర్థిగా జనసేన నాయకుడు నాదెండ్ల మనోహర్ పోటీ పడుతుండటం ఇక్కడ ప్రత్యేకం. గత ఎన్నికల్లో విజయం సాధించిన వైసీపీ అభ్యర్థి శివకుమార్‌కు 94,495 ఓట్లు వస్తే, టీడీపీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు 76,846 ఓట్లు దక్కాయి. అయితే ఇక్కడ త్రిముఖ పోటీలో నాదెండ్ల మనోహర్ అనూహ్యంగా 29,905 ఓట్లు పొందారు. దీంతో శివకుమార్‌కు విజయం దక్కింది. అయితే ఇప్పుడు ఇద్దరు కాకుండా మూడు పార్టీల ఉమ్మడి అభ్యర్థిగా ఒక్కరే రంగంలోకి దిగటంతో చీలిన ఓట్లు ఆయనకు బలం చేకూర్చుతాయని, విజయాన్ని తెచ్చిపెడతాయనే ఆశాభావాన్ని ఆయా పార్టీలు వ్యక్తం చేస్తున్నాయి. అయితే పోటీ ఈసారి రసవత్తరంగా మారటం తెనాలి గడ్డపై ఉత్కంఠకు తెరలేపినట్టయింది.

తెనాలి, మార్చి 29(ఆంధ్రజ్యోతి): తెనాలి పట్టణం పురపాలక సంఘంగా 1909లోనే ఏర్పడింది. క్రమక్రమంగా అభివృద్ధి చెందుతూ ప్యారిస్ అందాలను కూడా సొంతం చేసుకుంది. ఎంతో చారిత్రక ప్రాధాన్యం కలిగిన తెనాలి నుంచి ఎందరో స్వాతంత్ర సమరయోధులు, సినీ, నాటక రంగ ప్రముఖులు, రాజకీయ ఉద్దండులు పుట్టుకొచ్చారు. తెనాలి అసెంబ్లీ నియోజకవర్గం 1952లో ఏర్పడితే, పార్లమెంటరీ నియోజకవర్గం కూడా 1952లోనే ఏర్పాటయింది. అయితే 2004లో చివరి పార్లమెంటు ఎన్నికలు జరిగితే, 2009 నుంచి తెనాలి పార్లమెంటు స్థానాన్ని తీసేసి, దానిని గుంటూరు పార్లమెంటులో కలిపేశారు. తెనాలి పార్లమెంటు కింద 14సార్లు ఎన్నికలు జరిగితే, తెనాలి అసెంబ్లీ నియోజకవర్గం ఏర్పడ్డాక 15 సార్లు ఎన్నికలు జరిగాయి. 2024లో 16వ సారి ఎన్నికల జరగనున్నాయి. తెనాలి నియోజక వర్గంలో ఏ పార్టీ అభ్యర్థి గెలిస్తే ఆ పార్టీ రాష్ట్రం లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందనే నానుడి ఉంది. తెలుగుదేశం ఆవిర్భావం నుంచి ఇది నిజమవుతూనే వచ్చింది. ఇక్కడ గెలిచిన అభ్యర్థులు ఆయా మంత్రివర్గాల్లో అత్యున్నత పదవులు అలంకరించిన సందర్భాలూ ఉన్నా యి. అటువంటి వారిలో నాదెండ్ల భాస్కరరావు, అన్నాబత్తుని సత్యన్నారాయణ, నాదెండ్ల మనోహర్ వంటివారున్నారు. అయితే ఆలపాటి వెంకటరామయ్య కుంటుంబానికి ఎక్కువ సార్లు ఎమ్మెల్యే అయ్యే అవకాశం కలిగింది.



తెనాలి మున్సిపల్ భవనం

వారసత్వానికి పట్టం... ఏడుసార్లు ఏలిన ఒకే కుటుంబం

నియోజకవర్గం ఏర్పడ్డ తర్వాత ఇప్పటి వరకు 15 సార్లు ఎన్నికలు జరిగితే తొలి ఎమ్మెల్యేగా గెలుపొందిన ఆలపాటి వెంకట్రామయ్య కుటుంబం ఆరుసార్లు గద్దె నెక్కింది. ఆయన వరుసగా మూడు సార్లు గెలిస్తే, ఆయన కుమార్తె దొడ్డపనేని ఇందిర హ్యాట్రిక్ విజయాలను సాధించారు. ఒకసారి కాంగ్రెస్, మరోసారి స్వతంత్ర, మూడోసారి జనతాపార్టీ తరపున ఆమె గెలిచారు. వీరి తర్వాత ఇందిర కుమార్తె డాక్టర్ గోగినేని ఉమ 1999లో గెలిచారు. ఇది ఒక రికార్డయితే ఇక్కడ వీరి బాటలోనే వా రసులకు అవకాశాలు దక్కాయి. టీడీపీ ఆవిర్భవించాక ఆ పార్టీ తరపున అన్నాబత్తుని సత్యన్నారాయణ 1983, 1985 ఎన్నికల్లో వరుసగా రెండు సార్లు గెలుపొందితే, ఆయన కుమారుడు శివకుమార్ గత 2019 ఎన్నికల్లో విజయం సాధించారు. మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు 1989లో ఇక్కడ పోటీచేసి గెలుపొందితే, ఆయన కుమారుడు నాదెండ్ల మనోహర్ 2004, 2009 ఎన్నికల్లో వరుస విజయాలు సాధించారు. ఈయన అసెంబ్లీ స్పీకర్‌గా కూడా పని చేశారు.

నియోజకవర్గ ఓటర్లు 2,65,863

పురుషులు : 1,28,188

స్త్రీలు : 1,37,642

ఇతరులు: 33

సంవత్సరం	విజేత	పార్టీ	ఓటమి	పార్టీ	మెజార్టీ
1952	ఆలపాటి వెంకట్రామయ్య	కాంగ్రెస్	రావి అమ్మయ్య	సీపీఐ	8,077
1955	ఆలపాటి వెంకట్రామయ్య	కాంగ్రెస్	రావి అమ్మయ్య	సీపీఐ	8,295
1962	ఆలపాటి వెంకట్రామయ్య	కాంగ్రెస్	రావి అమ్మయ్య	సీపీఐ	6,198
1967	దొడ్డపనేని ఇందిర	కాంగ్రెస్	చింతమనేని సుబ్బారావు	స్వతంత్ర	32,335
1972	దొడ్డపనేని ఇందిర	స్వతంత్ర	నన్నపనేని వెంకట్రావు	కాంగ్రెస్	5753
1978	దొడ్డపనేని ఇందిర	జనతా	నన్నపనేని వెంకట్రావు	కాంగ్రెస్(ఐ)	2010
1983	అన్నాబత్తుని సత్యన్నారాయణ	స్వతంత్ర	దొడ్డపనేని ఇందిర	కాంగ్రెస్	29,224
1985	అన్నాబత్తుని సత్యన్నారాయణ	టీడీపీ	దొడ్డపనేని ఇందిర	కాంగ్రెస్	4589
1989	నాదెండ్ల భాస్కరరావు	కాంగ్రెస్	అన్నాబత్తుని సత్యన్నారాయణ	టీడీపీ	18,573
1994	రావి రవీంద్రనాథ్	టీడీపీ	నాదెండ్ల భాస్కరరావు	కాంగ్రెస్	13,531
1999	గోగినేని ఉమ	టీడీపీ	కొణిజేటి రోశయ్య	కాంగ్రెస్	5394
2004	నాదెండ్ల మనోహర్	కాంగ్రెస్	గోగినేని ఉమ	టీడీపీ	12,745
2009	నాదెండ్ల మనోహర్	కాంగ్రెస్	ఆలపాటి రాజేంద్రప్రసాద్	టీడీపీ	2884
2014	ఆలపాటి రాజేంద్రప్రసాద్	టీడీపీ	అన్నాబత్తుని శివకుమార్	వైసీపీ	19,065
2019	అన్నాబత్తుని శివకుమార్	వైసీపీ	ఆలపాటి రాజేంద్రప్రసాద్	టీడీపీ	17,649

రాక్షస పాలనకు.. చరమగీతం

- వైసీపీకి రోజులు దగ్గర పడ్డాయి
- ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు
- ప్రజాగళం సభను జయప్రదం చేయండి

బాపట్ల, మార్చి29: రాష్ట్రంలో రాక్షస పాలనకు చరమగీతం పాడే రోజులు దగ్గరపడ్డాయని బాపట్ల పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. బాపట్ల తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం చంద్రబాబునాయుడు పర్యటన గురించి కూటమినాయకుల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. సమావేశానికి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ అధ్యక్షత వహించగా ఏలూరి సాంబశివరావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ గతంలో బాదుడే బాదుడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ విధానాలను ప్రజలకు వివరించేందుకు బాపట్లలో రోడ్ షో నిర్వహించారన్నారు. ఆ తర్వాత మిచౌంగ్‌తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతులను ఓదార్చటానికి బాపట్ల జిల్లాలో పర్యటించారన్నారు. మూడోవసారి ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్‌షో నిర్వహించేందుకు ఈనెల 31వ తేదీన బాపట్ల వస్తున్నారని తెలిపారు. ఈ పర్యటన అత్యంత కీలకమైనదన్నారు. ఉమ్మడి ప్రజాప్రభుత్వం ఏర్పడిన తర్వాత చేపట్టే కార్యక్రమాలు గురించి ప్రజలకు వివరిస్తారన్నారు. కావున టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. కలిసికట్టుగా ప్రజలకు వివరించి కార్యక్రమానికి తీసుకురావాలన్నారు. తద్వారా వేగేశన నరేంద్రవర్మ గెలుపుకు సంకేతం ఇవ్వాలన్నారు. నష్టపోయిన రైతులు ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

ప్రజాపాలనకు కూటమి ఏర్పడింది: వేగేశన

రాక్షసులను అంతమొందించటానికి దేవగణాలన్ని ఒక్కటైనట్లు వైసీపీని గద్దెదించి ప్రజాపాలనందించేందుకు టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఏర్పడిందని ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ స్పష్టం చేశారు. ఉద్యోగ, వ్యవసాయ, కార్మిక, ధార్మిక, కర్షక, వ్యాపార రంగాలన్నీ ఐదేళ్ల వైసీపీ పాలనలో అతలాకుతలమయ్యాయని దుయ్యబట్టారు. గతంలో ఏ ముఖ్యమంత్రికి లేని చరిత్ర జగన్‌కు ఉందన్నారు. ఇలాంటి హీనమైన చరిత్ర ఎలాంటి అక్షరాలలో రాయాలని ప్రశ్నించారు? కుల,మతాలకు అతీతంగా ప్రజలు ఈ ముఖ్యమంత్రి మాకు వద్దు అని చర్చిలు, మసీదులు, దేవాలయాల్లో ప్రార్థనలు చేస్తున్నారన్నారు. బాపట్ల ఎంపీగా తెన్నేటి కృష్ణప్రసాద్ పోటీ చేయటం ఈ ప్రాంతం చేసుకున్న అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఎంపీ అభ్యర్థి టి.కృష్ణప్రసాద్ మాట్లాడుతూ తెలుగుదేశంతోనే రాష్ట్ర భవిష్యత్తు సాధ్యమన్నారు. ఉద్యోగ, ఉపాధి రంగాల ద్వారా యువతకు మంచి భవిష్యత్తు కల్పించాలంటే కూటమి అధికారంలోకి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకటశివన్నారాయణ, ఉమ్మడి జిల్లా కార్యదర్శి గుంటుపల్లి తులసీకుమారి, బీజేపీ యువమోర్చా రాష్ట్ర కోశాధికారి బి.కృష్ణచైతన్య, మార్కెట్‌యార్డు మాజీ ఛైర్మన్ రావిపూడి నాగమల్లేశ్వరరావు, టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరి తాతా జయప్రకాష్ నారాయణ, కర్లపాలెం జడ్పీటీసీ మెంబరు పిట్టల వేణుగోపాల రెడ్డి, నాయకులు రామకృష్ణ, తోట నారాయణరావు, విన్నకోట వీరయ్యనాయుడు, వై.భూపతి రావు, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వేగేశన నరేంద్రవర్మ, వేదికపై ఏలూరి సాంబశివరావు, కృష్ణప్రసాద్

రేపు టీడీపీ అధినేత చంద్రబాబు బాపట్ల రాక

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈనెల 31వ తేదీ బాపట్లలో రోడ్డుషో నిర్వహించనున్నారు. సాయంత్రం 5.35 నిమిషాలకు బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల గ్రౌండ్‌లో హెలీప్యాడ్‌లో దిగి అక్కడ నుంచి రోడ్డు మార్గాన అంబేద్కర్ సర్కిల్ చేరుకొని ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. తిరిగి 7.45కు బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలకు రోడ్డు మార్గాన వెళ్ళి అక్కడ బస చేయనున్నట్లు పార్టీ శ్రేణులు తెలిపారు. కావున టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు కార్యక్రమానికి హాజరు కావాలని కోరారు.

ఉందామా.. సర్దుకుందామా..!

- పర్చూరు వైసీపీ శ్రేణుల్లో అంతర్మథనం
- బాలినేని, ఆమంచి వర్గీయుల ఆధిపత్య పోరు
- నలిగిపోతున్న అభ్యర్థి యడం బాలాజీ



చీరాల, మార్చి29: వైసీపీ పర్చూరు నియోజకవర్గ నాయకుల్లో అంతర్మథనం పతాకస్థాయికి చేరుకుంది. బాలినేని, ఆమంచి వర్గీయులు మధ్య ఆధిపత్య పోరు అందుకు కారణంగా చెప్తున్నారు. ఈ క్రమంలో పార్టీలో ఉందామా, సర్దుకుందామా అనే ధోరణిలో పలువురు ఉన్నట్లు తెలుస్తోంది. అయితే, ఆపార్టీ అభ్యర్థి యడం బాలాజీ తాను ఎంచుకున్న మార్గంలో రాజీలేకుండా అడుగులు వేస్తున్నారు. ఈక్రమంలో బాలాజీ నలిగిపోతున్నారు. వైసీపీ పర్చూరు నియోజకవర్గం ఇన్‌చార్జ్‌గా తొలుత ఉన్న రావి రామనాథంబాబు స్థానంలో కొత్త ఇన్‌చార్జ్‌ని నియమించాలనే అధిష్టానం ఆలోచనలో భాగంగా పలువురి పేర్లు తెరపైకి వచ్చాయి. అంతిమంగా చీరాల మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్‌కు ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగిం చారు. అయితే, ఆమంచి పేరును మొదటి నుంచి మాజీమంత్రి బాలినేని వ్యతిరేకిస్తూ వచ్చారు. ఈక్రమంలో ఆమంచి బాధ్యతలు స్వీకరించిన నాటినుంచి ఆ నియోజకవర్గ వైసీపీలో వర్గపోరు మొదలయింది. మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి వర్గీయులుగా చెలామణి అవుతున్న వారిలో సింహభాగం ఆమంచి రాకను వ్యతిరేకించారు. ఆమంచి ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు స్వీకరించిన తరువాత కూడా బాలినేని వర్గీయులు ఆలోచన మారలేదు. ఇదిలా ఉంటే ఎంపీ నందిగం సురేష్ వర్గీయులకు, ఆమంచి వర్గీయులకు మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గు మన్న చందంగా పరిస్థితి నెలకొంది. దీంతో శత్రువుకు, శత్రువు మిత్రుడు అన్న చందంగా మాజీమంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, ఎంపీ నందిగం సురేష్ వర్గీయులు ఒకటిగా అడుగులు వేసేందుకు కార్యచరణ రూపొందించుకుని అడుగులు వేస్తున్నట్లు ఆ పార్టీ వర్గీయులు బహిరంగంగానే వ్యాఖ్యానిస్తున్నారు. ఆ తరువాత జరిగిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో పర్చూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ బాధ్యతల నుంచి ఆమంచిని అధిష్టానం తప్పించింది. ఆ స్థానంలో చీరాలకు చెందిన యడం బాలాజీని ఇన్‌చార్జ్‌గా నియ మించటం, ఆతరువాత వైసీపీ అభ్యర్థిగా ప్రకటించటం వెంట వెంటనే జరిగాయి. ఈ క్రమంలో బాలాజీకి బాలినేని వర్గం, ఆమంచి వర్గంను సమన్వయపర్చుకోవడం కత్తిమీద సాములా మారింది. ఈనేపథ్యంలో తిమిడిదపాడు వ్యవహారం చినికి చినికి గాలివాన అయిందని శ్రేణుల్లో చర్చ జరుగుతోంది. అందులో భాగంగా కారంచేడు ఎంపీపీ నీరుకట్టు వాసుబాబు, బాలాజీల మధ్య జరిగిన వాగ్వాదం ప్రస్తుతం నియోజకవర్గంలో హాట్ టాపిక్‌గా మారింది. ఆప్రభావం పార్టీ మీద ఎంత ఉందనేది ఒకపక్క చర్చ జరుగుతుంటే, అదే అంశం టీడీపీకి ఏ మేరకు లాభిస్తుందనే కోణంలో రాజకీయ విశ్లేషకులు అంచనాలు వేస్తున్నారు. ఎన్ని కూడికలు, తీసివేతలు వేసినా జరుగుతున్న పరిణామాలు అంతిమంగా టీడీపీకి లాభిస్తాయనే వాదన నియోజకవర్గంలో బలంగా వినిపిస్తోంది.

భక్తిశ్రద్ధలతో.. శుభశుక్రవారం



గుంటూరులో గుడ్‌ఫ్రైడే ప్రార్థనల్లో పాల్గొన్న బిషప్ భాగ్యయ్య

బాపట్ల, మార్చి 29: సర్వమానవాళి పాపపరిహారం నిమిత్తం కల్వరి సిలువలో ప్రాణత్యాగం చేసిన ఏసుక్రీస్తు త్యాగాలను స్మరించుకుంటూ గుడ్‌ఫ్రైడే ప్రార్థనలను క్రైస్తవ సోదరులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మానవాళి పట్ల ప్రేమ, దయ చూపించాలని చెప్పిన క్రీస్తు సిలువపై పలికిన 7మాటల విశిష్టత గురించి సంఘకాపరులు, సంఘస్తులు వివరించారు. నియోజకవర్గంలోని బాపట్ల, కర్లపాలెం, పిట్టలవానిపాలెం మండలాలలోని సాల్వేషన్ ఆర్మీ, ఆంధ్ర ఇవాంజి లకల్ లూథరన్‌చర్చిలు, వివిధ సంఘాల్లో ప్రార్థనలు పెద్దఎత్తున జరిగాయి. బాపట్ల పట్టణంలోని సీబీజెడ్ చర్చిలో నిర్వహించిన ప్రార్థనలో క్రైస్తవ సోదరులు పెద్దఎత్తున హాజరయ్యారు.



బాపట్ల సీబీజెడ్ చర్చిలో గుడ్‌ఫ్రైడే ప్రార్థనలకు హాజరైన సంఘస్తులు

రంజాన్ వేళలు

ఇఫ్తార్ (సాయంత్రం) 6.25(శనివారం)

సహారీ (ఉదయం) 4.47 (ఆదివారం)

తెలుగువారి ఆత్మగౌరవాన్ని చాటిచెప్పిన ఎన్టీఆర్

» ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు
» ఘనంగా టీడీపీ ఆవిర్భావ వేడుకలు

మార్టూరు, మార్చి 29: తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పిన ఘనత ఎన్టీ రామారావుకే దక్కుతుందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. శుక్రవారం మార్టూరులోని పార్టీ కార్యాలయంలో టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే సాంబశివరావు, టీడీపీ బాపట్ల పార్లమెంట్ అభ్యర్థి టి.కృష్ణప్రసాద్ కేక్ కట్ చేశారు. ఈసందర్భంగా ఏలూరి మాట్లాడుతూ మహిళలకు ఆస్తిహక్కు, స్థానిక ఎన్నికలలో బీసీలకు, మహిళలకు రిజర్వేషన్లు కల్పించడంలో ఎన్టీఆర్ కృషిని ఎవరూ మరవలేరన్నారు. చంద్రబాబు నాయకత్వంలో మన రాష్ట్రం అభివృద్ధిపథం వైపు పయనిస్తుండగా, ప్రజలను మోసం చేసి జగన్ రెడ్డి అధికారంలో వచ్చారన్నారు. మరోసారి ప్రజలను మోసంచేసి అధికారంలోకి రావడానికి బస్సు యాత్రతో ప్రజలలోకి వస్తున్న జగన్ కు బాయ్‌బాయ్ చెప్పాలన్నారు. రాష్ట్రాన్ని జగన్ రెడ్డి కబంధ హస్తాల నుంచి కాపాడుకోవడానికి టీడీపీ, జనసేన బీజేపీ కూటమి అభ్యర్థులను గెలిపించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. పర్చూరుతో పాటు బాపట్ల పార్లమెంట్ అభ్యర్థి కృష్ణప్రసాద్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎంపీ అభ్యర్థి కృష్ణప్రసాద్ మాట్లాడుతూ ఆంధ్రుల ఆరాధ్య దైవం స్వర్గీయ ఎన్‌టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ నుంచి బాపట్ల ఎంపీగా పోటీ చేస్తుండటం ఆనందంగా ఉందన్నారు. ఎమ్మెల్యే సాంబశివరావు సహాయ సహకారాలు అందించడంతో బాపట్ల బరిలో తన గెలుపు ఖాయమవుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు

పార్టీ కార్యాలయం వద్ద జండాను ఎమ్మెల్యే ఏలూరి ఎగురవేశారు. ఎన్‌టీఆర్ విగ్రహానికి సాంబశివరావు, కృష్ణప్రసాద్‌లు పూలమాలలువేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు తాటి నాగేశ్వరరావు, కామినేని జనార్దన్, షేక్ రజాక్, కమ్మ శివనాగేశ్వరరావు, మిన్నెకంటి రవికుమార్, గొట్టిపాటి వెంకట్రావు, పోలూరి సింగయ్య, రావినేని శ్రీను, జాష్టి సాంబశివరావు, శివరాత్రి శ్రీను, శానంపూడి చిరంజీవి, జాగర్లమూడి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

పర్చూరు: తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పర్చూరు నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో శుక్రవారం తెలుగు తమ్ముళ్ళు ఘనంగా నిర్వహించారు. పర్చూరులోని పార్టీ కార్యాలయంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు. కారంచేడు మండల కేంద్రంలోని గ్రామపార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరిగాయి. కార్యక్రమంలో భాగంగా యార్లగడ్డ సుబ్బమ్మ రజని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


అద్దంకిలో టీడీపీ జెండాను ఆవిష్కరిస్తున్న నేతలు


చీరాల టీడీపీ కార్యాలయం వద్ద పార్టీ జెండాను ఎగురవేస్తున్న కూటమి అభ్యర్థి కొండయ్య

దార్శనికుడు ఎన్టీఆర్

చీరాల, మార్చి 29: శ్రమశక్తిని గుర్తించిన దార్శనికుడు ఎన్టీ రామారావు అని కూటమి అభ్యర్థి ఎంఎం కొండయ్య అన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయం వద్ద శుక్రవారం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. టీడీపీ జెండాను కొండయ్య ఎగురవేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ చైతన్యానికి నాంది పలికిన పార్టీ టీడీపీ అని అన్నారు. వచ్చే ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించుకుని చంద్రబాబు తిరిగి ముఖ్యమంత్రి అయ్యేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు.

టీడీపీ విజయానికి కలిసికట్టుగా పనిచేయాలి

అద్దంకి, మార్చి 29: టీడీపీ విజయానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని టీ డీపీ జిల్లా ఉపాధ్యక్షుడు నాగినేని రామకృష్ణ అన్నారు. టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శుక్రవారం స్థానిక పోతురాజుగండిలోని పార్టీ కార్యాలయంలో జరిగా యి. టీడీపీ జెండాను మహిళా కౌన్సిలర్‌లు ఎగురవేశారు. కార్యక్రమంలో టీడీపీ అద్దంకి పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు చిన్ని శ్రీనివాసరావు, కఠారి నాగేశ్వరరావు, నా గినేని రామకృష్ణ, కౌన్సిలర్‌లు కంపా రజనీ, జహిరా, గుంటూరు విజయలక్ష్మి, అత్తులూరి రమేష్, లహరి, నందమూరి కళాపరిషత్ అధ్యక్షుడు మన్నం త్రిమూర్తులు, వడ్డవల్లి పూర్ణచంద్రరావు, కాకాని అశోక్, కుందారపు రామారావు, యర్రాకుల రామాంజనేయులు, బచ్చల వాసు, షేక్ మహబూబ్, కాసా పుల్లయ్య, పెంట్యాల రామాంజనేయులు, బిళ్ళపాటి రామాంజనేయులు, చిన్నవలి, నాగరాజు, రాఘవ, రహీమ్, వెంకట్రావు, రహమాన్, శివనారాయణ, కొండమ్మ, తదితరులు పాల్గొన్నారు.


మార్టూరులోని పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు , బాపట్ల ఎంపీ అభ్యర్థి టి.కృష్ణప్రసాద్

చినగంజాం:మండలంలోని పలు గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో స్వర్గీయ నందమూరి తారకరామారావు చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యాలయ ఆవరణలో మండల పార్టీ అధ్యక్షుడు పొద వీరయ్య పార్టీ జెండాను ఆవిష్కరించారు.

కార్యక్రమంలో టీడీపీ నాయకులు అబ్దుల్‌కలాం అజాద్, టి.జయరావు, సందు శ్రీనివాసరావు, కొండ్రగుంట శ్రీహరి, నక్కల వీరరాఘవులు, మోటుమర్రి రామసుబ్బారావు, నరహరి శ్రీనివాసరావు, వడ్లమూడి సత్యనారాయణ, రాజు వెంకటేశ్వరరెడ్డి, వాటుపల్లి ఏడుకొండలు, కోకి భాస్కరరెడ్డి, ఎ.లాజరు, దేవతోటి నాగరాజు, పద్మావతి, వి.వెంకయ్య, షేక్ బాజీ, చినగంజాం, నీలాయపాలెం గ్రామ సర్పంచ్‌లు రాయని ఆత్మారావు, తూమాటి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

మార్టూరు: తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం యద్దనపూడి మండల కేంద్రంలో పార్టీ జెండాను ఎగుర వేశారు. పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు నల్లపనేని రంగయ్య చౌదరి, గుదే తారక రామారావు, రావిపాటి సీతయ్య, కనపర్తి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో గుడ్‌ఫ్రైడే


అద్దంకి పట్టణంలోని పసుమర్తిపాలెం చర్చిలో ప్రార్థనలు చేస్తున్న ఫాస్టర్ యేసుబాబు

చినగంజాం, మార్చి 29: మండల పరిధిలోని గ్రామాల్లో గుడ్‌ఫ్రైడే ఆరాధనలు శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. క్రైస్తవులు అత్యంత భక్తితో జరుపుకునే గుడ్‌ఫ్రైడే రోజున ఆయా చర్చిల్లో మరణానికి ముందు క్రీస్తు శిలువపై పలికిన ఏడు మాటలను బోధించారు. సంతరావూరు, గొనసపూడి, చింతగుంపల్లి, కడవకుదురు, చినగంజాం, మున్నంవారిపాలెం, రాజుబంగారుపాలెం, మూలగానివారిపాలెం, పెదగంజాం తదితర గ్రామాల్లో గుడ్‌ఫ్రైడే పర్వదినాన్ని పురస్కరించుకుని చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆయా వేడుకల్లో క్రైస్తవులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

చీరాల: చీరాల నియోజకవర్గ పరిధిలో శుక్రవారం పలు చర్చిల్లో గుడ్ ఫ్రైడే సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. జయంతిపేటలోని లూథరన్ చర్చిలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్ పాల్గొన్నారు. వేటపాలెం మండలంలో రోమన్ క్యాథలిక్ మిషన్ చర్చి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

అద్దంకి: గుడ్ ఫ్రైడే సందర్భంగా అద్దంకి పట్టణంలోని పలు చర్చిలలో శుక్రవారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అద్దంకి పట్టణంలో శిలువ యాత్ర నిర్వహించారు. పసుమర్తిపాలెం చర్చిలో పాస్టర్ యేసుబాబు, బీక్షాలు కాలనీలోని చర్చి లో ఇటికాల యోహాన్‌ల ఆధ్వర్యంలో దేవుని వాక్యాలు బోధించారు.

ఇంకొల్లు: మండలంలో శుక్రవారం గుడ్‌ఫ్రైడే వేడుకలను క్రిస్టియన్లు వైభవంగా జరుపుకున్నారు. చర్చిలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. ప్రత్యేక ప్రార్థనలు చేశారు. క్రీస్తు బోధనలను ఆచరించాలని హితవు పలికారు. గ్రామంలో సిలువను మోస్తూ భక్తిని చాటుకున్నారు.

చీరాలటౌన్: చీరాల పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో శుక్రవారం ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు నిర్వహించారు. స్థానిక మరియమ్మపేట సెయింట్ ఆంథోనీ చర్చి ఆధ్వర్యంలో క్రీస్తు సిలువ మోసిన ఇతివృత్తాన్ని ప్రదర్శిస్తూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మతబోధకులు, క్రైస్తవులు పాల్గొన్నారు.

లోకేష్‌ను కలిసిన హీరో నిఖిల్


లోకేష్‌కు మొక్క అందజేస్తున్న హీరో నిఖిల్ సిద్ధార్థ యాదవ్

చీరాల, మార్చి 29: చీరాల టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి ఎంఎం కొండయ్య కుమారులు గౌరీఅమర్‌నాథ్, మహేంద్రనాథ్‌లతో కలసి శుక్రవారం హీరో నిఖిల్ సిద్ధార్థయాదవ్ టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను కలిశారు. నిఖిల్ పూలమొక్కను మర్యాద పూర్వకంగా లోకేష్‌కు అందజేశారు. అనంతరం లోకేష్ మెడలో పార్టీ కండువావేసి టీడీపీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా వారి మధ్య చీరాల నియోజకవర్గంతో పాటు రాష్ట్ర రాజకీయాలపై కొంతసేపు చర్చ జరిగినట్లు సమాచారం. కొండయ్య కుమారుడు గౌరీఅమర్‌నాథ్ హీరో నిఖిల్ చెల్లెలను వివాహమాడారు.

బాధితులకు సాయం

చినగంజాం, మార్చి 29: మండలంలోని సోపిరాలకు చెందిన అగ్నిప్రమాద బాధితులకు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆర్థిక సాయం అందజేశారు. గ్రామానికి చెందిన దేశంశెట్టి కృష్ణమూర్తికి చెందిన రూ.60వేల విలువ కలిగిన గడ్డివాము, మొట్టు రామారావుకు చెందిన రూ.50వేల విలువ కలిగిన గడ్డివాములు ఈనెల 9న ప్రమాదవశాత్తు జరిగిన అగ్నిప్రమాదంలో దగ్ధమయ్యాయి. ఈవిషయాన్ని టీడీపీ మండల అధ్యక్షుడు పొద వీరయ్య ఎమ్మెల్యే ఏలూరి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన ఏలూరి అగ్నిప్రమాదంలో నష్టపోయిన ఒక్కొక్కరికి రూ.పదివేలు సాయం చేశారు. ఎమ్మెల్యే ఏలూరి అందజేసిన ఆర్థిక సాయాన్ని టీడీపీ మండల అధ్యక్షుడు పొద వీరయ్య ఆధ్వర్యంలో దేశంశెట్టి కృష్ణమూర్తి, మెట్టు రామారావుకు శుక్రవారం పార్టీ కార్యాలయంలో అందజేశారు. కార్యక్రమంలో చినగంజాం, మోటుపల్లి, నీలాయపాలెం సర్పంచ్‌లు రాయని ఆత్మారావు, వడ్లమూడి సాంబశివరావు, తూమాటి శ్రీనివాసరావు, నాయకులు షేక్ జిలాని, పర్వతరెడ్డి పార్థసారిధి, తుమ్మలపెంట చిన్నా, గంటా వెంకటనారాయణ ఎం.లక్ష్మయ్య, చల్లా జీవన్, పల్లపోలు శ్రీనివాసరావు, శిఖరం సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మద్యం, బెల్ట్‌షాపులపై దృష్టి సారించాలి

పర్చూరు, మార్చి 29: ఎన్నికల నేపథ్యంలో అక్రమ మద్యం అరికట్టడంతోపాటు, బెల్ట్‌షాపులపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ ఎస్.గోవిందనాయక్ సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం పర్చూరు ఎస్‌ఈబీ కార్యాలయాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఓటర్లను ప్రభావితం చేసే తాయిలాలు, బహుమానాలు, వంటి వాటిని అరికట్టడంతో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సిబ్బందికి తగు సూచనలు చేశారు. విధుల నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్సై శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళిని అతిక్రమస్తే చర్యలు


పావులూరులో కవాతు నిర్వహిస్తున్న పోలీసు బలగాలు

ఇంకొల్లు, మార్చి 29: ఎన్నికల నియమావళిని అతిక్రమిస్తే కఠినచర్యలు తప్పవని ఎస్‌ఐ మల్లికార్జునరావు అన్నారు. మండలంలోని పావులూరు, నక్కలపాలెం గ్రామాలలో శుక్రవారం బీఎస్ఎఫ్, పోలీసు బలగాలతో కవాతు నిర్వహించారు ఈసందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున గ్రామాలలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలకు పాల్పడకుండా జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు సజావుగా జరిగేందుకు అందరూ సహకరించాలని కోరారు.

వైభవంగా సీతారాముల కల్యాణం

నూతలపాడు(పర్చూరు), మార్చి 29: మండలంలోని నూతలపాడు గ్రామంలో శుక్రవారం సీతారాములవారి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. సీతారాముల విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు నిర్వహించారు. కల్యాణ వేడుకల్లో దంపతులు పాల్గొని స్వామివార్ల కల్యాణ కార్యక్రమం చేపట్టారు. వేద పండితుల సారధ్యంలో స్వామివారి వార్షిక కల్యాణ వేడుకలు జరిగాయి. కల్యాణ వేడుకల్లో ఎమ్మెల్యే సాంబశివరావు పాల్గొని భక్తిని చాటుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వ్యాపారవేత్త విన్నకోట రవి, సతీరావమ్మ దంపతులు, తదితరులు పాల్గొన్నారు.

గొట్టిపాటికి కలిసొచ్చిన మక్కెనవారిపాలెం

» నేడు ఆగ్రామం నుంచి ఎన్నికల ప్రచారం ప్రారంభం

అద్దంకి, మార్చి29: రాజకీయ నాయకులకు ఎన్నికల ప్రచారం ప్రారంభించేందుకు సెంటిమెంట్‌లను ఎక్కువగా పాటిస్తుంటారు. ఈక్రమంలో గొట్టిపాటి రవికుమార్‌కు సంతమాగులూరు మండలం మక్కెనవారిపాలెం కలిసివచ్చింది. గత నాలుగు సార్లు మక్కెనవారిపాలెం నుంచి ఎన్నికల ప్రచారం ప్రారంభించి వరుస విజయాలు సాధించారు. మార్టూరు నియోజకవర్గం నుంచి 2004లో తొలిసారి పోటీచేసి గెలుపొందారు. ఆతర్వాత నియోజకవర్గం రద్దు కావటంతో 2009 నుంచి వరుసగా అద్దంకి నియోజకవర్గం నుంచి పోటీచేసి గెలుస్తున్నారు.

5వ సారి పోటీచేస్తున్న రవికుమార్ శనివారం ఎన్నికల ప్రచారం మక్కెనవారిపాలెం నుంచి ప్రారంభిస్తున్నా రు. దేవాలయంలో ప్రత్యేక పూజల అనంతరం ప్రచారం ప్రారంభించనున్నారు. ఐదవసారి కూడా గొట్టిపాటికి మక్కెనవారిపాలెం సెంటిమెంట్ బాగా కలిసివచ్చి అత్యధిక మెజార్టీ తో గెలుస్తారన్న విశ్వాసాన్ని టీడీపీ శ్రేణులు వ్యక్తం చేస్తున్నారు.

రాతి ముఖమండపం నిర్మాణానికి విరాళం

అద్దంకి, మార్చి 29: శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి దేవాలయంలో రాతి ముఖ మండపం నిర్మాణానికి భక్తులు రూ.3 లక్షలు అందజేశారు. ఒంగోలుకు చెందిన మన్నం వీరాంజనేయులు జ్ఞాపకార్థం కుమార్తెలు అనూరాధ, అనుపమ, అనురూపలు శుక్రవారం దేవస్థానం సిబ్బంది కి విరాళం అందజేశారు.

అడుగంటిన మంచినీటి చెరువులు

» ఉన్ననీరు కలుషితం.. ఆపై దుర్గంధం
» ఆ నీటితోనే కాలం వెల్లబుచ్చుతున్న ప్రజలు

పర్చూరు, మార్చి 29: పర్చూరు నియోజకర్గంలో తాగునీటి చెరువులు అడుగంటుతున్నాయి. ఇప్పటికే పలు గ్రామాల్లో పూర్తిగా అడుగంటగా కొన్ని చెరువుల్లో రేపో మాపో అన్నట్లుగా పరిస్థితి ఉంది. ఉన్న అరాకొరా నీరు కాస్త రంగుమారి కలుషితంగా ఉన్నాయి. దీనికి తోడు దుర్గంధం వెదజల్లటంతో గత్యంతరం లేక అదే నీటితో కాలం వెల్లబుచ్చాల్సిన దుస్థితి నెలకొంది. చెరువుల్లో ప్రస్తుతం ఉన్ననీటిని ఆయా పంచాయతీల కుళాయిల ద్వారా రెండు నుంచి మూడు రోజులకు ఒక సారి సరఫరా చేస్తున్నారు. దీంతోపాటు వేసవి నేపథ్యంలో రోజు రోజుకు పెరుగుతున్న ఎండ తీవ్రతకు చెరువుల్లో ఉన్న కొద్దిపాటి నీరుకాస్త అడుగుంటంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే చెరువుల్లో ఉన్న నీరు కాస్త కలుషితంగా మారిపోవటంతో ఆయా గ్రామాల ప్రజలు తాగునీటిని కొనుగోలు చేసుకుంటున్నారు. నిరుపేదలు మాత్రం పంచాయతీల ద్వారా సరఫరా చేస్తున్న కలుషిత నీటితోనే సరిపెట్టుకుంటున్నారు.

పొంచిఉన్న నీటి ఎద్దడి...

ఇప్పటికే అనేక గ్రామాల్లో చెరువులు అడుగంటడం, ఉన్న నీరుకాస్త రంగుమారి కలుషితంగా తయారు కావటంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. చెరువులను నింపుకుందామన్నా ఎక్కడా అందుబాటులో నీరు లేకపోవటంతో ఏమిచేయాలో పాలుపోని స్థితిలో ఉన్నారు. పర్చూరు నియోజకవర్గ పరిధిలో ఎస్ఎస్‌పీ పరిధిలో 63, కేడబ్ల్యూసీ పరిధిలో 18 ఉన్నాయి. దాదాపు ఉన్న అన్నీ చెరువులు అడుగంటి పోయి కనిపిస్తున్నాయి.


నాగులపాలెంలో ఎండిపోయిన మంచినీటి చెరువు

మూగ జీవుల పరిస్థితి దయనీయం...

ఓ పక్క మండే ఎండలు, మరో పక్క చెరువుల్లో నీరు అడుగంటడం, పంచాయతీల ద్వారా నీరు సక్రమంగా సరఫరా కాకపోటంతో చాలీ చాలని నీటితో మూగజీవాల పరిస్థితి దయనీయంగా మారింది.


పర్చూరు చెరువులో రంగుమారి అరకొరగా ఉన్న నీరు

ప్రస్తుతం నీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకొని వారం రోజుల్లో తాగునీటి అవసరాల కోసం నీటిని విడుదల చేస్తామని అధికారులు ప్రకటించారు. అయితే పర్చూరు ప్రాంతం సాగర్ కాలువ ఆయకట్టు చివరి ప్రాంతం కావటం, ఉన్న సాగర్ కెనాల్‌లలో చిల్లచెట్లు పెరిగి పోవటంతో నీటి సరఫరా ప్రశ్నార్థకంగా మారింది.

అధికారులు సకాలంలో స్పందించి, ప్రత్యేక చొరవ చూపితే తప్ప చెరువులకు పూర్తిస్థాయిలో నీరు చేరే పరిస్థితి లేదు. కలెక్టర్ ప్రత్యేక దృష్టిసారించి ఆయకట్టు చివర ఉన్న పర్చూరు ప్రాంత చెరువులకు నీటిని నింపితేనే వేసవి గండం నుంచి ప్రజలు బయట పడే అవకాశం ఉంది. ఆదిశగా జిల్లా అధికారులు దృష్టిసారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

రాబోయేది కూటమి ప్రభుత్వమే!

పంగులూరు, మార్చి 29: రాబోయేది కూటమి ప్రభుత్వమేనని ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు నాలుగు వేల రూపాయల పెన్షనుపై తొలి సంతకం చేస్తారని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. ఈవిషయమై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. శుక్రవారం ముప్పవరంలోని పార్టీ కార్యాలయంలో జాగర్లమూడివారిపాలెం, అలవలపాడు, తక్కెళ్లపాడు, నూజెళ్లపల్లి, మల్లవరం, కొండమూరు గ్రామాలకు చెందిన పార్టీ నేతలతో విడివిడిగా రవికుమార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం మ్యానిఫెస్టోలో ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలపై ఇంటింటా ప్రచారం చేయాలన్నారు. సంక్షేమం పేరిట రాష్ట్రాన్ని రూ.10 లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి నెట్టిన ఏకైక ముఖ్యమంత్రి జగన్ రెడ్డేనని పేర్కొన్నారు. ఉపాధి లేక రాష్ట్ర యువత భవిత పూర్తిగా అంధకారంలోకి వెళ్లిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. మరలా జగన్ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో ఎవరూ బతికే పరిస్థితి ఉండదన్నారు. ఎన్‌డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే చంద్రబాబు డీఎస్సీని ప్రకటించి నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పిస్తారన్నారు. మే 13 న జరగనున్న ఎన్నికల పోలింగ్‌లో ఓటు అనే ఆయుధంతో జగన్ పాలనకు చరమగీతం పాడేందుకు టీడీపీ శ్రేణులు గ్రామాలలో ప్రజలను సమాయత్తం చేయాలని రవికుమార్ పిలుపునిచ్చారు.

విద్యార్థికి ఆర్థికసాయం

అద్దంకి, మార్చి 29: వైద్య ఖర్చుల కోసం విద్యార్థికి రూ.15,016ల ఆర్థిక సహాయాన్ని విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో సమకూర్చి ఫోన్‌పే ద్వారా శుక్రవారం పంపించారు. చిత్తూరు జిల్లా గుడిపాలకు చెందిన భాస్కరాచారి కార్పెంటర్‌గా జీవనం సాగిస్తున్నాడు. కుమారుడు కురుముల సూర్యం డిగ్రీ రెండవ సంవత్సరం చదువుతున్నాడు. నరాలు, కీళ్ళ వ్యాధితో బాధపడుతుండగా ఆస్తులు అమ్మి సుమారు రూ.10 లక్షలు ఖర్చు చేశారు. ఇంకా నగదు అవసరమని తెలుసుకున్న ఉమ్మడి ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు చెన్నుపల్లి శ్రీనివాసాచారి, ఆర్గనైజింగ్ సెక్రటరీ కుందుర్తి సీతారామాంజనేయులు, రాష్ట్ర కార్యదర్శి పొన్నపల్లి బ్రహ్మానందంల ద్వారా రూ.15,016 సేకరించి ఫోన్ పే చేశారు.

పొంచిఉన్న తాగునీటి ఎద్దడి

ఇంకొల్లు, మార్చి 29: ఇంకొల్లులో మంచినీటి చెరువులు అడుగంటుతున్నాయి. గ్రామానికి మంచినీటి అందించే పెద్దచెరువు, నాగులచెరువులలో నీరు పూర్తిస్థాయిలో తగ్గింది. మరో వారం రోజులకు మించి నీటిసరఫరా జరగని పరిస్థితి నెలకొంది. సాగర్ జలాలతో చెరువులను నింపకపోతే వేసవిలో నీటి ఎద్దడి సమస్య తీవ్రమవుతుందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే మండలంలోని కొన్ని గ్రామాలలో ట్యాంకర్లతో నీటిని తెచ్చుకునే పరిస్థితి నెలకొంది. అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి ఇంకొల్లులోని రెండు మంచినీటి చెరువులను పూర్తిస్థా యిలో సాగర్ జలాలతో నింపకపోతే తీవ్రఇబ్బందులు ఎదుర్కోవల్సి వస్తుందని పేర్కొన్నారు.

అరాచక పాలనను అంతమొందించాలి

» ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్

పంగులూరు, మార్చి 29: అరాచక, అవినీతి, దుర్మార్గపు పాలన బారి నుంచి రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు టీడీపీని ఆదరించాలని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని ముప్పవరం గ్రామంలోగల పార్టీ కార్యాలయంలో టీడీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగువాడి ఆత్మగౌరవ ప్రతీక, సామాన్యుడి గొంతుకగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిందని చెప్పారు. టీడీపీ అధికారం కోసమో, స్వలాభం కోసమో ఆవిర్భవించిన పార్టీ కాదన్నారు. నాలుగు గోడల మధ్యకే పరిమితమైన రాజకీయం తెలుగుదేశం ఆవిర్భావంతో సామాన్యుని ముంగిటకు చేరిందన్నారు.

మదరాసి పరదాల మాటున మగ్గిపోతున్న తెలుగుజాతి ఔన్నత్యానికి టీడీపీ ఆవిర్భావం ద్వారా ఎన్టీఆర్ వెలుగును ప్రసాదించారన్నారు. చంద్రబాబు హయాంలో ఆ వెలుగు విశ్వవ్యాపితం అయ్యిందన్నారు. ఎన్నో సవాళ్లను, ప్రతికూల పరిస్థితులను తట్టుకుని మనుగడ సాగించడం తెలుగుదేశం పార్టీకే చెల్లిందన్నారు. నేడు చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్, బీసీ డిక్లరేషన్, కలలకు రెక్కలు వంటి పథకాలు అన్నివర్గాల ప్రజలకు ఉపయుక్తంగా ఉండేవన్నారు. రాష్ట్ర సంక్షేమం కోసం, అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు రావూరి రమేష్, కేవీ సుబ్బారావు, బాలిన రామసుబ్బారావు, ఏడుకొండలు, కర్రి పరమేష్, చింతల సహదేవుడు, ఆదిశేఖర్, మస్తాన్‌వలి, వరపర్ల సుబ్బారావు, ఆదిరెడ్డి, చిన్నా, రవి, గరిమిడి జగన్, కోమటి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.


ముప్పవరంలో టీడీపీ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే రవికుమార్


ఎమ్మెల్యే రవికుమార్‌ను కలిసి సంఘీభావం తెలుపుతున్న వైసీపీ అద్దంకి పట్టణ నేతలు

టీడీపీలో చేరిన వైసీపీ అద్దంకి పట్టణ నేతలు

అద్దంకి, మార్చి 29: అద్దంకి పట్టణంలో పలు సామాజిక వర్గాలకు చెందిన వైసీపీ నేతలు శుక్రవారం పీడీసీసీ బ్యాంక్ మాజీ డైరెక్టర్ సంది రెడ్డి రమేష్, 19వ వార్డు కౌన్సిలర్ యేజెండ్ల నాగరాజు ఆధ్వర్యంలో జొన్నతాళి వద్ద క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే రవికుమార్‌ను కలిసి సంఘీభావం తెలిపారు. వచ్చే ఎన్నికలలో టీడీపీ విజయానికి కృషి చేస్తామని తెలిపారు. ఇక్కుర్తి కొండలు, కావూరి నాగమ్మ, దామా భాస్కర్, అద్దంకి హనుమంతరావు, బత్తుల మోహనరావు, పులగల రామయ్య, గోరంట్ల కోటేశ్వరరావు, గోరంట్ల కోటేశ్వరరావు, దేవరకొండ వీరాంజనేయులు, వీరగంధం వెంకటరావుతో పాటు పెద్ద సంఖ్యలో వెళ్ళి ఎమ్మెల్యే రవికుమార్‌ను కలిసి సంఘీభావం తెలిపారు.

టీడీపీలో చేరిన వైసీపీ ద్రోణాదుల నేతలు

మార్టూరు, మార్చి 29: మండలంలోని ద్రోణాదులకు చెందిన వైసీపీ నేతలు తెలుగుదేశం పార్టీలో చేరారు. శుక్రవారం మండలంలోని ఇసుకదర్శిలో గల క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సమక్షంలో పార్టీలో చేరారు. మాజీ సొసైటీ అధ్యక్షుడు, పాల కేంద్రం అధ్యక్షుడు పావులూరి మార్కెండేయులు, మూడవ వార్డు మెంబరు పాలెపోగు దిబ్బయ్య, ఆవుల దానయ్య, వెంపరాల హరీష్, వెంపరాల అజయ్‌కుమార్, మాచవరపు నాగేశ్వరరావు, కందుల అఖిల్, పల్లెపోగు రమణయ్య, పల్లెపోగు రాంబాబు, గోగుమళ్ల రామారావు తదితరులు పార్టీలో చేరారు.

ఈసం దర్భంగా వారితో ఏలూరి మాట్లాడుతూ అందరూ సమన్వయంతో పనిచేసి వచ్చే ఎన్నికలలో గ్రామంలో టీడీపీకి మంచి మెజారిటీ తీసుకురావాలన్నారు.


ఏలూరి సమక్షంలో పార్టీలో చేరిన ద్రోణాదుల వైసీపీ నేతలు

టీడీడీలో చేరిన నాయీబ్రాహ్మణులు


ఏలూరి సమక్షంలో చేరిన నాయీబ్రాహ్మణులు

చినగంజాం, మార్చి 29: చినగంజాం గ్రామ పంచాయతీ పరిధిలోని చుండిబజారుకు చెందిన వైసీపీ నాయీబ్రాహ్మణులు శుక్రవారం రాత్రి మార్టూరు మండలం ఇసుకదర్శిలోని ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో శుక్రవారం టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. రాష్ట్ర నాయీబ్రాహ్మణ వాయిద్య కళాకారుల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు మాచవరపు రామాంజనేయులు, చినగంజాం నాయీబ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు కొండపాటూరి వెంకటేష్, ఉపాధ్యక్షుడు మాచవరపు బాలసుబ్రమణ్యం, మాచవరపు కృష్ణ, మాచవరపు ఆంజనేయులు, మాచవరపు శ్రీనివాసులు, మల్లికార్జున, లక్ష్మయ్య, ఎం.వెంకటరత్నం, ఎం.అనూష, ఎం.సీతామహాలక్ష్మి, కొండపాటూరి మాధవి, మార్కాపురం నాగేశ్వరి, మాచవరపు వెంకటేశ్వర్లు తదితరులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సమక్షంలో టీడీపీలో చేరారు.

15 కుటుంబాలకు ఎమ్మెల్యే టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు పొద వీరయ్య, మోటుమర్రి రామసుబ్బారావు, సందు శ్రీనివాసరావు, టి.జయరావు, నరహరి శ్రీనివాసరావు, టి.చిన్నా, కె.రాముడు, గంటా వెంకటనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



స్థలాన్ని కబ్జా చేసేందుకు చదును చేసిన ప్రభుత్వ స్థలం

రూ.30కోట్ల స్థలంపై కన్ను

- చేపల మార్కెట్ పేరుతో చదును చేసిన వైసీపీ నేత
- కనిగిరిలో ఎకరా భూమిని కాజేసేందుకు పన్నాగం
- పట్టించుకోని మున్సిపల్ కమిషనర్

కనిగిరి, మార్చి 29 : కనిగిరిలో గుట్టుచప్పుడు కాకుండా వైసీపీ నేతలు కబ్జాలకు తెగబడుతున్నారు. పట్టణంలో రూ.30కోట్ల విలువైన భూమిపై కన్నేసిన అధికారపార్టీ ప్రజాప్రతినిధి దానిని కాజేసేందుకు ఎత్తులు వేస్తున్నారు. అందుకు కొత్తగా రంగంలోకి వచ్చిన వైసీపీ కీలక నేత కూడా సహకరిస్తున్నారు. యంత్రాంగం ఎన్నికల పనుల్లో ఉండగా సందట్లో సడేమియా అన్నట్లు ఆక్రమణకు సిద్ధమయ్యారు. గతంలో పట్టణంలో ఆక్రమణల పరంపర ముమ్మరంగా కొనసాగింది. ఆ సమయంలో ఎస్పీ మలికగర్గ్ భూకబ్జాలపై సిట్ విచారణకు ఆదేశాలు జారీచేశారు. దీంతో పోలీసుల యంత్రాంగం ఆక్రమణదారులపై దృష్టిసారించింది. దీంతో వారు వెనక్కితగ్గటంతో కబ్జాలకు బ్రేక్ పడింది. తాజాగా ఎన్నికల నేపథ్యంలో కోడ్ రావటంతో ప్రభుత్వ శాఖల అధికారులతోపాటు ముఖ్యంగా పోలీసులు ఆయా పనుల్లో నిమగ్నమై ఉన్నారు. ఇదేఅదనుగా భావించిన వైసీపీ నేతలు తిరిగి భూకబ్జాలకు పాల్పడుతున్నారు. కనిగిరి మున్సిపాల్టీ పరిధిలోని పామూరు రోడ్డులోని కొత్తూరు వద్ద ఆంజనేయస్వామి దేవాలయానికి పక్కన ఉన్న ఎంతో విలువైన ఎకరా ప్రభుత్వ భూమిని కబ్జా చేసేందుకు ముఖ్య నేత పన్నాగం పన్నారు. టీడీపీ అభ్యర్థి ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఆ భూమిని మున్సిపల్ కార్యాలయం ఏర్పాటుకు కేటాయించారు. కార్యాలయం నిర్మాణం కోసం రూ.కోటి అంచనాలతో టెండర్ కూడా పిలిచారు. ఇంతలో 2014లో ఎన్నికలు రావటంతో మున్సిపల్ కార్యాలయం నిర్మాణానికి బ్రేక్ పడింది. ఆ తర్వాత 2014 నుంచి అధికారంలో ఉన్న నేతలు కానీ, ఆ తర్వాత 2019 అధికారంలో ఉన్న నేతలు కానీ మున్సిపల్ కార్యాలయం నిర్మాణం కోసం ప్రయత్నమే చేయలేదు. అలా ఆగిపోయిన మున్సిపల్ కార్యాలయ స్థలంపై ప్రస్తుత అధికారపార్టీ ముఖ్యనేత అండతో ఓ ప్రజాప్రతినిధి చేపల మార్కెట్ పేరుతో కబ్జా చేసేందుకు ఎత్తుగడ వేసినట్లు నగరంలో ప్రచారం నడుస్తోంది. ఇంత జరుగుతున్నా మున్సిపల్ కమిషనర్ పట్టించుకోకపోవటం విమర్శలకు తావిస్తోంది. ఎన్నికలు సమీపిస్తుండటంతో ఆక్రమణకు సిద్ధమైన ప్రజాప్రతినిధి ప్రాపకం కోసం సదరు వైసీపీ ముఖ్య నేత కబ్జాకు అండగా నిలిచినట్లు ప్రజల నుంచి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.



షట్టరును తొలగించిన దృశ్యం



ఆధారాలు సేకరిస్తున్న క్లూస్ టీం

షట్టర్ పగులగొట్టి సెల్‌ఫోన్లు చోరీ

- రూ.25లక్షల విలువైన సొత్తు అపహరణ
- సంఘటనా స్థలాన్ని పరిశీలించిన ఏఎస్పీ

ఒంగోలు(క్రైం), మార్చి 29 : పోలీసు కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న సెల్‌ఫోన్ దుకాణం షట్టర్ పగులకొట్టి సమారు రూ.25లక్షల విలువైన సొత్తును దొంగలు అపహరించుకెళ్లారు. ఈ ఘటన నగరంలోని కర్నూల్ రోడ్డు పవర్ ఆఫీస్ ఎదురుగా ఉన్న అక్షిత మొబైల్ షాప్‌లో శుక్రవారం తెల్లవారు జామున జరిగింది. శ్రీనగర్‌కాలనీలో నివాసం ఉంటున్న ఏ.శ్రీను గత 12 ఏళ్లుగా సెల్‌ఫోన్ దుకాణం నిర్వహిస్తున్నారు. గురువారం రాత్రి 10.35కు దుకాణం మూసేశారు. శుక్రవారం ఉదయం ఆరు గంటలకు ఆయనకు దుకాణం షట్టర్ తీసి ఉందని ఫోన్ వచ్చింది. దీంతో హడావుడిగా అక్కడకు వెళ్లి పరిశీలించగా దొంగలు చొరబడి సెల్‌ఫోన్‌లు ఎత్తుకెళ్లినట్లు గుర్తించారు. ఆ మేరకు పోలీసులకు ఫిర్యాదుచేయగా ఏఎస్పీ క్రైమ్స్ శ్రీధర్‌రావు, తాలూకా సీఐ భక్తవత్సలరెడ్డి తన సిబ్బందితో వచ్చి పరిశీలించి కేసు నమోదు చేశారు. 86 ఖరీదైన సెల్‌ఫోన్లు, రూ.3.72 లక్షలు నగదు అపహరణకు గురైనట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. మొత్తం సొత్తు విలువ రూ.25 లక్షలు ఉంటుందని తెలిపారు.

ఐదు నిమిషాలలో చోరీ

సీసీ ఫుటేజి ఆధారంగా పరిశీలిస్తే మొత్తం ముగ్గురు వ్యక్తులు సెల్‌ఫోన్ దుకాణం దగ్గరకు వచ్చారు. ముగ్గురు కలిసి బలవతంగా షట్టర్‌ను పైకి లేపారు. ఒకరు రోడ్డుపైన పహారా కాస్తుండగా ఇద్దరు దుకాణంలోకి చొరబడి కేవలం మూడు నిమిషాల్లో సెల్‌ఫోన్లు నగదు గోతంలో వేసుకొని పరారయ్యారు.

తెల్లవారుజామున మూడు గంటలకు చోరీ

ఎస్పీ కార్యాలయం, పక్కనే తాలూకా పోలీసుస్టేషన్, దాని పక్కనే ఒంగోలు రూరల్ సర్కిల్ కార్యాలయం ఉన్నాయి. వీటికి సమారుగా రెండు వందల మీటర్ల దూరంలో కర్నూల్ రోడ్డుపై సెల్‌ఫోన్ దుకాణం ఉంది. రాత్రి 3గంటల సమయంలో దొంగలు రెచ్చిపోయారు. అంతేకాదు రోడ్డు పక్కనే దుకాణం ఉండటం గమనార్హం. రాత్రులు గస్తీ ఉంటే దొంగలు రోడ్డుపైన ఉన్న దుకాణంలో చోరీకి పాల్పడటం పట్ల సర్వత్ర విమర్శలు వినవస్తున్నాయి.

ఒంగోలులో వార్డు వలంటీర్‌పై వేటు

ఒంగోలు (కార్పొరేషన్), మార్చి 29: ఎన్నికల నియమావళికి వ్యతిరేకంగా వైసీపీ ప్రచారంలో పాల్గొన్న వార్డు వలంటీర్‌ను తొలగిస్తూ కమిషనరు జశ్వంత్‌రావు ఆదేశాలు జారీచేశారు. వార్డు వలంటీర్లు ఎలాంటి రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొనకూడదని, అలాగే పార్టీలకు దూరంగా ఉండాలని ఎన్నికల కమిషన్ ఆదేశించగా, నిబంధనలకు విరుద్ధంగా నగరంలోని నెహ్రూనగర్, క్లస్టర్ నెం.సి14 వలంటీర్ టి.అజయ్‌బాబు వైసీపీ ప్రచారంలో తిరగాడు. దానిని తెలుగుదేశం పార్టీ నాయకులు పి.అనీల్‌కుమార్ కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై విచారణ చేసిన కమిషనరు అజయ్‌బాబు వైసీపీ కార్యక్రమాల్లో పాల్గొన్నట్లు రుజువు కావడంతో విధుల నుంచి తొలగించారు.

ప్రకాశం టీం సిద్ధం

లోక్‌సభకు మాగుంట...

దర్శికి గొట్టిపాటి శ్రీలక్ష్మి...

మొత్తంగా స్థానికత, సమర్థత, ప్రజాసంబంధాలే ప్రామాణికం

వైసీపీలో ఐదుచోట్ల స్థానికేతరులే అభ్యర్థులు

మాగుంటపై పోటీకి తిరుపతి జిల్లా నుంచి దిగుమతి



టీడీపీ ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసుల రెడ్డి | వైసీపీ ఎంపీ అభ్యర్థి భాస్కర్ రెడ్డి | దర్శి టీడీపీ అభ్యర్థి లక్ష్మి | దర్శి వైసీపీ అభ్యర్థి శివ ప్రసాద రెడ్డి

ఎన్నికల బరి కోసం ప్రకాశం టీం సిద్ధమైంది. రెండు పార్టీల అభ్యర్థులు ఖరారయ్యారు. కొన్ని చేర్పులు, మార్పులు మధ్యలో జరిగినప్పటికీ అధికార వైసీపీ జిల్లాలో అభ్యర్థుల ఎంపికలో ముందున్నా స్థానికతను పట్టించుకోలేదు. ఆ పార్టీ అభ్యర్థుల్లో స్థానికేతరులే అధికం. అయితే టీడీపీ అభ్యర్థుల ఎంపికలో స్థానికతకు, సమర్థతకు, ప్రజాసంబంధాలు కల్గి ఉండటం అనే కీలక అంశాలకు ప్రాధాన్యత ఇచ్చినట్లు తేటతెల్లమైంది. అధికార వైసీపీ ఇలాంటి అంశాలకు ఏమాత్రం ప్రాధాన్యత ఇవ్వకుండా ఆర్థిక స్తోమత, ఇతర సిఫార్సులే ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేయటం విశేషం.

(ఆంధ్రజ్యోతి, ఒంగోలు)

ఒంగోలు లోక్‌సభ, దర్శి అసెంబ్లీ అభ్యర్థి ఎంపికతో ప్రకాశం జిల్లాలో టీడీపీ కూటమి అభ్యర్థుల ఎంపిక పూర్తయింది. ఒంగోలు లోక్‌సభ టీడీపీ అభ్యర్థిగా సిట్టింగ్ ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, దర్శి అసెంబ్లీ అభ్యర్థిగా మాజీ మంత్రి దివంగత గొట్టిపాటి హనుమంతరావు మనమరాలు డాక్టర్ లక్ష్మీని టీడీపీ అధిష్ఠానం ఖరారు చేసింది. ఆ మేరకు వారిద్దరి పేర్లను శుక్రవారం ప్రకటించారు. దీంతో ఒంగోలు లోక్‌సభ పరిధిలోని ఏడు అసెంబ్లీ స్థానాల అభ్యర్థులతో పాటు జిల్లాలో ఉన్న సంతనూతలపాడు అసెంబ్లీ అభ్యర్థుల ఎంపికను టీడీపీ పూర్తి చేసుకుంది.

మాగుంటను కాదని..

ఒంగోలు లోక్‌సభ అభ్యర్థిగా సిట్టింగ్ ఎంపీ మాగుంటను వైసీపీ తోసిపుచ్చింది. గత 34 సంవత్సరాలుగా ఒంగోలు లోక్‌సభ ప్రజలను నమ్ముకొని వారి ఆదరణే శ్రీరామరక్షగా మాగుంట కుటుంబం రాజకీయం చేస్తుంది. వారిని కాదని ఎక్కడో తిరుపతి జిల్లా, చంద్రగిరిలో ఎమ్మెల్యేగా ఉన్న చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని వైసీపీ రంగంలోకి తెచ్చింది. గతంలో టీడీపీ నుంచి వెళ్లిపోయినా స్థానికత, ప్రజాసంబంధాలే దీటుగా మాగుంటకు తెలుగుదేశం పార్టీ అవకాశం ఇచ్చి రంగంలోకి తెచ్చింది. ఇక విభజన ప్రకాశం జిల్లాలో ఎనిమిది అసెంబ్లీ స్థానాలు ఉండగా అందులో ఐదు అసెంబ్లీ స్థానాల్లో ఆర్థిక స్తోమతే ప్రామాణికంగా స్థానికేతరులను వైసీపీ రంగంలోకి దింపింది. గిద్దలూరు అభ్యర్థి మార్కాపురం నివాసి కాగా, ఎర్రగొండపాలెం అభ్యర్థి కొండపి నియోజకవర్గ వాసి. దర్శిలో పోటీలో ఉన్న అభ్యర్థి స్వస్థలం సంతనూతలపాడు నియోజకవర్గం. కొండపి అభ్యర్థి సురేష్ స్వస్థలం మార్కాపురం నియోజకవర్గం. అలాగే ఆయన కర్నూల్‌ను స్వస్థలంగా చెప్పుకుంటారు. సంతనూతలపాడులో పోటీలో ఉన్న మేరుగ నాగార్జున స్వస్థలం ఎక్కడో ఎవరికీ తెలియదు. గత ఎన్నికల్లో ఉమ్మడి గుంటూరు జిల్లా వేమూరులో గెలిచిన ఆయన్ను ప్రస్తుతం సంతనూతలపాడులో రంగంలో దించారు. ఇక ఒంగోలు అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే బాలినేనికి అవకాశం ఇచ్చిన ఆ పార్టీ కనిగిరిలో నియోజకవర్గ వాసికే అవకాశం ఇచ్చింది.

టీడీపీలో విధేయతకే పట్టం

తెలుగుదేశం పార్టీ మాత్రం ప్రజాభిప్రాయం సేకరించి వారి అభిప్రాయాన్ని గౌరవిస్తూ స్థానికులనే రంగంలోకి దింపింది. దానికితోడు సమర్థత, స్థానిక ప్రజలతో మమేకమై ఉండటం, పార్టీ పట్ల అంకితభావంతో నడవటం తదితర అంశాల ఆధారంగా టీడీపీ అభ్యర్థులను ఎంపిక చేసింది. ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్దన్ 2009 నుంచి ఒంగోలులో ఉంటూ ఇప్పటికీ మూడు పర్యాయాలు ఇక్కడి నుంచి పోటీ చేశారు. కొండపి అభ్యర్థి స్వామి ఆ నియోజకవర్గ వాసి. రెండు పర్యాయాలు గెలుపొంది ఉన్నారు. కనిగిరి టీడీపీ అభ్యర్థి డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి కనిగిరి నియోజకవర్గ వాసి. 2009లో అక్కడ ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2019 ఎన్నికల్లో టీడీపీలో చేరినప్పటి నుంచి స్థానిక ప్రజలతో పూర్తిగా మమేకమవ్వటమే కాక పార్టీ కార్యక్రమాల వ్యవహారాల్లో ప్రథమస్థానంలో నిలిచారు. గిద్దలూరు అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి స్థానికుడే. 2014లో ఒకసారి గెలుపొందిన ఆయన 2019లో ఓడిపోయినా నియోజకవర్గ ప్రజలతో మమేకమై ఉన్నారు. మార్కాపురం అభ్యర్థి కందుల నారాయణరెడ్డి మార్కాపురం నివాసే. ప్రస్తుతం ఐదవసారి నియోజకవర్గంలో పోటీ చేస్తున్నారు. ఎర్రగొండపాలెం అభ్యర్థి ఎరిక్షన్‌బాబు దళిత నాయకుడిగా టీడీపీ పక్షాన అంకితమై పోరాటాలు చేస్తున్న నేతగా గుర్తింపు ఉంది. నిజానికి ఆయన కనిగిరివాసి అయినప్పటికీ వైపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జిగా నియమితులైన తర్వాత అక్కడే ఉంటూ ప్రజలతో పూర్తిగా మమేకమై ఉన్నారు. ఎస్ఎన్‌పాడు అభ్యర్థి బీఎన్ విజయ్‌కుమార్ జిల్లాలోని కంభం మండలం వాసి. 2008లో రాజకీయ అరంగ్రేటం చేసినప్పటి నుంచి సంతనూతలపాడునే అంటిపెట్టుకొని రాజకీయం చేస్తున్నారు.

గెలిచినా ఓడినా నియోజకవర్గాన్ని వదలలేదు. ప్రస్తుతం దర్శి అభ్యర్థిగా ఎంపికైన గొట్టిపాటి లక్ష్మీ ఉమ్మడి జిల్లా ప్రజలకు సుపరిచితుడైన దివంగత నేత గొట్టిపాటి హనుమంతరావు మనమరాలు. మార్టూరులో రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలుపొందిన గొట్టిపాటి నర్సయ్య కుమార్తె. యద్దనపూడి గ్రామానికి చెందిన ప్రస్తుతం నర్సరావుపేటలో ఉన్నా రాజకీయంగా జిల్లా వాసి కావటం దర్శి నియోజకవర్గంతో ఆమె తాత, తండ్రికి బలమైన సంబంధాలు ఉండటంతోనే టీడీపీ ఆమెను ఎంపిక చేయటానికి ప్రధాన కారణం.

పసుపు జెండా రెపరెప

ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవం

పలుచోట్ల జెండావిష్కరణలు

ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాల శ్రేణులకు పిలుపు



టీడీపీ ఆవిర్భావం సందర్భంగా కేక్‌కట్ చేస్తున్న నేతలు

ఒంగోలు, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): జిల్లావ్యాప్తంగా శుక్రవారం పసుపు జెండాలు రెపరెపలాడాయి. తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆ పార్టీశ్రేణులు ఘనంగా నిర్వహించాయి. సార్వత్రిక ఎన్నికల కోడ్ అమలులో ఉండటంతో వివిధ పట్టణాలు, మండల కేంద్రాల్లోని పార్టీ కార్యాలయాల్లో జెండా ఆవిష్కరణలు, కేక్ కటింగ్‌లు చేశారు. సభలు, సమావేశాలు నిర్వహించారు. కొన్ని నియోజకవర్గాల్లో స్థానిక ఎన్నికల అధికారుల నుంచి అనుమతులు తీసుకొని గ్రామ, గ్రామాన ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. టీడీపీ ముఖ్యనేతలు తమ తమ ప్రాంతాల్లో జరిగిన ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఆవిర్భావం నుంచి పార్టీ పరంగా, అధికారంలో ఉన్నప్పుడు ప్రభుత్వపరంగా తెలుగు జాతికి చేసిన సేవలను కొనియాడారు. అటు ఉమ్మడి రాష్ట్రంలోనూ, ఇటు విభజిత ఏపీ అభివృద్ధికి, పేదల సంక్షేమానికి నాడు ఎన్టీఆర్, తర్వాత చంద్రబాబు చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. ప్రస్తుతం రాష్ట్రంలో జగన్ ప్రభుత్వ అరాచక, అవినీతి పాలన నుంచి ప్రజలకు విముక్తి కలిగించడానికి, రాష్ట్ర అభివృద్ధికి వచ్చే ఎన్నికల్లో తిరిగి టీడీపీ గెలుపు చారిత్రక అవసరంగా పేర్కొన్నారు. ఈ వాస్తవాలను ప్రజలకు వివరించి వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పార్టీశ్రేణులు పనిచేయాలని పిలుపునిచ్చారు. ఒంగోలులోని గుంటూరు రోడ్డులో ఉన్న టీడీపీ కార్యాలయంలో పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గరటయ్యలు పాల్గొన్నారు. భాగ్యనగర్‌లోని పార్లమెంట్ కార్యాలయం వద్ద పార్లమెంట్ అధ్యక్షుడు నూకసాని బాలాజీ జెండా ఆవిష్కరణ చేయగా ఎంపీ మాగుంట ఇతర ముఖ్యనేతలు పాల్గొన్నారు. కొండపి నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో పార్టీ ఆవిర్భావ వేడుకలు జరగ్గా తూర్పునాయుడుపాలెంతోపాటు సింగరాయకొండలో పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి దామచర్ల సత్య పాల్గొన్నారు. ఎస్ఎన్‌పాడు నియోజకవర్గ కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బీఎస్ విజయకుమార్ పాల్గొనగా కనిగిరిలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, గిద్దలూరులో మాజీ ఎమ్మెల్యే ఎం.అశోక్‌రెడ్డి, మార్కాపురంలో మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, వైపాలెంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ డాక్టర్ మన్నె రవీంద్ర, దర్శిలో నియోజకవర్గ ఇన్‌చార్జీ గోరంట్ల రవికుమార్, మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావులు పార్టీ ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్నారు. వివిధ మండల కేంద్రాలు, పట్టణాలలో స్థానిక నేతలు జెండా ఆవిష్కరణలు చేశారు.

రెండు ద్విచక్ర వాహనాలు ఢీ

- ఒకరు మృతి...

ముండ్లమూరు, మార్చి 29 : మండలంలోని వేంపాడు నుంచి పెదరావిపాడు వెళ్లే వినుకొండ ప్రధాన రహదారిపై శుక్రవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో వేంపాడు ఎస్సీ కాలనీకి చెందిన గోపనబోయిన రామారావు(40) అక్కడికక్కడే మృతి చెందాడు. మండలంలోని పెదరావిపాడుకు చెందిన ఉలవ నాగేంద్రబాబుకు తీవ్ర గాయాలై ఒంగోలులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. వివరాల్లోకి వెళితే.. వేంపాడు ఎస్సీ కాలనీకి చెందిన రామారావు ద్విచక్ర వాహనంపై పొలం వెళ్తున్నాడు. పెదరావిపాడుకు చెందిన నాగేంద్రబాబు అద్దంకిలోని షాపునకు వెళ్తుండగా పెదరావిపాడు - వేంపాడు మూల మలుపు వద్ద రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. దీంతో సంఘటనా స్థలంలోనే రామారావు మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, బంధువులు మృతదేహాన్ని చూసి కన్నీరు మున్నీరుగా విలపించారు. రామారావుకు భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. మృతుడు సోదరుడు ఆదిశేషు ఫిర్యాదు మేరకు ఎస్ఐ వీ ఆంజనేయులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దర్శి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. తీవ్రంగా గాయపడిన నాగేంద్రబాబును ఒంగోలులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు.

వైసీపీ పాలనలో విధ్వంసం తప్ప అభివృద్ధి శూన్యం

పామూరు, మార్చి 29 : రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి దోపిడీ, విధ్వంసంతో రాజ్యమేలుతూ రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేశారని టీడీపీ మండల అధ్యక్షుడు షువ్వాడి వెంకటేశ్వర్లు అన్నారు. ఉగ్ర ఆదేశాలతో పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద నుంచి కనిగిరి రోడ్ మలుపు వరకు బాబుష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ, సూపర్‌సిక్స్ పథకాలపై జనసేనతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో వైసీపీ ప్రజాకంటక పాలనను అంతమొందించి టీడీపీ కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ ఎన్నికల కమిటీ చైర్మన్ డీవీ మనోహర్, పట్టణ గౌరవ అధ్యక్షులు షేక్ ఖాజారహంతుల్లా, జిల్లా కమిటీ సభ్యులతో పాటు జనసేన నాయకులు దరిశి ఏడుకొండలు, గుత్తి మహి, గోస్టు సునీల్, తెలుగు మహిళలు ఎం రమాదేవి, బేగం పాల్గొన్నారు.

అసమర్థ వైసీపీ ప్రభుత్వాన్ని సాగనంపాలి

- టీడీపీ అభ్యర్థి బీఎన్



ప్రచారరథంపై నుంచి మాట్లాడుతున్న విజయ్‌కుమార్

నాగులుప్పలపాడు, మార్చి 29: ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న అసమర్థ వైసీపీ ప్ర భుత్వాన్ని ప్రజలు ఓటుతో సాగనంపాలని సంత నూతలపాడు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి బీఎన్. విజయ్‌కుమార్ పేర్కొన్నారు. ఒమ్మెవరం గ్రామం లో శుక్రవారం నిర్వహించిన బాబు ష్యూరిటీ- భ విష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో ఆయన మా ట్లాడారు. మాయమాటలు చెప్పి అధికారంలోకి వ చ్చిన సీఎం జగన్ ప్రజల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టారన్నారు. పన్నుల పేరుతో ఇష్టారాజ్య ంగా పేదల నడ్డివిరుస్తున్నారని, నియంత పాలన ను కొనసాగిస్తున్న వైసీపీ ప్రభుత్వం రాష్ట్ర ప్రజ లకు రాజధాని ఎక్కడో చెప్పలేని దుస్థితిలో ఉంద ని చెప్పారు. అధికార కాంక్ష తప్ప రాష్ట్ర ప్రజల అభివృద్ధి, సంక్షేమం ఏ మాత్రం పట్టించుకోకుండా చేతులెత్తేసిన జగన్‌రెడ్డి ప్రభుత్వానికి ప్రజలు తగి న బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమయింద న్నారు. రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమ న్నారు. ప్రజల భవిష్యత్ కోసం తెలుగుదేశం, జ నసేన, బీజేపీ కూటమిగా ఏర్పడ్డాయని, వచ్చే ఎన్నికల్లో తనను ఎమ్మెల్యేగా భారీగా మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం ఇంటింటికి తిరి గి కరపత్రాలను అందజేశారు. కాగా గ్రామస్థులు బీఎన్‌కు బ్రహ్మరథం పట్టారు. కార్యక్రమంలో మా జీ ఎంపీపీ ముప్పవరపు వీరయ్య చౌదరి, మండల అధ్యక్షులు తేళ్ళ మనోజ్‌కుమార్, మండల కార్యద ర్శి కాకర్ల లక్ష్మీవరప్రసాద్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు తెలగతోటి జాన్సన్, గ్రామ అధ్యక్షుడు కొమ్మాలపాటి సురేష్, సర్పంచ్ పాలపర్తి బాలకోటి, నాయకు లు గుమ్మడి సాయిబాబు, సుబ్బారావు, కోటేశ్వరా వు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

టీడీపీలో చేరిన కాపుసంఘం నేత



డాక్టర్ ఉగ్ర సమక్షంలో టీడీపీలో చేరిన కాపుసంఘం అధ్యక్షుడు డాక్టర్ ఆర్ రామయ్యనాయుడు

కనిగిరి, మార్చి 29: కనిగిరి నియోజకవర్గ కాపుసంఘం అధ్యక్షుడు డాక్టర్ ఆర్. రామయ్యనాయుడు శుక్రవారం టీడీపీలో చేరారు. కనిగిరి అభ్యర్థి డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి సమక్షంలో వైసీపీని వీడి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉగ్ర మాట్లాడుతూ కాపులకు అండగా ఉంటామని, వారికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ సందర్భంగా కాపు సంఘం అధ్యక్షుడు రామయ్యనాయుడు మాట్లాడుతూ వచ్చే నెల 5న నియోజకవర్గంలోని ఆరు మండలాల్లోని కాపుకుటుంబాలు అందరూ టీడీపీలో చేరేందుకు సన్నాహక కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో జనసేన, బీజేపీ ,టీడీపీ కూటమి అభ్యర్థి గెలుపునకు కృషి చేస్తామన్నారు.

భక్తిశ్రద్ధలతో ‘గుడ్‌ఫ్రైడే’

- చర్చిలలో క్రైస్తవుల ప్రత్యేక ప్రార్థనలు

ఒంగోలు (కార్పొరేషన్), మార్చి 29 : గుడ్‌ఫ్రైడే వేడుకలను శుక్రవారం క్రైస్తవులు ఘనంగా నిర్వహించారు. ఒంగోలులోని సెయింట్ థెరిస్సా చర్చి ఆధ్వర్యంలో నగరం లో శిలువ ప్రదర్శన నిర్వహించారు. ఇక జువెట్ మెమో రియల్ బాప్టిస్టు చర్చిలోని రాఘవవ మార్టిన్ మెమోరి యల్ హాలు ఆవరణంలో ఏడుమాటల ధ్యానం జరిగింది. పాస్టర్ డి. ఆషేర్‌పాల్ అధ్యక్షతన పాస్టర్ డి.జాన్‌ఆగస్టీన్ వాక్యోపదేశం చేశారు. సంఘ సభ్యులు ఏసు శిలువపై ప లికిన మాటలను బోధించారు. అలాగే జెఎంబీ చర్చి ఆవ రణంలోని దక్షిణం వైపు నిర్వహించిన గుడ్‌ఫ్రైడే ప్రార్ధన లో పాస్టర్ డి.జాన్‌కెనడీ వాక్యోపదేశం చేశారు. రామనగర్ నాజరేత్ జువెట్ మెమోరియల్ బాప్టిస్టు చర్చిలో పాస్టర్ కులదీప్, కబాడిపాలెంలోని పెంతెకోస్తు చర్చిలో రెవరెండ్ జి.భగవాన్ దాసు దేవుడి వాక్యాన్ని బోధించారు. క్లౌపేట లోని ఐఈఆర్ఎఫ్, ఎష్కోలు ప్రార్ధన మందిరం, మామిడి పాలెంలోని ఒలీవల ప్రార్ధన కొండ, హోసన్నా, బైబిల్ మి షన్ ప్రార్ధన మందిరం, పలు చర్చీలలో క్రైస్తవులు ప్రత్యే క ప్రార్ధనలు చేశారు. గుడ్‌ఫ్రైడే, ఈస్టర్ పండుగను పుర స్కరించుకుని గత 40 రోజులుగా ఉపవాస దీక్ష చేసి కొం దరు క్రైస్తవులు దీక్షను విరమించారు. ఏసు క్రీస్తు మూడ వ రోజు ఆదివారం మృత్యుంజయుడుగా తిరిగి లేవడాన్నే ఈస్టర్ పండుగగా ఆదివారం భక్తి శ్రద్ధలతో జరుపుకోనున్నారు. అలాగే తూర్పు క్రిస్టియన్‌పాలెం యూత్ ఆధ్వర్యం లో ఏసుక్రీస్తు పునరుత్థానంపై ఏర్పాటు చేసిన సెట్టింగ్ విశేషంగా ఆకట్టుకుంది.



జేఎంబీ చర్చి ఆవరణలో ప్రసంగిస్తున్న పాస్టర్ కెనడీ



చిన్నపున్నీతమ్మ చర్చి నుంచి శిలువపై ఏసుక్రీస్తు ర్యాలీలో పాల్గొన్న క్రైస్తవులు

మండలాల్లో..

మద్దిపాడు : లోకరక్షకుడు ఏసుప్రభు అని మద్దిపాడు తెలుగు బాప్టిస్ట్ చర్చి పాస్టర్ రెబ్బవరపు అబ్రహం పేర్కొ న్నారు. శుక్రవారం మద్దిపాడు, వెల్లంపల్లి చర్చిల్లో గుడ్‌ఫ్రై డే సందర్భంగా ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. కార్యక్ర మంలో క్రైస్తవులు పాల్గొన్నారు.

నాగులుప్పలపాడు: క్రైస్తవులు గుడ్‌ఫ్రైడేను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని చర్చిలలో శుక్రవారం వేకువజాము నుంచే ప్రత్యేక ప్రార్ధనలను చే శారు.



రంజాన్ వేళలు

ఇఫ్తార్ (శనివారం) : 6.22

సహరి (ఆదివారం) : 4.46

ఉష్ణోగ్రత వివరాలు

ప్రాంతం	గరిష్ఠం	కనిష్ఠం
నెల్లూరు	37.6	25.9
కావలి	36.0	25.0
కందుకూరు	37.0	26.0
ఆత్మకూరు	35.0	26.0
ఉదయగిరి	40.0	23.0

కావలిలో శుక్రవారం సాయంత్రం జరిగిన బహిరంగ సభలో పాల్గొన్న అశేష ప్రజానీకాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తున్న తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు



ఫ్లోరైడ్ సమస్యను పరిష్కరిస్తాం

- ఉదయగిరి నియోజకవర్గంలో ఫ్లోరైడ్ సమస్య అధికంగా ఉంది. మేము అధికారంలోకి రాగానే ఇంటింటికి కొళాయి కనెక్షన్ ద్వారా మంచినీటిని సరఫరా చేసి ఫ్లోరైడ్ సమస్యను పరిష్కరిస్తాం. ఫ్లోరైడ్ బాధితులు కిడ్నీ, డయాలసిస్ సమస్యలతో బాధపడుతున్న బాధితులను ఆదుకొంటాం.
- వెలుగొండ ప్రాజెక్టు, నార్త్ కెనాల్, పెద్దిరెడ్డిపల్లి రిజర్వాయర్ పనులను పూర్తి చేసి ఉదయగిరి నియోజకవర్గానికి తాగు, సాగునీరు అందిస్తాం. పోలవరం పూర్తి చేసి తద్వారా నదులను అనుసంధానించి ఉదయగిరిని సస్యశ్యామలం చేస్తాం.
- పాలిటెక్నిక్ కళాశాలను పూర్తి చేస్తాం. షాదీమంజిల్ నిర్మాణానికి నిధులు విడుదల చేస్తాం.
- వింజమూరులో సమ్మర్‌స్టోరేజీ ట్యాంకు నిర్మిస్తాం. ఉదయగిరి దుర్గాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం.
- ఉదయగిరికి పరిశ్రమలు తీసుకొచ్చి స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తాం.

రానున్న ఎన్నికల్లో గెలుపు పట్ల కావలి, వింజమూరు ప్రజాగళం బహిరంగ సభల్లో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ధీమా వ్యక్తం చేశారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థులను పరిచయం చేస్తూ ప్రతిపక్ష పార్టీల అభ్యర్థుల అక్రమాలు, అవినీతి వ్యవహారాలను ఎండగట్టారు. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలు రాష్ట్ర భవిష్యత్తుకు ఎంత అవసరమో వివరిస్తూ చంద్రబాబు చేసిన ప్రసంగానికి ప్రజల నుంచి విశేషమైన స్పందన లభించింది.

కావలి అభివృద్ధికి కృషి చేస్తా

కావలి నియోజకవర్గంలో సాగు, తాగు నీటి సమస్యల పరిష్కారంతోపాటు కావలి అభివృద్ధికి కృషిచేస్తా. కావలి కాలువ, డీఆర్ చానల్, డీఎం చానల్ పనులు పూర్తిచేసి కావలి నియోజకవర్గంలో సాగునీటి సమస్య శాశ్వతంగా పరిష్కరిస్తా. సంగం బ్యారేజీ నుంచి కావలి ఎస్ఎస్ ట్యాంకు పైపులైన్ నిర్మాణం పూర్తిచేసి తాగునీటి సమస్య పరిష్కరిస్తా. కావలి- తుమ్మల పెంటరోడ్డు, పెదపవని రోడ్డులోని ఆర్వోబీ వంతెన నిర్మాణం పూర్తి చేయిస్తా. రాష్ట్ర ప్రయోజనాల కోసమే బీజేపీ, జనసేన పార్టీలతో పొత్తు పెట్టుకున్నాం. రాష్ట్ర ప్రజల ఉజ్వల భవిష్యత్తు బాధ్యత మాది, మమ్మల్ని విశ్వసించి ఎన్‌డీఏ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించండి. నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి, కావలి, ఉదయగిరి అభ్యర్థులు కావ్యకృష్ణారెడ్డి, కాకర్ల సురేష్‌ను గెలిపించండి.

అరాచక, దోపిడీపాలన విముక్తికే

వైసీపీ అరాచక, దోపిడీపాలన నుంచి విముక్తి కల్పించేందుకే చంద్రబాబు నాయుడు ప్రజాగళం శంఖారావాన్ని పూరించారు. సాగునీటి సమస్య పరిష్కారం కోసం కావలి కాలువ, డీఆర్, డీఎం చానల్‌కు గత ప్రభుత్వంలో నిధులు మంజూరు చేస్తే పెండింగ్ పనులు పూర్తి చేయలేదు. ఎక్కడైనా ఒక్క రోడ్డు అయినా వైసీపీ పాలనలో నిర్మించారా!?

- బీద రవిచంద్ర, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి

ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేయాలి

చంద్రబాబు నాయుడితోనే యువతకు ప్రాధాన్యం పెరుగుతుంది. అందుకే చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసుకోవాలి. యువతకు ఏటా 4 లక్షల ఉద్యోగాలు ఇస్తానని ప్రకటించారు. ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేసి చంద్రబాబును గెలిపించుకోవాలి

- వేమిరెడ్డి ప్రభాకర రెడ్డి, నెల్లూరు ఎంపీ అభ్యర్థి

చంద్రబాబుతోనే అభివృద్ధి

టీడీపీ ప్రభుత్వంలోనే కావలి నియోజకవర్గం అభివృద్ధి చెందుతుంది. రామాయపట్నం పోర్టు, జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్, దగదర్తి విమానాశ్రయంను కావలికి మంజూరు చేయించింది చంద్రబాబునాయుడే. ప్రస్తుత ఎన్నికల్లో టీడీపీని గెలిపించి చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసుకుంటే కావలి సమగ్రాభివృద్ధి జరుగుతుంది.

- కావ్య కృష్ణారెడ్డి, కావలి అభ్యర్థి

యువతకు ఉపాధి కల్పిస్తా

ఉదయగిరి నియోజకవర్గం కరువు కాటకాలతో నీరు లేక ఏడారిలా మారింది. టీడీపీ అధికారంలోకి రాగానే తాగు, సాగునీటి కష్టాలు తీర్చేందుకు కృషి చేస్తా. పరిశ్రమల ద్వారా 10 వేల మందికి ఉపాధి కల్పిస్తా. టూరిజం ద్వారా ఉదయగిరి దుర్గం, నర్రవాడ వెంగమాంబ పేరంటాలమ్మ ఆలయాన్ని అభివృద్ధి చేస్తా. వింజమూరు పట్టణానికి సమ్మర్ స్టోరేజీ తీసుకొచ్చి ప్రతి ఇంటికి మినరల్ వాటర్ అందించేందుకు కృషి చేస్తా.

- కాకర్ల సురేష్, ఉదయగిరి అభ్యర్థి

అజాత శత్రువు వీపీఆర్..

నెం.2 దొంగ విజయసాయి!

- కావలి కాలకేయుడు వైసీపీ అభ్యర్థి
- ఆయనకు సరైన మొగుడు మా కృష్ణారెడ్డి
- వీరి ఎన్నిక లాంఛనప్రాయమే!
- ఉదయగిరి అభివృద్ధికి కాకర్లను గెలిపించండి
- కావలి, వింజమూరు సభల్లో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు

నెల్లూరు, మార్చి 29 (ఆంధ్రజ్యోతి) : కావలి సభలో నెల్లూరు పార్లమెంట్, కావలి అభ్యర్థుల పరిచయ క్రమంలో చంద్రబాబు మాట్లాడుతూ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డిని అభ్యర్థిగా ప్రకటించడంతోనే నెల్లూరు ఎంపీ స్థానం గెలిచామన్నారు. 'నెల్లూరు ఎంపీ మనదే. జూన్ 4వ తేదీ వరకు చూడాల్సిన అవసరం లేదు. ప్రభాకరరెడ్డి అజాత శత్రువు. ఆయన ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీకి గుర్తింపు తెచ్చే వ్యక్తి. అలాంటి వ్యక్తి టీడీపీలోకి వచ్చాడంటే అందుకు గర్వపడుతున్నా. ఆయనపై పోటీ చేస్తున్న విజయసాయిరెడ్డి అత్యంత అవినీతిపరుడు. ఏ2 నేరస్థుడు పనికిమాలిన వ్యక్తి, ఒక దళారి వ్యవస్థకు మూలస్తంభం లాంటి విజయసాయిరెడ్డి పోటీ చేస్తున్నాడు. ఈ ఇద్దరు ఎంపీ అభ్యర్థుల మధ్య తేడా గుర్తించిన ప్రజలు విజయసాయి మొహం చూడటానికి కూడా ఇష్టపడం లేదు. నిన్ననే ఒక సభలో అమ్మా..! వెళ్లిపోకండి, భోజనాలు కూడా ఉన్నాయి అని మైకులో ప్రాధేయపడుతున్నా ప్రజలు పారిపోయారంటే ఎన్నికల ఫలితాలు ఎలా ఉండబోతున్నాయో అర్థం అవుతోంది. జగన్.. నీ ఎంపీ అభ్యర్థి విశ్వసనీయత అది. మా ఎంపీ అభ్యర్థి



అభ్యర్థులు వేమిరెడ్డి, కావ్యలను పరిచయం చేస్తూ మాట్లాడుతున్న చంద్రబాబు

విశ్వసనీయత ఇది." అంటూ చంద్రబాబు తమ అభ్యర్థులను గొప్పగా పరిచయం చేసుకున్నారు. కోవూరు నుంచి ప్రభాకరరెడ్డి సతీమణి ప్రశాంతి రెడ్డి పోటీ చేస్తున్నారని, ఒక ఆడబిడ్డ పోటీ చేస్తుంటే ఆమెను కించపరుస్తూ పోస్టింగులు పెడుతున్నారని, ఉన్మాదుల్లా మారి అరాచకాలు చేస్తున్నారని మండిపడ్డారు. వారి అరాచకాలు ఎంతో కాలం సాగవని, ఓటుతో మీకు పుట్టగతులు లేకుండా చేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని చంద్రబాబు హెచ్చరించారు.



వింజమూరు : రోడ్‌షోలో అభివాదం చేస్తున్న చంద్రబాబు, ఉదయగిరి అభ్యర్థి కాకర్ల సురేష్

● వైసీపీ అభ్యర్థి చిన్నపాటి సైకో

'కావలిలో ఒక కాళకేయుడు ఉన్నాడు. ఈ వైసీపీ ఎమ్మెల్యే ఒక చిన్నపాటి సైకో. ఇలాంటివాడ్ని నేను ఇప్పటి వరకు చూడలేదు, ఈయనొక వింతజీవి' అని కావలి వైసీపీ అభ్యర్థి రామిరెడ్డి ప్రతాప్‌రెడ్డిపై చంద్రబాబు విమర్శలు గుప్పించారు. 'ఈయన జగనన్న ఇళ్ల జాగాల పేరుతో రూ.100 కోట్లు కొట్టేశాడు. ప్రజల భూములనూ లాగేసుకున్నాడు. ప్రజలు భూమి కొనాలన్నా, అమ్మాలన్నా ఈయనకు లంచం ఇవ్వాల్సిందే. లే అవుట్ వేస్తే గద్దలా వాలిపోతారు. నియోజకవర్గ పరిధిలోని కొండలు, గుట్టలు అన్నీ చదరం చేసేసి గ్రావెల్ అమ్మకాల్లో రూ.కోట్లు వెనకేసుకున్నాడు. ఇలాంటి అన్యాయాలు చేసే వ్యక్తి ఉండాల్సింది ఇక్కడ కాదు. ఎక్కడ ఉండాలో అక్కడికి పంపిస్తా. కాళకేయా ఎగిరిపడొద్దు, నిన్ను ఢీ కొట్టడానికి సరైన వ్యక్తిని దించాం. నీకు కరెక్టు మొగుడు కావ్య కృష్ణారెడ్డి. నువ్వు తిన్నది మొత్తం కక్కిస్తాం. ప్రజల నుంచి నువ్వు కొల్లగొట్టిన ఆస్తిపాస్తులు తిరిగి వారికి ఇప్పిస్తాం

● నేను వేసిన ఐటీ బీజం నుంచి ఎదిగిన వ్యక్తి కాకర్ల

ఉదయగిరి టీడీపీ అభ్యర్థి కాకార్ల సురేష్ నేను వేసిన ఐటీ బీజం నుంచి ఎదిగిన వ్యక్తి. నేను రాష్ట్రానికి ఐటీ రంగాన్ని పరిచయం చేసిన క్రమంలో కాకర్ల ఆ రంగంలోకి ప్రవేశించారు. కష్టపడి ఎదిగారు. సాధారణ ఉద్యోగిగా విదేశాల్లో అడుగుపెట్టి పారిశ్రామికవేత్తగా గుర్తింపు పొందారు. పుట్టిన గడ్డకు సేవ చేయాలనే మంచి ఆశయంతో ఇక్కడికి వచ్చారు. తన సొంత నిధులతో సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. వైద్య సేవలు అందిస్తున్నారు. వెనుకబడిన ఉదయగిరిలో పరిశ్రమలు స్థాపించాలన్నది ఆయన ఆకాంక్ష. ఎంపీ అభ్యర్థి వీపీఆర్‌కు పారిశ్రామిక రంగంలో అనుభవం ఉంది. వీరిద్దరి కలయికతో ఈ నియోజకవర్గంలో పరిశ్రమలు వస్తాయి. అందుకు నేను సహకరిస్తాను. వీరిని ఆశీర్వదించి గెలిపించండి, ఉదయగిరిని అన్నివిధాలా అభివృద్ధి చేస్తా"మని చంద్రబాబు ప్రజలకు హామీ ఇచ్చారు.



మాలకొండ హుండీల ఆదాయం రూ.80,37,644

వలేటివారిపాలెం : పుణ్యక్షేత్రం మాలకొండ లక్ష్మీనరసింహస్వామికి 21 హుండీల ద్వారా 13 శనివారాలకు రూ.80,37,644 ఆదాయం లభించినట్లు ఆలయ డిప్యూటీ కమిషనర్ తెలిపారు. మాలకొండ ఆలయ ప్రాంగణంలోని కల్యాణ మండపంలో కందుకూరు గ్రూపు ఆలయాల ఈవోలు బైరాగిచౌదరి, రవీంద్రనాథ్ పర్యవేక్షణలో శుక్రవారం హుండీల లెక్కింపు జరిగింది. హుండీలలో నగదుతోపాటు 185 గ్రాముల బంగారం, 1.08 కిలోల వెండి, 76 యూఎస్‌ఏ డాలర్లు, 100 ఆస్ట్రేలియా డాలర్లు, 200 యూఏ దైన్‌మెస్ లభించినట్లు శ్రీనివాసరావు తెలిపారు.

హోరెత్తిన 'ప్రజా'గళం

- చంద్రబాబు సభలకు భారీగా జనం
- కావలి, ఉదయగిరి నేతలతో ప్రత్యేక భేటీ

ప్రజాగళం పేరుతో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం జిల్లాలో చేపట్టిన సభలకు అనూహ్య స్పందన లభించింది. కావలి, ఉదయగిరి నియోజకవర్గం వింజమూరులో నిర్వహించిన సభలకు ప్రజలు పోటెత్తారు. ఈ రెండు సభలు టీడీపీ, బీజేపీ, జనసైనికుల్లో సమరోత్సాహన్ని నింపాయి.

నెల్లూరు, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర భవిష్యత్తుతో ముడిపడిన ఎన్నికల వేళ బాధ్యతాయుతమైన నాయకునిగా చంద్రబాబు ప్రసంగించారు. పాలక పక్షంపై విమర్శలకే పరిమితం కాకుండా ఆ విమర్శలకు సహేతుకమైన కారణాలను ప్రజలకు అర్థమయ్యేలా వివరించారు. స్థానిక సమస్యలను ప్రస్తావిస్తూ, వాటి పరిష్కారానికి హామీలిచ్చారు. మేని ఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలను వివరించడం ద్వారా ప్రజామోదాన్ని పొందగలిగారు. వైసీపీ ప్రభుత్వ విధానాలపై ప్రజలకు ప్రశ్నలు సంధించి వారి నుంచి సమాధానం రాబట్టడా నికి ఎక్కువగా ప్రయత్నించారు. ప్రజలకు కూడా గతానికి భిన్నంగా స్పందించి పెద్ద గొంతుకతో సమాధానం ఇవ్వడం సానుకూల అంశంగా రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. కాగా, పక్కపక్కనే ఉన్న కావలి, ఉదయగిరి నియోజకవర్గాల్లో వెంటవెంటనే జరిగిన రెండు బహిరంగ సభలకు ప్రజలు వేల సంఖ్యలో తరలిరావడం విశేషం. వింజమూరు సభ సుమారు రెండు గంటలు ఆలస్యమైనా అక్కడి ప్రజలు చంద్రబాబు కోసం ఓపిగ్గా నిరీక్షించారు. రెండు చోట్ల చంద్రబాబు



వింజమూరు సభకు హాజరైన ప్రజలు

ప్రసంగానికి యువత, మహిళలు పెద్ద ఎత్తున స్పందించడం గమనార్హం.

● బొల్లినేనికి బుజ్జగింపు

ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకట రామారావుతో చంద్రబాబు ప్రత్యేకంగా భేటీ అయ్యారు. వింజమూరు సభ అనంతరం ఉదయగిరి, కావలికి చెందిన పలువురు ముఖ్య నాయకులతో వేరువేరుగా సమావేశయ్యారు. బొల్లినేని రామారావు, చెంచల బాబు యాదవ్‌తో సుమారు 30 నిమిషాలు మాట్లాడారు. బొల్లినేని రామారావు ఎన్నికల ప్రచారానికి దూరంగా ఉన్నారు. అందుకు గల కారణాలను చంద్రబాబుకు వివరించినట్లు తెలిసింది. ఈ క్రమంలో రామారావు రాజకీయ భవిష్యత్తుకు చంద్రబాబు భరోసా ఇచ్చినట్లు సమాచారం. అధికారం లోకి రాగానే జాతీయ స్థాయిలో గుర్తింపు ఇస్తానని, ఎన్నికల్లో కష్టపడి పనిచేసి కాకర్ల సురేష్‌ను గెలిపించుకురావాలని చంద్రబాబు కోరారు. ఈ భేటీ అనంతరం రామారావు సంతృప్తిగా ఉన్నారని, త్వరలోనే ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని టీడీపీ వర్గాలు తెలిపాయి. కాగా, మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్‌రెడ్డి, బీజేపీ, జనసేన నాయకులు చంద్రబాబును కలిసిన వారిలో ఉన్నారు. శనివారం ఉదయం ముఖ్య నాయకులతో చంద్రబాబు కాసేపు సమావేశం అవుతారని తెలిసింది. ఉదయగిరి, కావలి, కందుకూరు నియోజకర్గాల్లోని చిన్న చిన్న సమస్యలను సర్దుబాటు చేసే సూచనలు కనిపిస్తున్నాయి.

కావలి

కందుకూరు, ఆత్మకూరు, ఉదయగిరి

ప్రజాగళానికి అనూహ్య స్పందన



చంద్రబాబు కారును చుట్టిముట్టి కేరింతలు కొడుతున్న కార్యకర్తలు





కావలిలో చంద్రబాబును సత్కరిస్తున్న వేమిరెడ్డి, పక్కన కావ్య కృష్ణారెడ్డి



టీడీపీలో చేరుతున్న మాజీ ఎమ్పీటీసీ సభ్యురాలు



జనసముద్రమైన వింజమూరు పట్టణం



కలిగిరిలో చంద్రబాబుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాయకులు



టీడీపీ అభిమానుల ఆటోను అడ్డుకుంటున్న పోలీస్‌లకు సర్దిచెపుతున్న నేతలు

కావలిటౌన్/ వింజమూరు : కావలి, వింజమూరు పట్టణాల్లో శుక్రవారం సాయంత్రం టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో జరిగిన ప్రజాగళం కార్యక్రమానికి ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలి వచ్చారు. మధ్యాహ్నం 2.45 గంటలకే కావలికి చేరుకున్న చంద్రబాబుకు టీడీపీ నేతలు బీద రవిచంద్ర, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కావ్య క్రిష్టారెడ్డి, వంటేరు వేణుగోపాల్‌రెడ్డి, మాలేపాటి సుబ్బానాయుడు, బీజేపీ నేత వాకాటి నారాయణరెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు, రూప్‌కుమార్ యాదవ్, పోతుగంటి అలేఖ్య తదితరులు స్వాగతం పలికారు. చంద్రబాబు ముందుగా కావలికి రావడం, అప్పటికి మండుటెండలో ప్రజలు పెద్దగా కనిపించకపోవడంతో నేతలు టెన్షన్ పడి హడావుడి చేశారు. చివరకు భారీగా తరలిరావడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. సభ వద్దకు వచ్చే అభిమానుల వాహనాలను పోలీస్‌లు అక్కడక్కడా ఆపడంతో టీడీపీ నేతలు వెళ్లి సర్ది చెప్పి వారి వాహనాలను లోపలకు అనుమతించారు.


- **ఉదయగిరిని సస్యశ్యామలం చేస్తాం : చంద్రబాబు**

వింజమూరులో శుక్రవారం రాత్రి నిర్వహించిన ప్రజాగళం సభ జనసముద్రంగా మారింది. టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు పాల్గొని మాట్లాడుతూ మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గాన్ని తాగు, సాగునీటితో సస్యశ్యామలం చేస్తానని, ప్రతి ఇంటికి శుద్ధినీరు అందజేస్తామని పేర్కొన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలిరా వడంతో పట్టణం కిక్కిరిసిపోయింది.

- **టీడీపీలో చేరికలు**

వింజమూరు మండలంలోని ఆరుగురు ఎమ్పీటీసీ సభ్యులు సుమలత, హైమావతి, ప్రసన్న, మౌనిక, భవానీ, పురుషోత్తం, వైసీపీ నాయకుడు వనిపెంట సుబ్బారెడ్డి, మరికొందరు కాకర్ల సురేష్ నాయకత్వంలో చంద్రబాబు సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, కంభం విజయరామిరెడ్డి, బొల్లినేని వెంకటరామారావు, జడ్పీ మాజీ చైర్మన్ చెంచలబాబు యాదవ్, టీడీపీ మండల కన్వీనర్ గొంగటి రఘునాథ్‌రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు వంశీధర్‌రెడ్డి, జనసేన, బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చంద్రబాబును కలిసిన ఇంటూరి



కందుకూరు, మార్చి 29: కందుకూరు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు శుక్రవారం కావలి నియోజక వర్గంకు వచ్చిన పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడును మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గంలో పరిస్థితులను వివరించారు. ఆయన వెంట వెళ్లిన పార్టీ నాయకులు జనిగర్ల నాగరాజు, నార్నె రోశయ్య తదితరులను చంద్రబాబుకు పరిచయం చేశారు.

అట్టహాసంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవం



కలువాయి: ఆవిర్భావ దినోత్సవ వేడుకలో పాల్గొన్న టీడీపీ శ్రేణులు



ఉదయగిరి రూరల్: టీడీపీ జెండాను ఆవిష్కరిస్తున్న చెంచలబాబు, నాయకులు



కందుకూరులో ఇంటూరికి కేక్ తినిపిస్తున్న నాయకులు



వింజమూరు: జెండాను ఆవిష్కరిస్తున్న టీడీపీ నాయకులు

కందుకూరు,మార్చి 29: తెలుగుదేశం 42వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను స్థానిక టీడీపీ కార్యాలయంలో శుక్రవారం టీడీపీ, జనసేన, బీజేపీల ఉమ్మడి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ స్థాపించిన అనతికాలంలోనే ప్రజలకు చేరువైన పార్టీ టీడీపీ అన్నారు. దామా మల్లేశ్వరరావు, నార్నె రోశయ్య, పిడికిటి వెంకటేశ్వర్లు, ముచ్చు శ్రీను, గోచిపాతల మోషే, చిలకపాటి మధు, చదలవాడ కొండయ్య, షేక్ రఫీ, వడ్డెళ్ల రవిచంద్ర ఉన్నారు.

కలువాయి: స్థానిక తెలుగుదేశం కార్యాలయంలో పార్టీ జెండా ఎగురవేసి కేక్ కట్ చేసి పంచిపెట్టారు. పార్టీ మండలాధ్యక్షుడు జీ.వెంకటేశ్వర్లు నాయుడు, సోమయ్య యాదవ్, జగదల్ నాయుడు, కిషోర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఉదయగిరి రూరల్: సార్వత్రిక ఎన్నికల్లో మహాకూటమి విజయాన్ని ఆపే శక్తి ఎవరికీ లేదని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పొన్నెబోయిన చెంచలబాబుయాదవ్ అన్నారు. స్థానిక చెంచురామయ్య అతిథిగృహంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ ఎన్నికల్లో టీడీపీ కూటమి 160 స్థానాలు సాధించి చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం తథ్యమన్నారు. మండల టీడీపీ కన్వీనర్ బయ్యన్న, మాజీ ఎంపీపీ చేజర్ల సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

వింజమూరు: స్థానిక బొమ్మరాజు చెరువు సమీపంలోని టీడీపీ కార్యాల యంలో టీడీపీ జెండాను ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ ఆవిష్కరించారు. సార్వత్రిక ఎన్నికల్లో ఉదయగిరి కోటపై తెలుగుదేశం జెండా రెపరెపలాడుతుందని ధీమా వ్యక్తం చేశారు. దీంతో తెలుగు తమ్ముళ్లు ఆనం దంతో తెలుగుదేశం జిందాబాద్, మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువనేత నారా లోకేష్‌బాబు నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు.

చంద్రబాబు సభలకు తరలిన కూటమి శ్రేణులు



కొండాపురం : వింజమూరుకు టీడీపీ శ్రేణులు



ఉదయగిరిరూరల్ : ప్రజాగళంకు వాహనాల్లో..

కొండాపురం, మార్చి 29: టీడీపీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శుక్రవారం సాయంత్రం వింజమూరు పట్టణంలో నిర్వహించిన రోడ్‌షో, బహిరంగ సభకు మండల నుంచి అధికసంఖ్యలో టీడీపీ, బీజేపీ, జనసేన శ్రేణులు తరలివెళ్లారు.

జలదంకి : ప్రజాగళం పేరుతో వింజమూరులో జరిగిన టీడీపీ అధినేత, మాజీ సీఎం నారా చంద్రబాబునాయుడు సభకు మండలం నుంచి టీడీపీ జనసేన, బీజేపీ శ్రేణులు తరలివెళ్లారు. తరలివెళ్లిన వారిలో టీడీపీ మండల అధ్యక్షుడు పీ.మధురెడ్డి, తదితరులు ఉన్నారు.

ఉదయగిరి రూరల్ : నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో ఎనిమిది మండలాల నుంచి ప్రత్యేక వాహనాల్లో భారీసంఖ్యలో చంద్రబాబుకు సభకు వింజమూరు తరలివెళ్లారు. సభకు ముందుగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువుర్ని అలరించాయి.

బిట్రగుంట : కావలిలో శుక్రవారం జరిగిన ప్రజాగళం సభకు మండలంలోని బోగోలు మండలంలోని టీడీపీ, బీజేపీ, జనసేన శ్రేణులు భారీగా తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరావు, బీజేపీ మండల అధ్యక్షుడు నూకసాని శ్రీనివాసులు యాదవ్, మహిళా అధ్యక్షురాలు నూకసాని రాజ్యలక్ష్మి, జనసేన నాయకులు వెంకటేష్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

ఏసుక్రీస్తు మార్గం.. క్షమాగుణం

- భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే
- చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు



కందుకూరు : జేడీబీఎం టౌన్‌చర్చిలో ప్రార్థనలో పాల్గొన్న క్రైస్తవులు



బిట్రగుంట గుడ్‌ఫ్రైడే ఆరాధనలో సంఘస్తులు



ఉదయగిరిలో క్రీస్తు బోధనలను చేస్తున్న మత పెద్దలు

కందుకూరు, మార్చి 29: గుడ్‌ఫ్రైడే పర్వదినాన్ని పురస్కరించుకుని పట్టణంలోని జేడీబీఎం టౌన్ చర్చితో పాటు సంతోష్‌నగర్‌లోని విలియంకేరి టౌన్ చర్చి, ప్రశాంతి నగర్, శ్రీనగర్ కాలనీ, బృందావనం, ఉప్పుచెరువు, ప్రశాంతికాలనీ, ఆదిఆంధ్రకాలనీ తదితర ప్రాంతాలలోని చర్చిలలో గుడ్‌ఫ్రైడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని అనేక గ్రామాలలో భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. పాస్టర్లు చర్చిలలో కేకులు కట్ చేసి దైవసందేశాన్ని వినిపించారు.

బిట్రగుంట : బోగోలులోని ది తెలుగు బాప్టిస్టు సంఘం, హోలీ ఫ్యామిలీ, తిప్పబౌడన్‌పేట సెంటనరీతెలుగు బాప్టిస్ట్‌చర్చి, సిలోన్ పెంతుకోస్తు, హోరేబు ప్రార్థన మందిరం, తదితర క్రైస్తవ మందిరాల్లో గుడ్ ఫ్రైడే సందర్భంగా శుక్రవారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పాస్టర్ దారా సుందర్‌రాజ్ క్రీస్తు జనన మరణం గూర్చి వివరించారు.

సీతారామపురం: సీతారామపురంలోని ఎస్సీ కాలనీలో ఫాదర్ ఎం.సునీల్, ఎస్.డేవిడ్ ఆధ్వర్యంలో కాలనీవాసులు పురవీధుల్లో ఉపవాస దీక్షలు చేపట్టి భక్తిశ్రద్ధలతో శిలువ మోస్తూ తమ భక్తిని చాటుకున్నారు. దేవుని పాటలు పాడుతూ ప్రార్థనలు చేస్తూ శిలువ యాగ కార్యక్రమాన్ని నిర్వహించారు.

సంగం: మండలంలోని క్రిస్టియన్ సోదరులు చర్చిల్లో పాస్టర్ల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అందులో భాగంగా సంగంలోని రక్షణ సువార్త, సులోమి నిర్వహించారు. కొరిమెర్ల, తరుణవాయి, దువ్వూరు, అన్నారెడ్డిపాళెం చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. గుడ్‌ఫ్రై డే గురించి ఆయా పాస్టర్లు క్రిస్టియన్ సోదరులకు వివరించారు. క్రిస్టియన్ సోదరులు పిల్లలు, పెద్దలతో కలసి సహపంక్తి భోజనాలు చేశారు.

ఉదయగిరి: అయ్యవారిపల్లి, బోడబండ, కృష్ణంపల్లి, గుడినరవ, వెంగళరావునగర్, గండిపాళెం, ఉదయగిరిలోని చర్చీల్లో మతపెద్దలు గుడ్‌ఫ్రై డే విశిష్టతను వివరించారు. ప్రజల పాపాల కోసం ఏసుక్రీస్తు శిలువపై ప్రాణాలు అర్పించారని బోధించారు. పొరుగు వారిని ప్రేమిస్తూ వారి తప్పు లను క్షమించాలని క్రైస్తవ మత విశ్వాసం చెబుతోందన్నారు. ఉపవాసాలతో కూడిన ప్రార్థన నిర్వహించి గుడ్‌ఫ్రై డే శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

ఇంటూరి సౌజన్య ఇంటింటి ప్రచారం



ఇంటింటి ప్రచారంలో ఇంటూరి సౌజన్య

కందుకూరు, మార్చి 29: కందుకూరు పట్టణంలోని 20వ వార్డు పోస్టాఫీసు సెంటర్, నందావారి వీధి, జనార్ధనస్వామి గుడి ప్రాంతాలలో టీడీపీ, జనసేన, బీజేపీల ఉమ్మడి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సతీమణి ఇంటూరి సౌజన్య శుక్రవారం రాత్రి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. శంఖారావం కార్యక్రమంలో భాగంగా టీడీపీ మినీ మేనిఫెస్టోలో ప్రకటించిన సూపర్‌సిక్స్ పథకాలపై అవగాహన కల్పిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వడ్లమూడి చెంచునారాయణ, ముచ్చు లక్ష్మీరాజ్యం, కల్లూరి శైలజ, వెంకటేశ్వర్లు, చీదెళ్ల పిచ్చయ్య, వేణుగోపాల్, వడ్లమూడి విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

జగన్‌కు అంత తత్తరపాటు ఎందుకు?

జలదంకి, మార్చి 29: ఎన్డీఏ కూటమికి ఎంఆర్‌పీఎస్ మద్దతు ఇస్తే సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి అంత తత్తరపాటు ఎందుకని ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర నేత గోచిపాతల వెంకటేశ్వర్లుమాదిగ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గుంటూరులో శనివారం ఎంఆర్‌పీఎస్ ఎన్నికల సమాయత్తంపై సమావేశం పెట్టుకుంటే ఈ సమావేశానికి పర్మిషన్ ఇవ్వకుండా పోలీసులతో సీఎం అడ్డుకోవడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ నిరంకుశ పాలనకు ఇది తార్కాణమని పేర్కొన్నారు. ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద క్రిష్ణమాదిగ ఆధ్వర్యంలో రాష్ట్రంలో రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమికి తాము సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని పేర్కొన్నారు.

ఆలయంలో కొబ్బరికాయలు కొట్టేందుకు ప్లాట్‌ఫాం ఏర్పాటు



కొబ్బరికాయలు కొట్టే ప్లాట్‌ఫాం ప్రారంభిస్తున్న దాత

కావలి రూరల్, మార్చి 29 : కావలి మండలం అన్నగారిపాలెం పంచాయతీలోని ముందరపొట్టెమ్మ ఆలయంలో భక్తులు కొబ్బరికాయలు కొట్టేందుకు ప్లాట్‌ఫాంను శుక్రవారం దాతలు ప్రారంభించారు. తుమ్మలపెంటకు చెందిన అళహరి చిట్టిబాబు, ఆయన భార్య పద్మప్రసన్నలు చిట్టిబాబు తల్లిదండ్రులు అళహరి నారాయణ, వెంకట సుబ్బమ్మల జ్ఞాపకార్థం ఈ ప్లాట్‌ఫాం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అళహరి కిట్టు, మమత దంపతులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఉలవపాళ్ల కాలనీల్లో ప్రచారం

దగదర్తి(బిట్రగుంట), మార్చి 29: దగదర్తి మండలం ఉలవపాళ్ల పంచాయతీలో కావలి నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేయనున్న అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎల్లు సాల్మన్‌రాజు శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

బెస్ట్ ప్లేయర్ అవార్డు పొందిన జ్వాలారావుకు సన్మానం



జ్వాలారావును అభినందిస్తున్న ఈఈ వీరయ్య

ఉలవపాడు, మార్చి 29 : కడప జిల్లా పొద్దుటూరులో రాష్ట్రస్థాయిలో జరిగిన టగ్ ఆఫ్ వార్ క్రీడలో ప్రకాశం జిల్లాకు మొదటి స్థానం సాధించి, కప్పు రావడంలో కీలక పాత్ర పోషించిన ఉలవపాడు విద్యుత్ లైన్‌మెన్ ఆర్వీ జ్వాలారావును అభినందించారు. శుక్రవారం స్థానిక విద్యుత్ కార్యాలయంలో బెస్ట్ ప్లేయర్ అవార్డు పొందిన ఆయనను కందుకూరు ఈఈ ఏ వీరయ్య, ఏఈఈ పువ్వాడి శ్రీనివాసులు, సిబ్బంది పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు.

మరమ్మతులకు నోచని జనరేటర్!

లింగసముద్రం, మార్చి 29 : స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఉన్న జనరేటర్ చాలా ఏళ్ల క్రితం మరమ్మతులకు గురైంది. పన్నెండేళ్ల క్రితం విద్యుత్ సరఫరా సక్రమంగా లేక కార్యాలయంలో కార్యకలాపాలకు ఆటంకం జరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం జనరేటర్ మంజూరు చేయగా ఎంపీడీవో కార్యాలయానికి ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లు, కంప్యూటర్ పనులకు ఇబ్బంది లేకుండా ఉండేంది. అయితే నాలుగేళ్ల క్రితం ఈ జనరేటర్ మరమ్మతులకు గురైంది. దీంతో ఎప్పటిలాగే ఇబ్బందులు తప్పడం లేదు. అధికారులు స్పందించి బాగు చేయించాల్సిన అవసరం ఉంది.

అర్హులైన కార్మికులనే ఆప్కాస్‌లో చేర్చాలి

కావలి, మార్చి 29: కావలి పురపాలక సంఘంలో ఎంతో కాలంగా డైలీవేజస్ కింద పనిచేస్తున్న కార్మికులలో అర్హులైన వారినే ఆప్కాస్‌లో చేర్చాలని, ఈ విషయంలో రాజకీయ ఒత్తిడిలకు అధికారులు తలొగ్గవద్దని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు, సీపీఐ నాయకులు కోరారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మున్సిపాల్టీలో 26 మందిని ఆప్కాస్‌లో చేర్చుకునేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందన్నారు. అయితే కొన్ని సంవత్సరాలుగా డైలీ వేజస్ కింద సుమారు 90 మంది వరకు తక్కువ జీతంకు పని చేస్తున్నారన్నారు. వారిలో సీనియార్టీని బట్టి ఆప్కాస్‌లో చేర్చుకోవాలని, ఎమ్మెల్యే ఒత్తిడితో ఇతరులను చేర్చుకుంటే దానిపై పోరాటం చేస్తామన్నారు. డైలీవేజస్ కార్మికులకు ఈఎస్ఐ, ఈపీఎస్ సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు బలిజేపల్లి వెంకటేశ్వర్లు, కొప్పర్తి నాగరాజు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు మల్లె అంకయ్య, తన్నీరు వెంకటేష్,ఏసుపోగు ప్రభావతి, బొడ్డు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబును సీఎం చేయడమే లక్ష్యంగా కష్టపడతాం

కందుకూరు, మార్చి 29: రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఎంఆర్పీఎస్ కార్యకర్తలంతా చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిని చేసుకోవడమే లక్ష్యంగా టీడీపీ కార్యకర్తలతో పోటీపడి పని చేస్తామని ఎంఆర్పీఎస్ రాష్ట్ర నాయకుడు వర్ల దేవదాస్ మాదిగ పేర్కొన్నారు. శుక్రవారం కందుకూరులో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ చంద్రబాబు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ వర్గీకరణను అమలు చేయడం ద్వారా వేలాదిమంది మాదిగలకు ఉద్యోగాలు వచ్చాయని, ఆయనను గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. రానున్న రోజుల్లో తిరిగి ఎస్సీ వర్గీకరణ దేశవ్యాప్తంగా అమలు జరగాలన్నా టీడీపీ, జనసేన, బీజేపీల కూటమికి మద్దతు ఇచ్చి కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటులో ఎంఆర్పీఎస్ కార్యకర్తలు కీలకభూమిక పోషించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. మంద కృష్ణపై కొందరు స్వార్థపరులు అర్థం లేని విమర్శలు చేయటం సిగ్గుచేటని, మాదిగ ప్రజలంతా ఆ స్వార్థపరులకు తగినబుద్ధి చెప్పటం ద్వారా జాతి అభ్యున్నతికి పాటుపడాలని కోరారు.

సీపీఐ నాయకుల పరామర్శ

కందుకూరు, మార్చి 29: మండలంలోని చినమోపాడు గ్రామం వద్ద ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్‌బాబు తల్లి బూసి లక్ష్మమ్మను ఆపార్టీ జాతీయ కార్యవర్గసభ్యుడు రావుల వెంకయ్య శుక్రవారం పరామర్శించారు. ప్రమాదానికి కారణాలను అడిగి తెలుసుకున్న వెంకయ్య ఆమె త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట పార్టీ నాయకులు పోకూరి మాలకొండయ్య, షేక్ హుస్సేన్, వై.ఆనంద్‌మోహన్, గళ్లా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆ ఇద్దరూ అవినీతి పరులే..

కావలిటౌన్, మార్చి 29: కావలి నియోజకవర్గం నుంచి రెండు ప్రధాన పార్టీల నుంచి పోటీ చేయనున్న అభ్యర్థులిద్దరూ అవినీతి పరులేనని పీఎస్సార్ ట్రస్ట్ అధినేత పసుపులేటి సుధాకర్ పేర్కొన్నారు. శుక్రవారం ట్రంకురోడ్డులో వ్యాపారస్తులతో కలిసి వచ్చే ఎన్నికల్లో ఇండిపెండెంట్‌గా పోటీ చేయనున్న తనకు మద్దతివ్వాలని కోరుతూ మేనిఫెస్టో ప్రతులకు పంపిణీ చేశారు.

ముంగమూరులో వైసీపీ ప్రచారం

బిట్రగుంట, మార్చి 29: బోగోలు మండలంలోని ఏనుగులబావి, ముంగమూరు, కడనూతల, కోవ్వూరుపల్లి, విశ్వనాథరావుపేట పంచాయతీలలో కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి శుక్రవారం ప్రచారం నిర్వహించారు. కోళ్లదిన్నెలోని అమ్మవారి ఆలయంలో పూజలు చేసి అనంతరం రోడ్ షో నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఆనంను కలిసిన మేకపాటి మేనల్లుడు



ఆనంకు పుష్పగుచ్ఛం ఇస్తున్న సురేంద్రనాథ్‌రెడ్డి

మర్రిపాడు, మార్చి 29: బిజివేముల సురేంద్రనాథ్‌రెడ్డి శుక్రవారం నెల్లూరులోని మాజీ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి నివాసానికెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి తన మద్దతు తెలిపాడు. సురేంద్రనాథ్‌రెడ్డి మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డికి మేనల్లుడు. కుటుంబసభ్యులనే వారి వెంట నిలుపుకోలేక పోతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే మరో మేనల్లుడు రవీంద్రనాథ్‌రెడ్డి బీజేపీలో ఉండటంతో ఆయన నియోజక వర్గంలో కూటమి అభ్యర్థి ఆనం గెలుపుకు కృషి చేస్తున్నారు.

ఆనంను సత్కరించిన టీడీపీ నేతలు

అనంతసాగరం, మార్చి 29: టీడీపీ సీనియర్ నాయకులు పాతపాటి మధుసూదన్‌రెడ్డి, చల్లా నర్సారెడ్డి, రాపూరు జనార్ధన్‌రెడ్డి శుక్రవారం ఆత్మకూరు అసెంబ్లీ అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డిని నెల్లూరులోని తన నివాసంలో కలిసి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు యువకులు పార్టీలో చేరారు.

సీఏఏను తక్షణమే వెనక్కి తీసుకోవాలి



ప్రత్యేక సంచికలు పంపిణీ చేస్తున్న సీపీఎం నాయకులు

ఉదయగిరి రూరల్ మార్చి 29: కేంద్రం అమలు చేస్తున్న పౌరసత్వ సవరణ చట్టంను వెంటనే వెనక్కి తీసుకోవాలని, లేకుంటే ఆందోళనలు తప్పవని సీపీఎం నాయకులు కాకు వెంకటయ్య హెచ్చరించారు. శుక్రవారం పట్టణంలోని సీఏఏకు వ్యతిరేకంగా ప్రత్యేక సంచికలు పంపిణీ చేసి మాట్లాడారు. ఈ చట్టం రాజ్యాంగ విరుద్ధమని, దేశ సమైక్యతకు ప్రమాదకరమన్నారు. ఈ చట్టంతో దేశంలో ఉద్రిక్తలు ఏర్పడడంతో పాటు అశాంతి నెలకొంటుందని విమర్శించారు. ప్రాథమిక దశలోనే సీఏఏను తిప్పకొట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో ఫరుద్దీన్‌బాషా, నాయబ్, వెంకటేశ్వర్లు, కాకు కృష్ణ, హరి పాల్గొన్నారు.

తాగునీటి సరఫరా కోసం పనులు



పనులను పరిశీలిస్తున్న అధికారులు

అనంతసాగరం, మార్చి 29: ఆత్మకూరు మున్సిపాలిటీకి సోమశిల నుంచి సరఫరా చేసే తాగునీరు సక్రమంగా అందకపోవడంతో శనివా రం ప్రాజెక్టు సమీపంలోని ఉత్తర కాలువ వద్ద నీటి వృథాను అరికట్టేలా పనులు చేశారు. తాగునీటి పథకానికి నీరు సరఫరా జరిగేలా ఇసుక బస్తాలు వేసి నీటిమట్టం పెరిగేలా చర్యలు చేపట్టారు.

నేడు ఎన్నికల సిబ్బందికి శిక్షణ

ఉదయగిరి రూరల్: పట్టణంలోని మేకపాటి గౌతంరెడ్డి ప్రభుత్వ వ్యవసాయ కళాశాలలో శనివారం ఎన్నికల సిబ్బందికి శిక్షణ నిర్వహించనున్నట్లు ఎన్నికల సహాయ రిటర్నింగ్ అధికారి నెహ్రూబాబు తెలిపారు. శిక్షణకు పీవో, ఏపీవోలు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు.

విద్యుత్ వినియోగంపై విద్యార్థుల ర్యాలీ

అనంతసాగరం, మార్చి 29: సోమశిల గురుకుల పాఠశాల విద్యార్థులు శుక్రవారం విద్యుత్ వినియోగం, ఆదాపై ప్రత్యేక ర్యాలీ నిర్వహించారు. ఎండ తీవ్రత అధికమవుతున్న క్రమంలో విద్యుత్ వినియోగం పెరిగి భవిష్యత్తులో ఇబ్బందులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుబ్బారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.